లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్
వైజాగ్ • విజయవాడ • విజయనగరం
రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ
తిరుపతి • అనంతపురం • గుంటూరు • శ్రీకాకుళం
గోపాలపట్నం • ఒంగోలు • నరసారావుపేట
హైదరాబాద్

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం f: fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

14-8-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 195, పేజీలు : 10+6 వెల : 8.00




# డబ్బు చాలా విలువైనది.. వృథా చేయకండి!

## మార్కెట్‌లోనే అతి తక్కువ తరుగుకు బంగారు నగలు కొనండి.
## తరుగులో 1% అధికంగా ఇచ్చినా.. గ్రాముకు రూ.50 వృథా అవుతుంది!

### హెచ్చరిక 1

**గ్రాముకు రూ.50, 100, 200 తగ్గింపు వంటి ఆఫర్లకు అర్థం ఏంటి?**

మోసపోకండి! అన్ని చోట్ల బంగారం ధర ఒకటే. 'గ్రాముకు తగ్గింపు' అని చెప్పి, తరుగును 4% లేదా 5% పెంచి విక్రయించే మోసపూరితమైన పనే ఇది.

### హెచ్చరిక 2

**ఉచితాలు ఎందుకు ఇస్తున్నారు?**

కుక్కర్, ఇంటి వస్తువులు వంటి ఉచితాలను ఇవ్వడానికి కారణం అధిక తరుగు నుంచి మిమ్మల్ని పక్కదోవ పట్టించే ప్రయత్నమే! కానీ, మీ దృష్టిని మరల్చకండి! ఎవరూ ఏదీ ఉచితంగా ఇవ్వరండి! మీ వద్ద డబ్బులు తీసుకునే ఆ ఉచితాలను ఇస్తున్నారు.


వస్తువులు అమ్మేందుకు ప్రకటనలు ఇచ్చేవారి మధ్య, మీరు డబ్బులు ఆదా చేసేందుకు ప్రకటన ఇస్తున్నా.

Lalithaa®
లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్

మా వద్ద తరుగు మాత్రమే!
ఏ నగకూ మజూరి లేదు!
ముఖ్యమైన సూచన!

ఇది కేవలం ఓ ప్రకటనగా మాత్రమే అనుకోకండి.
ఓ ముఖ్యమైన క్యాటలాగ్‌గా భద్రపరచుకోండి.
నగలు కొనేటప్పుడు చాలా
ఉపయోగకరంగా ఉంటుంది.

స్థలాభావం కారణంగా నగలను చిన్నవిగా చూపించాం. నేరుగా, మరింత స్పష్టంగా చూసేందుకు లలితా జ్యువెల్లరి షోరూంకు మిమ్మల్ని మనసారా ఆహ్వానిస్తున్నాం.




ఇది మా షోరూంలోని నగల శ్రేణిలో ఓ చిన్న భాగం మాత్రమే! మా వద్ద ఉన్న అన్ని రకాల నగలు ఇదేవిధంగా, మార్కెట్‌లోనే తక్కువ తరుగుకు లభిస్తుంది!

లక్షలాది డిజైన్లు!

14-08Pg2exHMNWJQEAKRP:Layout 1 8/14/22 12:57 AM Page 1



## ఇతర షోరూంవాళ్ల కన్నా మీ డబ్బుకు న్యాయమైన, అధికమైన విలువను కల్పించాలనే విషయంలో నేను చాలా దృఢనిశ్చయంతో ఉన్నా. తరుగు తక్కువగా ఉన్నప్పుడే, ఇచ్చే డబ్బుకు అధికమైన బంగారం మీకు లభిస్తుంది.




### 11 నెలల 'నగలు కొనుగోలు పథకం'!

**బంగారం ధర పెరిగినా, తగ్గినా ఆదాయం మీకే!**

| ఏ నగ అయినా కానీ | ఒకనెల ఇన్‌స్టాల్‌మెంట్‌లో |
|---|---|
| 100% | 50% |
| తరుగు లేదు | బోనస్ కలదు |

చిన్న వాయిదాలు: రూ.1000 / రూ.1500 / రూ.2000 రూ.2500 / రూ.5000 / రూ.10000

### 11 నెలల 'నగలు కొనుగోలు పథకం'!

**ఖర్చు లేకుండా, ముందుగా పాత నగలు ఇచ్చి, కొత్త నగలు తీసుకోవచ్చు!**

**100% V.A. లేదు!**

5 నుంచి 11 నెలలలోపు ఎప్పుడైనా ఈ పథకాన్ని ముగించుకుని లబ్ధి పొందొచ్చు!

పాత నగలతో మాత్రమే కాదు, నగదు చెల్లించి కూడా ఈ స్కీమ్‌లో చేరొచ్చు!

కేవలం అరశాతం (0.5%) మీ పాత బంగారు నగలను మెల్టింగ్, ప్యూరిఫికేషన్ చేసేందుకు పట్టుకుంటాం.



## ఇండియాలోనే అతి తక్కువ ధరకు అందిస్తున్నాం.

మరింత అందంగా మెరిసే స్వచ్ఛమైన వజ్రాభరణాలు !

**నాణ్యత సర్టిఫికెట్**

షోరూంవాళ్ల సొంతంగా తయారు చేసే 'ఇన్‌హౌస్' సర్టిఫికెట్‌ను ఇవ్వడం లేదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అంతర్జాతీయస్థాయి నాణ్యత సర్టిఫికెట్ ఇస్తున్నాం.

**కలర్ & క్లారిటీ**

E-F కలర్‌గ్రేడ్ మరియు VVS క్లారిటీ వజ్రాభరణాలనే విక్రయిస్తున్నాం. G-H కలర్‌గ్రేడ్ వంటి నాణ్యత తక్కువైన ఆభరణాలను విక్రయించడం లేదు.

**ఎక్స్ఛేంజ్ పాలసీ**

వజ్రాభరణాలకు మార్పిడికైతే 100% బైబ్యాక్, నగదుగా, బంగారు నగలుగా అయితే 85% బైబ్యాక్.



## 90%
## వెండి వస్తువులకు తరుగు లేదు!

**Lalithaa** ®©
లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్
www.lalithaajewellery.com

వైజాగ్: 29-1-75/1, ఆర్టీసీ బస్టాండ్, ద్వారకా నగర్. ఫోన్: 0891-6600001.
విజయవాడ: 60-9-10, పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్. ఫోన్: 0866-2481133.
విజయనగరం: 68-8-64,64/1,65,66, ఎం.జి.రోడ్, జగన్నాథస్వామి ఆలయం సమీపంలో. ఫోన్: 08922 - 256123.
రాజమహేంద్రవరం: 20-25-3, కంబాల చెరువు, దేవిచౌక్ సమీపంలో. ఫోన్: 0883-2020300. భీమవరం: సండే మార్కెట్. ఫోన్: 08816-221799 / 91331 17666.
కాకినాడ: 21-9-16, బాలాజీ చెరువు సమీపం. ఫోన్: 0884-2373777. తిరుపతి: 481/482, V.V. మహల్‌రోడ్. ఫోన్: 0877-666 0505 / 0606 / 7888.
గుంటూరు: లక్ష్మీపురం, మెయిన్ రోడ్. ఫోన్: 0863-2332123. శ్రీకాకుళం: 8-12-8, గొల్లవారి వీధి, G.T. రోడ్ నార్తన్ రో చౌక్ వార్డ్. ఫోన్: 08942-227799.
గోపాలపట్నం: 2-122, బాజి జంక్షన్, విశాఖపట్నం. ఫోన్: 0891-2515550. అనంతపురం: 15/340, సప్తగిరి సర్కిల్, అనంతపురం టౌన్. ఫోన్: 08554-220346 / 47.
ఒంగోలు: 37-1-175(1), కర్నూల్ రోడ్, ప్రకాశం జిల్లా ఫోన్: 08592-224405.
నరసరావుపేట: 9-1-93, రైల్వేస్టేషన్ రోడ్, గుంటూరు జిల్లా. ఫోన్: 08647-221123.

BIS 916 హాల్‌మార్క్
లక్షలాది డిజైన్లు!

ఆదివారం గత వారంరోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM 14-8-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 195, పేజీలు : 10+6 వెల : 8.00

ఇదొక 'లంచం..మంచం ప్రభుత్వం': కర్ణాటక మంత్రి
సోనియా గాంధీకి మరోసారి కరోనా
5లో

# 'ఉద్యాన' రైతుకు రెట్టింపు రాబడి



## ● ఫ్రూట్‌బౌల్ ఆఫ్ ఇండియాగా ఆంధ్రా ● మల్బరీ సాగుదారుల సమస్యల పరిష్కారం ● కర్నూలులో ఉల్లిసాగుకు ప్రోత్సాహం

**విజయవాడ,ఆగస్టు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యానరంగంలో రైతులను ఆదాయాన్ని పెంచే దిశలో వ్యూహాత్మక చర్యలు చేపట్టినట్లు ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.కొబ్బరికి మంచి గిట్టుబాటు ధరను కల్పిస్తామన్నారు. దేశంలోనే పండ్ల సాగులో ఏపీకి అసాధారణ గుర్తింపు ఉందన్నారు.దేశంలో ఆంధ్రాకు ఫ్రూట్‌బౌల్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు ఉందన్నారు.అక్టోబరు నుంచి రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణం ఆరంభమగుతుందన్నారు. రాష్ట్రంలో సన్న, చిన్నకారు రైతాంగానికి పూర్తి స్థాయిలో ప్రయోజనాన్ని కల్పించే దిశలో ప్రభుత్వం వ్యవసాయం, ఉద్యానపంటల సాగులో విప్లవాత్మక మార్పులను తీసుకుని వస్తోందన్నారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో అత్యంత ప్రాధాన్యతతో కూడిన వ్యవసాయం రంగంలో ఉద్యాన పంటల సాగు కుడా కీలకమైందన్నారు. ఈ పంటల సాగులో అత్యధికంగా సన్న, చిన్నకారు రైతాంగమే ఎక్కువగా ఉన్నారు. కుంటలు, అరకుంటలపై ఆధారపడి సాగుచేసుకునే చిన్నపాటి రైతాంగం ఉన్నవారున్నారు. ఎన్ని అటుపోట్లు ఎదురైన వారు ఈ రంగాన్నే నమ్ముకుని ముందుకు సాగుతున్నారన్నారు. వారికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉండాలన్నారు. వారితో పాటుగా కౌలు రైతులకు మనం అన్ని విధాలుగా సహకరించాలన్నారు. రైతు భరోసా కింద ప్రభుత్వం వీరికి మూడు పర్యాయాలుగా ప్రతి ఏడాది పంటల సీజనుల్లో పెట్టుబడి సాయాన్ని అందిస్తుందన్నారు.అయినప్పటికి సాగు పద్ధతుల్లోను, విత్తనాలు, ఇతరత్రా వారికి అండగా నిలిచివుండాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేన్నారు.ఆ దిశలోనే వారికి రైతు భరోసా కేంద్రాల ద్వారా పరిపూర్ణ సహకారాన్ని అందిస్తోందన్నారు. అగ్రి ఇన్‌ఫ్రాలో భాగంగా రైతు భరోసా కేంద్రాలకు అనుసంధానంగా ఏర్పాటు చేస్తున్న బహుళార్థక ప్రయోజన (మల్టీ పర్పస్ పెసిలిటీ సెంటర్లు)పై అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధను చేపట్టాల్సి వుందన్నారు.

ఈ కేంద్రాల్లో దాదాపు 14 రకాల సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. డ్రైస్టోరేజీ,డ్రైయింగ్ ఫ్లాట్ ఫాం,గౌడౌన్లు,హార్టికల్చర్ ఇన్‌స్రాస్టక్చర్, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు, యంత్రపరికరాలు, ప్రోక్యూర్‌మెంట్ సెంటర్లు,ఈ-మార్కెటింగ్,జనతా బజార్లు, ప్రైమరీ ప్రాసెసింగ్ యూనిట్లు తదితర సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి రైతు భరోసా కేంద్ర పరిధిలోను సేంద్రీయ, సహజ వ్యవసాయ పద్ధతులను ప్రమోట్ చేయాలని ఈ సందర్భంగా సిఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు. అరటి, చీనీ, టమోటా, ఉల్లి, నిమ్మ, పసుపు, మిర్చి తదితర పంటలకు మార్కెట్ లేక,కనీస గిట్టుబాటు ధరలు లభించక ఆందోళన చెందుతున్నారన్నారు.పంటలు అమ్ముకునేందుకు ఏ రైతు ఇబ్బంది పడకూడదన్నారు. ఆయా పంటల విషయంలో ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించాలన్నారు. పంటల అమ్మకాల కోసం రైతులు రోడ్డు ఎక్కే పరిస్థితి రావొద్దన్నారు. మళ్లీ అలాంటి పరిస్థితులు ఎక్కడా కన్పించలేదన్నారు. మిరపసాగు విస్తీర్ణం గణనీయంగా పెంచడంతో పాటుగా, గిట్టుబాటు ధర కల్పనలో చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో సేంద్రీయ సాగుపద్ధతుల్లో ఎక్కువ ఉత్పత్తులను సాధించే దిశగా రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.కర్నూలు జిల్లాలో ఉల్లిసాగుకు ప్రోత్సహంతో పాటుగా, మార్కెటింగ్ కల్పించాలన్నారు. మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లల్లో సదుపా ≫4

## దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా ప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** తెలంగాణ కాంగ్రెస్‌లో ముదురుతున్న అంతర్గత కుమ్ములాటలను సర్దుబాటుచేసేందుకు కాంగ్రెస్ హైకమాండ్ రంగంలోకి దిగింది. ఇప్పటికే ఇన్‌ఛార్జిగా మాణిక్యం ఠాగూర్ కొనసాగుతుండగా ఇకపై అధినాయకత్వం దక్షిణాది రాష్ట్రాలకు ఇన్‌ఛార్జిగా ప్రియాంక గాంధీని నియమిస్తోంది. త్వరలోనే ఎన్నికలు జరగనున్న కర్ణాటకతోపాటు తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జిగా ప్రియాంకగాంధీకి ప్రత్యేక బాధ్యతలుకేటాయిస్తూ నిర్ణయించినట్లు పార్టీ వర్గాలుచెపుతున్నాయి. ఇందుకు సంబంధించి పార్టీపరమైన ప్రకటన సత్వరమే వెలువరించనున్నారు. వచ్చే ఏడాది తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే బిజెపి అధినాయకత్వం తెలంగాణలో పాగావేసేందుకు ప్రణాళికలు అమలుచేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్‌సైతం అప్రమత్తం అయింది. అధికారం నిలబెట్టుకుని హ్యాట్రిక్ సాధించేందుకు టిఆర్ఎస్ కసరత్తులుచేస్తుంటే తెలంగాణ ఇచ్చిన పార్టీగా అటు బిజెపి, ఇటు టిఆర్ఎస్‌కు గట్టిపోటీ ఇవ్వాలని కాంగ్రెస్ భావిస్తోంది.

దీనితో స్వయంగా ప్రియాంకను రంగంలోకి దించుతోంది. పార్టీలోజోష్ తేవడంతోపాటు సమర్థవంతంగా పార్టీని నడిపిస్తారనే నమ్మకంతో కాంగ్రెస్‌లో చేరిన కొద్దికాలానికే రేవంత్‌రెడ్డికి పిసిసిచీఫ్ బాధ్యతలు అప్పగించారు. కానీ పార్టీలో జరుగుతున్న పరిణామాలు అధినాయకత్వానికి ఎంతమాత్రం నచ్చడంలేదు. ఈపరిణామాలనేపత్యంలోనేరుగా ప్రియాంక గాంధీ ఎంట్రీ ఇవ్వడంద్వారా తిరిగి పార్టీలో జోష్ వస్తుందనే అంచనాలు పెరిగాయి. కాగా కర్ణాటకలోకూడా అధికారం దక్కించుకోవడం కోసం ఇపుడు కాంగ్రెస్‌కు ప్రతిష్టాత్మకంగా పనిచేయాల్సిన అవసరం ఉంది. అదేసమయంలో ఉత్తరప్రదేశ్ ఎన్నికల సమయంలో ప్రియాంకకకు బాధ్యతలు అప్పగించారు. అయితే ఫలితాలునిరాశాజనకంగా వచ్చాయి. ఇదే అంశాన్ని కొందరు హైకమాండ్ వద్దప్రస్తావించారు. ఇందుకు సంబంధించి కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశంలో తుదినిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. ఇపుడు తెలంగాణ కాంగ్రెస్‌లో ప్రియాంక ఇన్‌ఛార్జి వ్యవహారం హాట్‌టాపిక్‌గా మారుతున్నది.

## రాష్ట్రంలో పలువురు ఐఎఎస్‌ల బదలీ

**విజయవాడ,ఆగస్టు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పలువురు ఐఎఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది.ఈ బదిలీలు తక్షణం అమలులోకి వస్తాయంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు. హ్యాండ్‌లూమ్స్,టెక్స్‌టైల్స్ డైరెక్టర్‌గా ఉన్న చదలవాడ నాగరాణిని సాంకేతిక విద్యా డైరెక్టర్‌గా బదిలీ చేసారు. పోలా భాస్కర్‌ను సాంకేతిక విద్యా సంచాలకులుగా పూర్తి అదనపు బాధ్యతలనుంచి రిలీవ్ చేసారు.సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఉన్న ఎంఎం నాయక్‌ను హ్యాండ్‌లూమ్స్, టెక్స్‌టైల్స్ కార్యదర్శిగా ≫4



విజయవాడ తిరంగా ర్యాలీలో మూడు కిలో మీటర్ల జెండాను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

## కోటి జెండాల పంపిణీ

### విజయవాడలో భారీ తిరంగా ర్యాలీ

**విజయవాడ,ఆగస్టు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ నగరం శనివారం త్రివర్ణ పతకమయంగా మారింది. నగరంలోని అన్ని ప్రధాన వీధులను కలుపుతూ వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన దాదాపు 30వేలమంది విద్యార్థులు భారీ తిరంగా ర్యాలీని నిర్వహించారు. జైభారత్, జైభారత్ అంటూ నినాదాలుచేస్తూ చేతిలో మువ్వన్నెల జెండాలు పట్టి విద్యార్థులు ఈ ర్యాలీలో తరలిపోతుంటే నగర ప్రజలు దేశభక్తి పారవశ్యానికి లోనయ్యారు. ఈ ర్యాలీలో అంతర్భాగంగా విద్యార్థులు పలు కూడళ్లలో జాతీయ స్ఫూర్తిని కలిగిస్తూ పలు సాంస్కృతిక ప్రదర్శనలు చేసి, ప్రజలను ఉత్తేజ పరిచారు. లబ్బీపేటలో ఏర్పాటుచేసిన ప్రధాన వేదికపై రాష్ట్ర మంత్రులు విడదల రజని, జోగి రమేష్, నగరమేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, శాసనసభ్యులు మల్లాది విష్ణు,ఎంఎల్‌సీ రుహుల్లా,ఉన్నతాధికారులు రజిత్ భార్గవ్, వై.శ్రీలక్ష్మి, బి.రాజశేఖర్, సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్లు ఎస్.ఢిల్లీరావు, నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా,మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్.జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, ఏపీ ఉన్నత విద్య చైర్మన్ హేమచంద్రారెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసారు. తిరంగ వేడుకలను ప్రారంభించారు. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య చిత్రపటానికి నివాళిని అర్పించారు.

అనంతరం మీడియాతో పర్యాటక,సాంస్కృతి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌భార్గవ రాష్ట్ర వ్యాప్తంగా "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు పర్యాటక, సాంస్కృతి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ తెలిపారు.ఇందులో భాగంగా కోటి జాతీయ జెండాలను పింఛన్‌దారులకు ఉచితంగా పంపిణీ చేసామన్నారు. విజయవాడ ≫4

## విశాఖ తీరంలో రంగు మారిన ఇసుక



### వాతావరణ మార్పులే కారణం

### ఎయూ భూ విజ్ఞాన శాస్త్ర నిపుణులు

### భయాందోళనలో ప్రజలు

**విశాఖపట్నం, ఆగస్టు 13, ప్రభాతవార్త:** విశాఖపట్నం అనగానే గుర్తొచ్చేది సాగరతీరం. అందునా ఆర్‌కె బీచ్. నగరానికి వచ్చే పర్యాటకులు సముద్ర అందాలను ఆస్వాదించాలంటే ఆర్‌కె బీచ్‌కు తప్పనిసరిగా వస్తారు. నగరానికి వచ్చే పర్యాటకులను ఆకర్షించే మొట్టమొదటి బీచ్ ఆర్‌కె బీచ్. ఎప్పుడూ జనసందోహంతో కోలాహలంగా ఉండే ఈ ఆర్‌కె బీచ్‌లో ఇసుక బంగారు వర్ణంలో మెరిసిపోతూ ఉండేది. తాజాగా ఆర్‌కె బీచ్‌లోని ఇసుక నల్లగా మారిపోయింది.

సాధారణంగా విశాఖ ఆర్‌కె బీచ్‌లోని ఇసుక నల్లగా మారే స్పాట్‌లు చాలానే ఉన్నాయని ఆంధ్రా యూనివర్సిటీ భూ విజ్ఞాన శాస్త్ర విభాగం తెలుపుతోంది. సీజన్ మారినప్పుడు సముద్రంలో బలమైన అలజడి చోటుచేసుకునే నేపథ్యంలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయని చెబుతున్నారు. ఆందోళన కలిగించే స్థాయిలో నల్లటి ఇసుక సముద్ర తీరానికి కొట్టుకురావడం వెనుక కారణాలను ఆంధ్రయూనివర్సిటీ భూ విజ్ఞాన శాస్త్ర విభాగం విశ్లేషించింది. సముద్ర వాతావరణాల్లో సంభవించే మార్పులు, అలల ఉధృతి కారణంగా ఇలా నల్లటి ఇసుక మేటలు వేసే పరిస్థితి ఉంటుందని పేర్కొంది. ఇసుక నల్లగా మారటంపై వెనుక రీజన్ ఇదే అని యూనివర్సిటీ భూ విజ్ఞాన శాస్త్ర వేత్తలు చెప్తున్నారు. ముఖ్యంగా జూలై నుంచి అక్టోబర్ నెలల మధ్య కాలంలో అలల ఉధృతి ఎక్కువగా ఉండడం వల్ల ఇలాంటి పరిణామాలు సంభవిస్తాయని చెబుతున్నారు. తీరం వద్ద లోతు ఎక్కువగా ఉన్నచోట్ల సముద్రం కోతకు గురవుతుందని, ఇక డ్రెడ్జింగ్ వల్ల కూడా సముద్ర తీరం కోతకు గురువుతుందని ఇలా కోతకు గురయ్యే సమయంలో స్పెసిఫిక్ గ్రాఫిటీ ఎక్కువగా ఉన్న ఇసుక ఎక్కడైతే డిపాజిట్ అవుతుందో అక్కడ ఇసుక నల్లగా కనిపిస్తుందని చెప్తున్నారు. ఇది తీరాల్లో అత్యంత సహజంగా జరిగే ప్రక్రియ అని దీనికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. సముద్ర తీరం వద్ద గాలులు ఎక్కువగా ఉన్నప్పుడు ఆటుపోట్లు అధికంగా ఉన్నప్పుడు హెవెవల్ మినరల్స్ తీరానికి కొట్టుకు వస్తాయని, అవి ఇసుకతో చర్య పొందినప్పుడు ఇసుక నల్లగా మారుతుంది అని చెబుతున్నారు.

**నగరవాసుల ఆందోళన**


విశాఖ సాగరతీరం బీచ్‌లోని ఇసుక రంగు మారింది. నగర పరిధిలోని సుమారు 35 కిలోమీటర్ల సాగరతీరంలో బంగారు రంగులో మెరిసి ≫4

## నెమ్మదించిన కరోనా వైరస్

### 24 గంటల్లో 15,815 మందికి వైరస్, 44 మంది మృతి

### ఢిల్లీలో మరో మంకీపాక్స్‌కేసు నమోదు

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** భారత్‌లో కరోనా కేసులు కొంతమేర తగ్గాయి. వైరస్ తగ్గుముఖం పడుతున్నదని భావిస్తే మరోపక్క మంకీపాక్స్ కేసులు మరింతగా నమోదవుతున్నాయి. న్యూఢిల్లీలో మరొక మంకీపాక్స్ కేసునమోదయింది. నైజీరియా నుంచి వచ్చిన మహిళలో ఈ లక్షణాలు కనిపించడంతో వెంటనే ఆమె ఆసుపత్రిలోచేరింది. ప్రస్తుతం ఆసుపత్రిలోనే ఉండి చికిత్సపొందుతున్నట్లు తేలింది. అలాగే మంకీపాక్స్ వ్యాక్సిన్ తయారీకి భారత్‌లోని ఆరుకంపెనీలు కసరత్తులుచేస్తున్నట్లు తేలింది. ఇందుకోసం డిజిసిఎకు సైతం అనుమతి కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇక కరోనాపరంగా చూస్తే గడచిన నాలుగురోజులుగా 17 వేలకుపైబడిన కేసులు శనివారం నాటికి కొంతమేర ≫4



### కరోనా సమాచారం

| ప్రపంచంలో |
|---|
| మొత్తం బాధితులు 59.44 కోట్లు |
| మరణాలు-64.52 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 15,815 |
| మరణాలు - 68 |
| **తెలంగాణలో** |
| తాజా కేసులు- 440 |
| మృతులు -0 |



## బంగాళాఖాతంలో అల్పపీడనం

### మూడు రోజుల పాటు భారీ వర్షాలు

**విశాఖపట్నం, ఆగస్టు 13, ప్రభాతవార్త:** ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని, దీని అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల వరకూ విస్తరించి దక్షిణ వైపు వంగి ఉందని దీని ప్రభావంతో ఏపీలో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ, వచ్చే 12 గంటల్లో బలపడి వాయుగుండంగా రూపాంతరం చెందే వీలుం ≫4

## సల్మాన్ రష్దీ ఆరోగ్యం విషమం

### ◆ వెంటిలేటర్‌పై చికిత్స ◆ ఆయనపై కత్తితో దాడిచేసిన యువకుడి అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 13, ప్రభాతవార్త:** అమెరికాలోని న్యూయార్క్‌లో శుక్రవారం రాత్రి (భారత కాలమానం ప్రకారం) దుండగుడి కత్తిపోట్లకు గురైన భారత మూలా లున్న వివాదాస్పద రచయిత సాల్మాన్ రష్దీ (75) ఆరోగ్యం విషమంగా వుంది. ఆయనకు వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు ప్రకటించారు. 20 సెకన్ల వ్య వధిలో 15సార్లకు పైగా కత్తితో రష్దీని పొడిచిన దుండగుడిని న్యూజెర్సీకి చెందిన మతార్ (24)గా గుర్తించారు. ఇతన్ని పోలీసులు అరెస్టు చేశారు. కాగా కత్తిపోట్లకు గురైన రష్దీ ఒక కన్ను కోల్పోయే ప్రమాదం వుందని, చేతి నరాలు తెగిపోయాయని, కాలేయం బాగా దెబ్బతిందని వైద్యులు చెబుతున్నారు.

న్యూయార్క్‌లోని చౌతాక్వ ప్రాంతంలో గల ఓ పరిశోధనా కేంద్రంలో ప్రసంగించేందుకు వచ్చిన సాల్మాన్ రష్దీపై మతార్ అనే యువకుడు రెప్పపాటులో దాడిచేసి 20 సెకన్ల వ్యవధిలో 15సార్లకు పైగా కత్తితో పొడవడం ప్రపంచ వ్యాప్తంగా సంచలనం రేపింది. వేదికపై రష్దీ వస్తుండగా మతార్



ఒక్క ఉదుటున అక్కడికి చేరుకుని తన వద్ద వున్న కత్తితో రష్దీపై దాడికి దిగాడు. మొదట ఇదంతా స్టంట్‌గా అందరు భావించినా కత్తిపోట్లకు గురైన రష్దీ కేకలు వేయడంతో వెంటనే అక్కడున్న సభికులు, రష్దీ వ్యక్తిగత భద్రతా సిబ్బంది దాడికి దిగిన మతార్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రష్దీని హెలికాప్టర్‌లో సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆ యన ఒంటి నుంచి రక్తం కారుతునే వున్న దశలో స్పృహలేని పరిస్థితికి చేరుకున్నారు. ఘటనా స్థలంలో రష్దీ వ్యక్తిగత భద్రతా సిబ్బంది ఆయనకు ప్రథమ చికిత్స అందించారు. ఆసుపత్రికి వెళ్లిన తరువాత రష్దీకి అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం అందించడంతో పాటు వెంటిలేటర్‌పై వుంచి చికిత్స అందించసాగారు. బుకర్ ప్రైజ్ విజేత అయిన రష్దీ ప్రపంచ వ్యాప్తంగా తన రచనలతో అనేక మంది అభిమానులను సంపాదించారు.

అయితే ఆయన రచించిన శాటనిక్ వర్సెస్ పుస్తకం ముస్లింలను కించప రిచేదిగా వుందని ఆరోపణలు రావడంతో ఇరాన్ సహా అనేక దేశాలకు చెందిన దేశాధినేతలు రష్దీపై మండిపడడంతో పాటు పలు దేశాలకు చెందిన నాయకులు రష్దీని అంతమొందించాలని కోరారు. రష్దీని అంతమొందిస్తే వంద కోట్ల రూపాయలు నగదు ఇస్తామని ఇరాన్ నేతలు అప్పట్లో ప్రకటించారు. ఆయనపై పలుదేశాలు నిషేధం విధించాయి. దీంతో రష్దీచాలాకాలం పాటు అజ్ఞతంలో వెళ్లారు. దాదాపు పదేళ్లుగా బాహ్య ప్రపంచంలో వుంటూ మళ్లీ రచనలు చేయసాగారు. కాగా రష్దీపై దాడికి పాల్పడ్డ మతార్ ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ ≫4



## ఉగ్ర సానుభూతిపరులని నలుగురు ఉద్యోగుల తొలగింపు

**శ్రీనగర్,ఆగస్టు 13:** జమ్ముకాశ్మీర్‌లో తీవ్రవాదుల కార్యకలాపాలపై పాలనా యంత్రాంగం ఉక్కుపాదం మోపుతోంది. తాజాగా ఉగ్రవాదులతో సంబంధాలున్నట్లు గుర్తించిననలుగురిని ప్రభుత్వ ఉద్యోగాలనుంచి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా శాశ్వతంగా తొలగించారు. ఈనలుగురిలో అనుమానిత ఉగ్రవాది బిట్టా కారేట భార్య అస్సా అర్జుమంద్‌ఖాన్, హిజ్బుల్‌చీఫ్ సయ్యద్ సలావుద్దీన్ కుమారుడు సయ్యద్ అబ్దుల్ ముయీద్‌లున్నారు. జమ్ముకాశ్మీర్ లిబరేషన్ ఉగ్రవాది ఫరూక్ అహ్మద్ దార్ అలియాస్ బిట్టా కరాటే భార్య అయిన అర్జుమంద్‌ఖాన్ 2011 బ్యాచ్‌జమ్ముకాశ్మీర్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి. ఆమెతో పాటు ≫4

14-08Pg7exHNWMJQE:Layout 1 8/14/22 1:04 AM Page 1





# ప్రపంచదేశాల్లో భారత్ ప్రతిష్టను పెంచారు
## కామన్వెల్త్ విజేతలతో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** భారత క్రీడల్లో స్వర్ణయుగం మొదలయిందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు.కామన్వెల్త్‌గేమ్స్‌లో మెడల్స్‌తో మెరిసిన భారత క్రీడాకారులతోప్రధాని తన నివాసంలో శనివారం సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో ఒకరిద్దరుమినహా మొత్తం విజేతలంతా పాల్గొన్నారు. ప్రధానిమోడీ అథ్లెట్ల విజయపరంపరను ప్రశంసించారు. వారుసాధించిన అపూర్వవిజయాలుచూసి యావత్‌దేశం గర్విస్తోందని చెప్పారు. మీషెడ్యూలులో కొంత సమయాన్ని కేటాయించి నా నివాసానికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. అందరూ భారతీయుల్లాగే మీగురించి మాట్లాడటం నాకుకూడా గర్వంగా ఉందన్నారు. భారతక్రీడల్లో స్వర్ణయుగం ప్రారంభం అయిందని, ఇది కేవలం యువశక్తివల్లనే సాధ్యమయిందన్నారు. గడచిన రెండు వారాల్లో రెండుమెగా ఈవెంట్లుజరిగాయని, ఒవైపు కామన్వెల్త్‌గేమ్స్ జరుగుతుంటే మరోవైపు తొలిసారి చెస్ ఒలింపియాడ్‌కు ఆతిథ్యం వచ్చామని, ఈమెగా ఈవెంట్స్‌లో విజయం సాధించిన అందరికీ నా శుభాభినందనలు అనిమోడీవిజేతలను అభినందించారు. పతిష్టాత్మక క్రీడావేదికపై త్రివర్ణపతాకం రెపరెపలాడినపుడు గర్వంతో గుండె ఉప్పొంగిందని, ప్రధాని అనానరు. కామన్వెల్త్‌లో సిల్వర్ మెటల్‌సాధించిన భారత మహిళాక్రికెట్ జట్టుగురించి ప్రధానిమోడీ ప్రత్యేకప్రస్తావన చేసారు. హర్మన్‌ప్రీత్‌కౌర్ బృందాన్ని ప్రశంసల్లో ముంచెత్తిన ఆయన స్వర్ణపతక విజేత బాక్సర్ నీతూ ఘంఘస్, బ్యాడ్మింటన్ స్టార్ గోల్డ్ మెడిలిస్టు పివిసింధు, క్రికెటర్ రేణుకాసింగ్‌తోపాటు రెజ్లర్ పూజాగెహ్లోత్‌పేర్లను ప్రస్తావిస్తూ ప్రత్యేకించి అభినందించారు. బ్రయుకెకు బయలుదేరేముందు కూడా క్రీడాకారులతోప్రధాని భేటీ అయిన సంగతి తెలిసిందే. దేశాన్ని గర్వపడేలాచేస్తామని అప్పుడు తనకు ఇచ్చినమాటను నిలబెట్టుకున్నారంటూ మోడీ వారిని కొనియాడారు. ఇంగ్లండ్ బర్మింగ్‌హామ్ వేదికగ ఆజరిగిన కామన్వెల్త్‌క్రీడల్లో భారత్ 22 స్వర్ణాలు, 16 రజతాలు, 23 కాంస్యపతకాలతోమొత్తం 61 పతకాలు సాధించి నాలుగోస్థానంలో నిలిచింది. ఒక్క కుస్తీపోటీల్లోనే మనకు ఆరుస్వర్ణాలతో మొత్తం 12పతకాలు వచ్చాయి.



శ్రీశైలం డ్యాంనుంచి 10 గేట్ల ద్వారా నీటివిడుదల చేస్తున్న దృశ్యం

# జలసిరులతో గంగమ్మ పరవళ్లు
## 10 గేట్లతో కొనసాగుతున్న నీటివిడుదల

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు13,ప్రభాతవార్త:** జలసిరుల సోయాగాలతో గంగమ్మ శ్రీశైలం కొండల నడుమ నాట్యం చేస్తు ముందుకు సాగిపోతు ంది.కాగా శ్రీశైలంకు ఎగువన ఉన్నా జలశయాలు పొంగిపోర్లడంతో వడివడిగా సాగుతూ శ్రీశైలం మల్లన్న చెంతకు చేరుకుంది.అదే విధంగా వచ్చిచేరుతున్న అత్యధిక క్యూసెక్యుల నీటిని అవలింపు చేసుకోని డ్యాం గరిష్టస్థాయి నీటికి చేరుకోని తోనికిసులాడింది.ఈ నేపథ్యాంలోనే గంగమ్మ ఉధృతిని పసిగట్టిన జలశయం ఇంజనీర్లు వచ్చిచేరుతున్న నీటిని అంచన వేసుకుంటూ శ్రీశైలం రెడియల్ క్రస్ట్‌గేట్ల నుండి నీటిని విడుదల చేయడం జరుగుతుంది.శ్రీశైలం రిజర్వయర్‌కు వరద నీరు మరింత పోటేత్తడంతో10 రెడియల్ క్రస్టగేట్లను ఒకోక్కటి 15 అడుగుల ఎత్తు మేరకు తెరచి 3,76,170 స్పిల్‌వే ద్వారా విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా వరద ప్రవాహవేగంతో జలసవ్వడిని సంతరించుకుంటూ సందర్శకులను పలకరిస్తుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్‌కు వరద ప్రవాహవేగం మరింతగా ఇన్‌ఫ్లో పుంజుకోవడంతో జలశయం అదికారులు అప్రమత్తమైయారు.అదే విధంగా జలశయం నుండి జాలువారుతున్న కృష్ణమ్మ అందాలను చూచేందుకు సందర్శకులు తాకిడి పెరిగింది.ఈక్రమంలోనే శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్లను తెరచి స్పిల్ వే ద్వారా 2,41,748 క్యూసెక్యుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 26,361 క్యూసెక్యుల నీరు,సుంకేసుల నుండి 90,942 క్యూసెక్యుల నీరు, మొత్తం 3,59,051 క్యూసెక్యుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది.కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది.ఈక్రమంలోనే శ్రీశైలం రిజర్వయర్ శనివారం సాయంత్రం 6 గంటల సమయానికి నీటిమట్టం 884.30 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 211.4759 టియంసిలుగా నమొదు అయింది.అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్టాం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసెక్యుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 30,252 క్యూసెక్యుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా శ్రీశైలం రెండు జలవిధుత్ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ఉత్పత్తిని జెన్‌కో అదికారులు కొనసాగిస్తున్నారు.

# రెట్టింపు రాబడి

≫ యాల కోసం రూ.14,562 కోట్లు వ్యయం చేస్తున్నట్లు వివరించారు.మల్బరీ(పట్టుసాగు)ని సాగుచేస్తున్న రైతులకు ఉన్న సమస్యలను పరిష్కారించాలన్నారు.ఏపీసమాచాం,పౌరస ంబంధాల శాఖ (ఐఅండ్‌పీఆర్) ద్వారా అభించిన సమాచారాన్నివ్యవసాయం,అనుసంధాన ఉద్యాన సాగు,మై క్రో ఇరిగేషన్,పట్టుసాగు, అగ్రి ఇన్‌ఫ్రాలపై పూర్తి స్దాయిలో దృష్టిని కేంద్రీకరించాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. రైతుల ప్రయోజనాలు కాపాడాలంటే ఏ పంట,ఎంత వరకు కొనుగోలు చేయాలి.,ఎంత ఫుడ్ ప్రాసెసింగ్‌కు తరలించాలన్న దానిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు.రైతుల కష్టాలను తీర్చడానికి వ్యవస్థీకృతంగా సిద్ధం కావాలన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్‌తో పాటుగా,మిల్లెట్ ప్రాసెసింగ్‌పైన దృష్టి పెట్టాలన్నారు.ఉద్యాన పంటలను సాగు చేసే రైతులను దృష్టిలో ఉంచుకుని వారికి ప్రయోజనం కలిగించేందుకు రాష్ట్రంలో పార్లమెంటు నియోజకవర్గానికి ఒక్కటి తగ్గకుండా 25 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాట్లు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు.సరిగ్గా మార్కెటింగ్ జరుగక,గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు కలిగిస్తున్న ఏడు,ఎనిమిది రకాల పంటను గుర్తించి,వాటి ప్రాసెసింగ్‌తో పాటు,వాల్యు ఎడిషన్ ఏం చేయగలమో ఆలోచించాలన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రఖ్యాత కంపెనీలతో ఒప్పందం చేపుకోవాలన్నారు.పంటలు అమ్ముడు పోవడం లేదని,వచ్చే తొమ్మిది నెలలు కాలంలో రైతులు ఆందోళన పడకూడదన్నారు.వీటన్నింటికి సంబం ధించి ఎక్కడెక్కడ ఏమీ చేస్తున్నారో దానిపై నెల రోజుల్లో నివేదిక సిద్ధం చేయాలన్నారు.అదే విధంగా రైతు భరోసా కేంద్రాల స్థాయినుంచి ఎక్కడెక్కడ ఫుడ్ ప్రాసెసింగ్ చేయగలమనే ఆలోచన చేయాలన్నారు. ఎప్పటిలోగా వాటిని ఏర్పాటు చేయగలం,ఇందుకు ఎంత ఖర్చు అవుతుందనే వాటిపై సమగ్ర నివేదికను రూపొందించాలన్నారు.తదనుగుణంగా ఒక కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లామన్నారు. ప్రాథమిక స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్,మండల, నియోజకవర్గాల స్థాయిల్లో తదుపరి ప్రాసెసింగ్‌కు సంబంధించి అంచ నాలు తయారు చేయాలన్నారు.టమోటో ఉత్పత్తులు మన రాష్ట్రంలో అత్యధిక స్థాయిలో ఉంటాయన్నారు.టమోటోను నిత్యావసర వినియోగంతో పాటుగా,ప్రాసెసింగ్ వీలుగా కుడా వినియోగంలోకి తీసుకునే విధంగా వంగడాలను ఎంపిక చేసి సాగు చేయాలన్నారు.పంటల ఉత్పత్తులకు ఖచ్చితంగా డిమాండ్ ఉంటుందని,మార్కెటింగ్‌లో దళారుల ధరలను మందగింప చేయడం వలన ఇబ్బందులు తలెత్తున్నాయ న్నారు. ఈ పరిస్థితిని నియంత్రించడానికే మనం రైతులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. అరటి, చీనీ, టమోటా, బత్తాయి, నిమ్మ ఇతరపంటల సాగుదారులు లాభాల్లో ఉండాలన్నారు. రాయలసీమ, ప్రకాశం వంటి ప్రాంతాల్లో 10 ఎకరాల్లోపు, మిగిలినచోట్ల అయిదు ఎకరాల్లోపు రైతులకు డ్రిప్, స్ప్రింక్లరు సదుపాయాల్లో ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు.దీనిపై పూర్తి స్థాయిలో ఆలోచనలు చేసి,ఒక కచ్చితమై కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు.సూక్ష్మసేద్యం సదుపాయాలను రివర్స్‌టెండరింగ్ ద్వారా కొనుగోలు చేయడం ద్వారా రేటు తగ్గుతుందన్నారు.దీని వలన ఎక్కువ మంది రైతులకు అందుబాటులోకి తీసుకుని వచ్చే అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం రాయితీలను పరిగణలోకి తీసుకుని లెక్కిస్తే,ఎంత రేటులో డ్రిప్,స్ప్రింక్లరు వ్యవస్దలు అందుబాటులోకి వస్తాయన్న దానిపై ఒక అవగాహన వస్తుందన్నారు.ప్రతి ఆర్బీకె లోను సేంద్రీయ,సహజ వ్యవసాయ పద్ధతులను పెంపొందించే దిశలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు.అందుకు అనుగుణంగా వ్యవసాయ పరికరాలను ప్రతి కస్టమ్ హైరింగ్ సెంటరు(సీహెచ్‌సీ)లో ఉంచాలన్నారు.

# రంగు మారిన ఇసుక

≫పోయే ఇసుక ఇప్పుడు మసిబొగ్గు రంగులో నల్లగా కనిపిస్తోంది. కోస్టల్ బ్యాటరీ నుంచి వుడా పార్క్ మధ్య సముద్ర తీరం నల్లగా మారడంతో విశాఖ వాసులు ఏం జరుగుతుందో అన్న ఆందోళనలో ఉన్నారు. ఇసుక నల్లగా మారడాన్ని చూసి సందర్శకులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. సముద్రంలో ఏంజరిగిందో, ఇసుక ఎందుకు నల్లగా మారిందో అర్థం కాక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక సముద్ర తీరం వైపు వెళ్లడానికి భయపడుతున్నారు. తాము ఇసుక నల్లగా మారడాన్ని ఇప్పటివరకూ చూడలేదని, ఇదేమైనా ప్రమాదానికి సంకేతమా అని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నల్లటి ఇసుక సముద్ర తీరానికి కొట్టుకు రావడం వెనుక సముద్రగర్భంలో ఏదైనా అసాధారణ ఘటన సంభవించిందా అన్న అనుమానాలు సైతం ఉన్నాయి.

# అల్పపీడనం

≫దని వాతావరణశాఖ అధికారులు స్పష్టం చేశారు. అల్పపీడన ప్రభావంతో ఉత్తర కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కొన్ని ప్రదేశాల్లో కురుస్తాయని, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని అధికారులు చెప్పారు. దక్షిణ కోస్తా, రాయలసీమలో కూడా మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ ప్రకటించింది.

# కరోనా వైరస్

≫ తగ్గాయి. గడచిన 24 గంటల్లో 15,815 మందికి వైరస్ సోకి వారిలో 68 మంది చనిపోయారు. గత 24 గంటల్లో 20,018 మంది రికవరీ కాగా క్రియాశీలకేసులుకూడా 4271మంది తగ్గి క్రియాశీలకేసులు 1,19,264కి చేరాయి. రికవరీలు కూడా 4,35,93,112కి చేరుకోగా మరణాలు 68తో కలిపి మొత్తం 5,26,996కి చేరాయి. రాష్ట్రాలవారీగాచూస్తే మహారాష్ట్రలో 1975కేసులునమోదయి ఐదుగురుచనిపోయారు. కేరళలో 1120మందికి సోకి 24 మంది చనిపోయారు. కర్ణాటకలో 2032 కేసులునమోదయి ఐదుగురు మృతిచెందారు. తమిళనాడులో 824మందికి సోకితే ఉత్తరప్రదేశ్‌లో 993, పశ్చిమబెంగాల్‌లో 472, ఢిల్లీలో 2136 మందికి సోకి 10 మంది చనిపోయినట్లు కేంద్రం వెల్లడించింది.

# జెండాల పంపిణి

≫బెంజ్ సర్కిల్ నుంచి పోలీస్ కంట్రోల్ రూమ్ వరకు మూడు కిలో మీటర్లు జాతీయ పతాక ర్యాలీనికి నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా278 మంది స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించడంతో పాటుగా 399 చెరువులను ఆధునీకరించి అమృత్ సరోవర్ పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.త్యాగధనుల స్ఫూర్తిని చాటేలా చారిత్రక సంపద,వారసత్వ కట్టడాలను సుందరంగా తీర్చిదిద్దామన్నారు.అన్ని వర్గాల జెండా పండుగలో మమేకం చేయడానికి మూడు లఘు చిత్రాలను రూపొందించి సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబం తమ ఇంటిపై విధిగా జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. విజయవాడ పోలీసుకమిషనరేట్ పరిధిలోని నందిగామలో కాకతీయ, అపోలో విద్యాసంస్దల విద్యార్థులు, పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు ఆధ్వర్యంలో వేలాదిమంది తిరంగర్యాలీని నిర్వహించారు.

# ఐఏఎస్‌ల బదలీ

≫బదిలీ చేసారు.ఆయనకు ఆప్కో విసి, ఎండితో పాటుగా ఎపి ఖాదీ,గ్రామీణ పరిశ్రమల బోర్డు సిఇఒగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిం చారు. చదలవాడ నాగరాణిని ఈ అదనపు బాధ్యతల నుంచి రిలీవ్ చేసారు. ఇక బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మికి సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. మిషన్ క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్స్ కమీషనర్‌గా ఉన్న కాటంనేని భాస్కర్‌ను పాఠశాల విద్యాశాఖ పరిధిలోని పాఠశా లల మౌలిక వసతుల కమీషనర్‌గా బదిలీచేసారు. తదుపరి ఉత్తర్వులు జారీ అయ్యే వరకు కాటంనేని భాస్కర్‌ను మిషన్ క్లీన్‌కృష్ణా, గోదావరి కెనాల్స్ కమిషనర్‌గా పూర్తి అదనపుబాధ్యతలు నిర్వర్తిస్తారు. బి.శ్రీనివాస రావును సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ బదిలీ చేసారు. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు శ్రీనివాసరావుకు రైతు బజార్ల సీఈవోగా పూర్తి అదనపు బాధ్యతల్లో కొనసాగుతారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:13/08/22

DAY - SINGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 447562
2nd Prize Rs.7000/- 32277
3rd Prize Rs.3500/-
10822 12504 46931 47530 52045
63242 72503 87184 99645 99783
4th Prize Rs.200/-
0007 1371 2570 3592 3789 5723 7203
7375 8906 9483
5th Prize Rs.100/-
0449 4135 4897 7568 7655 7952 8096
8552 8883 9811
6th Prize Rs.50/-
0082 1419 3427 4777 6317 7871 9487
0094 1603 3509 4795 6322 8099 9509
0235 1660 3599 4892 6465 8122 9553
0327 1735 3734 5181 6603 8184 9678
0382 1797 4032 5264 6668 8216 9687
0517 2261 4052 5290 6841 8293 9723
0753 2336 4168 5292 6929 8593 9759
0803 2350 4253 5384 7020 8758 9896
0890 2416 4277 5475 7330 8881 9919
1026 2498 4353 5546 7437 8951 9928
1092 2572 4365 5852 7472 9084
1135 2620 4435 5915 7539 9156
1138 3013 4438 6158 7561 9188
1304 3348 4579 6213 7617 9247
1340 3381 4745 6225 7727 9270

DAY - KUIL SERIES Dr No:147
1st Prize Rs.100000/- 589216
2nd Prize Rs.7000/- 38703
3rd Prize Rs.3500/-
21346 22678 24889 34244 40615
59823 69437 73608 76576 85926
4th Prize Rs.200/-
0610 1128 2362 2411 4170 5158 6030
7540 8895 9928
5th Prize Rs.100/-
0874 1064 1288 2584 2841 5029 5476
7351 9173 9432
6th Prize Rs.50/-
0072 1745 3556 4718 6150 7601 9354
0129 1826 3572 4939 6188 7652 9475
0222 1845 3626 4995 6320 7782 9498
0450 1879 3717 5151 6440 7914 9514
0497 2020 3793 5164 6475 8102 9627
0790 2075 3967 5258 6695 8134 9658
0797 2163 4033 5301 6795 8149 9665
0836 2272 4041 5335 6876 8187 9878
0887 2426 4094 5477 7003 8614 9886
0939 2497 4210 5514 7427 8634 9902
0994 2751 4251 5656 7517 8697
1018 3202 4257 5816 7528 8714
1130 3362 4352 5825 7559 8848
1254 3399 4425 5976 7567 8995
1481 3486 4709 6014 7583 9352

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:13/08/22

DAY - ROSA SERIES Dr No:147
1st Prize Rs.100000/- 362138
2nd Prize Rs.7000/- 70539
3rd Prize Rs.3500/-
04664 19137 20302 51949 60233
67572 71391 71565 82664 85836
4th Prize Rs.200/-
0103 1175 1495 2937 4131 4307 8001
8030 8502 8817
5th Prize Rs.100/-
0651 1432 1699 2252 6547 7058 7121
7596 8654 8758
6th Prize Rs.50/-
0126 1729 3417 3996 6263 7835 9402
0204 1804 3461 4310 6314 7892 9405
0430 1886 3468 4419 6324 8051 9416
0431 2055 3492 4464 6451 8148 9471
0547 2082 3506 4565 6480 8245 9498
0604 2387 3517 4667 6517 8288 9568
0623 2416 3526 4683 6728 8315 9634
0743 2562 3616 4989 6862 8503 9760
0847 2661 3676 5023 7064 8578 9802
1081 2681 3685 5234 7089 8773 9851
1126 2853 3693 5442 7274 8785
1325 3134 3876 5747 7376 9073
1462 3164 3887 5963 7664 9197
1504 3201 3979 5972 7733 9311
1613 3363 3983 5993 7805 9374

DAY - DEER SERIES Dr No:147
1st Prize Rs.100000/- 782245
2nd Prize Rs.7000/- 38395
3rd Prize Rs.3500/-
01168 15206 58405 60327 67282
70502 72799 73616 78064 82498
4th Prize Rs.200/-
1133 1279 2547 2724 3004 3613 3869
3965 4895 9865
5th Prize Rs.100/-
0022 2770 3228 4239 5134 6735 6953
7803 8871 9823
6th Prize Rs.50/-
0032 1594 2946 4396 6484 8025 9245
0165 1651 3025 5053 6548 8160 9318
0202 1674 3089 5119 6656 8274 9462
0279 1735 3408 5196 6662 8330 9547
0564 1829 3461 5274 6666 8355 9582
0617 1845 3493 5347 6739 8373 9614
0669 1876 3707 5383 7064 8374 9732
0707 1895 3781 5727 7184 8483 9817
0908 1921 3787 5872 7276 8542 9862
1217 2170 3929 6013 7338 8685 9948
1330 2639 3958 6089 7400 8848
1390 2723 3993 6216 7544 8903
1465 2740 4079 6293 7628 8973
1507 2891 4205 6335 7645 8988
1592 2914 4320 6420 7909 9093

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:13/08/22

DAY - THANGAM SERIES Dr No:147
1st Prize Rs.100000/- 461753
2nd Prize Rs.7000/- 17268
3rd Prize Rs.3500/-
03542 07924 26279 39334 43486
61786 69613 72306 77769 99128
4th Prize Rs.200/-
0072 0378 0875 2668 3163 3840 6085
7588 7992 8844
5th Prize Rs.100/-
0243 1515 2193 5686 6938 7746 8128
8216 8757 9456
6th Prize Rs.50/-
0006 1755 3338 5089 6347 7941 9029
0098 1828 3344 5150 6415 7975 9045
0164 2197 3356 5223 6553 8164 9216
0254 2243 3397 5295 6766 8207 9267
0283 2352 3597 5585 6784 8296 9386
0367 2362 3759 5593 6805 8365 9415
0881 2579 4210 5629 6830 8372 9679
1015 2659 4289 5968 7099 8405 9683
1027 2734 4456 6122 7448 8416 9750
1078 2770 4632 6171 7449 8465 9788
1189 2771 4710 6216 7575 8609
1426 2935 4888 6251 7596 8711
1485 3043 4938 6276 7653 8819
1584 3049 4988 6283 7756 8889
1709 3209 5009 6308 7912 8998

DAY - VAIRAM SERIES Dr No:6
1st Prize Rs.50000/- 643879
2nd Prize Rs.7000/- 02463
3rd Prize Rs.3500/-
00931 05498 06750 20017 28784
32780 68521 72403 86548 87707
4th Prize Rs.200/-
0256 0761 2091 6025 6261 6965 7313
7870 9016 9404
5th Prize Rs.100/-
1441 1687 2067 2506 3360 6386 6690
8305 8362 9758
6th Prize Rs.50/-
0037 1293 2688 3800 4810 6498 8562
0039 1297 2692 3827 4812 6925 8826
0102 1307 2823 3929 5007 6944 8865
0220 1365 2864 3938 5285 6983 8959
0486 1543 2988 4008 5313 7026 9241
0558 1586 3134 4093 5342 7155 9436
0643 1656 3136 4237 5483 7278 9445
0830 1789 3172 4359 5561 7280 9866
0904 1799 3202 4422 5565 7389 9950
0990 2068 3241 4454 5773 7396 9982
0991 2137 3306 4463 5914 7687
0992 2170 3431 4558 6069 7738
1052 2221 3449 4565 6242 7919
1094 2459 3597 4690 6286 8186
1208 2553 3704 4796 6494 8218

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:13/08/22

DAY - NALLANERAM SERIES Dr No:147
1st Prize Rs.50000/- 618743
2nd Prize Rs.7000/- 10901
3rd Prize Rs.3500/-
27492 30601 48435 49175 58025
63186 64382 64416 67013 92596
4th Prize Rs.200/-
1451 2719 3307 3372 4037 4454 5751
5824 8458 9228
5th Prize Rs.100/-
0716 0874 1994 3135 3730 3759 4273
5296 5402 6281
6th Prize Rs.50/-
0029 1977 2794 4278 5323 7040 8281
0122 2026 2852 4303 5519 7193 8431
0235 2038 2886 4344 5712 7282 8819
0339 2106 2995 4435 5766 7370 8925
0466 2109 3170 4505 6135 7387 9069
0700 2179 3474 4608 6155 7627 9285
0913 2243 3489 4619 6223 7638 9321
1055 2290 3568 5014 6340 7679 9758
1265 2295 3584 5101 6405 7709 9787
1283 2320 3613 5115 6450 7715 9933
1430 2469 3895 5129 6524 7846
1502 2649 3987 5178 6774 7913
1574 2667 4028 5222 6888 7945
1742 2709 4121 5230 6910 7996
1931 2731 4189 5295 6987 8163

DAY - MANI SERIES Dr No:6
1st Prize Rs.50000/- 639803
2nd Prize Rs.7000/- 99923
3rd Prize Rs.3500/-
13036 14255 27173 30829 39937
40542 56719 67049 77346 80018
4th Prize Rs.200/-
0080 0462 1838 2756 3735 6091 6646
6904 7271 7413
5th Prize Rs.100/-
1124 1398 1426 1548 3824 4407 5788
6096 6910 9294
6th Prize Rs.50/-
0075 1974 3729 5451 6600 8346 9419
0166 1980 3949 5460 6954 8371 9441
0263 2101 4020 5493 7114 8436 9602
0710 2153 4025 5558 7115 8653 9617
0745 2411 4181 5645 7181 8678 9674
0758 2554 4190 5793 7811 8705 9712
0803 2995 4236 6020 7826 8755 9794
1004 3059 4397 6034 7866 8802 9899
1039 3321 4579 6041 7873 8814 9914
1126 3336 4637 6157 7956 8875 9973
1274 3350 4688 6159 8080 8986
1365 3440 4954 6234 8144 9016
1633 3452 5039 6325 8196 9248
1684 3622 5090 6329 8262 9290
1903 3710 5158 6581 8321 9398

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:13/08/22

DAY - KUMARAN SERIES Dr No:147
1st Prize Rs.50000/- 252956
2nd Prize Rs.7000/- 45609
3rd Prize Rs.3500/-
06520 19320 19678 22003 44566
50595 56154 58018 68025 68095
4th Prize Rs.200/-
1540 2553 2972 3703 5666 7395 8534
9225 9564 9750
5th Prize Rs.100/-
0249 2198 3146 3218 4314 6242 6624
7696 8542 9594
6th Prize Rs.50/-
0007 2182 2925 4280 6160 7274 8864
0101 2269 2935 4538 6321 7425 8909
0317 2296 2989 4550 6359 8154 9163
0333 2314 3242 4592 6376 8168 9261
0467 2339 3288 4682 6593 8275 9403
0874 2416 3358 4840 6611 8304 9426
1057 2463 3455 4925 6616 8326 9613
1075 2464 3607 5119 6667 8422 9625
1145 2572 3627 5226 6723 8470 9810
1205 2649 3648 5312 6727 8543 9927
1286 2663 3728 5617 6764 8546
1446 2703 3900 5817 6924 8609
1499 2720 3976 5835 7061 8621
1857 2872 4049 5906 7134 8655
2005 2923 4165 5987 7154 8758

DAY - VISHNU SERIES Dr No:147
1st Prize Rs.50000/- 862699
2nd Prize Rs.7000/- 37671
3rd Prize Rs.3500/-
01777 07642 15346 19188 27017
30652 33123 64452 72880 77793
4th Prize Rs.200/-
0373 0495 3017 4063 5193 5755 5795
6580 8192 9882
5th Prize Rs.100/-
1368 1392 1959 2475 3652 4661 5820
6467 7720 9303
6th Prize Rs.50/-
0113 1143 3088 4279 5671 6902 8876
0119 1177 3103 4376 5676 6908 8966
0277 1332 3132 4418 5697 7095 9018
0302 1460 3331 4519 6024 7255 9137
0330 1597 3471 4568 6025 7316 9210
0334 1599 3620 4800 6039 7433 9274
0467 1828 3621 4852 6130 7453 9339
0492 2055 3648 4915 6305 7467 9535
0548 2064 3773 5158 6336 8140 9773
0570 2073 3877 5172 6414 8163 9945
0606 2219 3902 5239 6570 8167
0892 2394 3929 5283 6714 8254
1028 2441 4212 5495 6746 8316
1055 2505 4224 5539 6817 8549
1088 3013 4265 5569 6863 8852

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:13/08/22

SWARNALAXMI SERIES Dr No:147
1st Prize Rs.50000/- 952416
2nd Prize Rs.7000/- 39914
3rd Prize Rs.3500/-
17732 28204 28826 39428 41547
52944 63642 74719 85373 96255
4th Prize Rs.200/-
0784 1099 2411 4072 4791 5523 7855
8220 8342 9274
5th Prize Rs.100/-
0507 0714 2772 2937 4088 4253 5790
5973 7826 7949
6th Prize Rs.50/-
0282 2050 3344 5294 6772 7973 8939
0300 2118 3374 5314 6831 7994 9451
0381 2174 3446 5711 6952 8056 9464
0388 2230 3520 5720 7096 8091 9512
0490 2298 3599 5748 7147 8177 9573
0635 2331 3681 5828 7179 8183 9684
0718 2487 3697 5879 7224 8340 9725
0979 2568 3943 5984 7308 8444 9771
1221 2581 4136 6080 7480 8475 9957
1358 2736 4689 6173 7542 8545 9965
1536 2805 4734 6303 7710 8663
1545 2876 4763 6434 7810 8758
1819 2884 4808 6556 7850 8832
1917 2928 4875 6709 7856 8857
1966 3238 5001 6740 7957 8901

DAY - LION SERIES Dr No:6
1st Prize Rs.50000/- 527240
2nd Prize Rs.7000/- 51549
3rd Prize Rs.3500/-
16402 27946 38584 49510 49748
51153 62376 73705 84284 95992
4th Prize Rs.200/-
3359 3965 4741 4937 5500 6965 7187
7955 9043 9775
5th Prize Rs.100/-
0180 2073 4162 4280 4327 4449 6347
7853 8509 8837
6th Prize Rs.50/-
0052 1497 3111 4380 6531 7871 9312
0091 1572 3178 4389 6575 7907 9330
0191 1592 3258 4403 6622 8186 9397
0314 1709 3324 4462 6736 8249 9444
0379 1759 3331 4802 6741 8672 9552
0573 1893 3383 5041 6744 8750 9567
0712 1923 3653 5060 6819 8784 9602
0829 1997 3781 5320 6829 8792 9707
1068 2284 3858 5660 6868 8847 9809
1099 2297 3928 5669 7225 8985 9898
1109 2360 4179 5872 7437 9024
1125 2479 4231 6058 7477 9037
1149 2544 4232 6378 7519 9047
1157 2748 4348 6462 7605 9179
1369 2820 4375 6508 7713 9249

# రష్దీ ఆరోగ్యం విషమం

≫ గార్డ్ సానుభూతిపరుడుగా పోలీసులు గుర్తించారు. మతార్‌కు ఎలాంటి ఉగ్రవాద ముఠాలతొ సంబంధాలు లేనప్పటికీ రష్దీ అంటే తీవ్రమైన ద్వేషం వుందని అమెరికా పోలీసులు గుర్తించారు. మతార్ సెల్‌ఫోన్‌లో 2020లో హత్యకు గురైన ఇరాన్ కమాండర్ ఖాసెమ్ సోలేమని ఫోటోలను పోలీసులు గుర్తించారు. న్యూజెర్సీలో ఒంటిరిగా వుంటున్న మతార్ పుట్టుపూర్వోత్తరాల గురించి పోలీసులు ఆరా తీయసాగారు. అతడు అమెరికాకు వలస వ చ్చినట్లు అనుమానిస్తున్నారు. రష్దీపై దాడి జరిగిన ప్రాంతంలో పలు ఎలక్ట్రానిక్ పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు. 1947లో ముంబాయిలో జన్మించిన రష్దీ కొన్నాళ్ల తరువాత బ్రిటన్‌కు వలసవెళ్లాడు. రష్దీ రచించిన మిడ్‌నైట్ చిల్డ్రన్ నవలకు 1981లో ప్రతిష్టాత్మక బుకర్ ప్రైజ్ రావడంతో ఆయన పేరు తొలిసారిగా ప్రపం చ వ్యాప్తంగా మారుమోగింది. అయితే 1980లో రష్దీ రచించిన ది శాటనిక్ వర్సెస్ నవల వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. ఈ నవల ఇస్లాం మతాన్ని కించ పరిచే విధంగా వుందని ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. అప్పట్లో రష్దీకి వ్యతిరేకంగా భారత్ సహా అనేక దేశాల్లో నిరసనలు వ్యక్తం అయ్యాయి. ఇరాన్ సహా అనేక దేశాల్లో ఈ నవలను నిషేధించారు. ఈ నవల తరువాత రష్దీని అంతం చేస్తామని ఉగ్రవాద సంస్థల నుంచి బెదిరింపులు రాసాగాయి.

**అమెరికా ఖండన**

కాగా సాల్మన్ రష్దీపై జరిగిన దాడిని అమెరికా తీవ్రంగా ఖండించింది. అమెరికా అధ్యక్ష భవనం ప్రతినిధి ఈ మేరకు శనివారం నాడు ప్రకటన విడుదల చేశారు. ఈ దాడి అత్యంత భయానక మైనది. దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ ప్రకటనలో వుంది. రష్దీ వేగంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామని అధ్యక్ష భవనం పేర్కొంది. రష్దీని కాపాడేందుకు ప్రయత్నించిన వారికి కృతజ్ఞతలు తెలిపింది.

# తొలగింపు

≫ కాశ్మీర్ యూనివర్సిటీ శాస్త్రవేత్త ముహీత్ అహ్మద్‌భట్, అసిస్టెంట్‌ప్రొఫెసర్ మాజీద్ హుస్సేన్ ఖాద్రీ, జమ్ముకాశ్మీర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ జెకెడి సంస్థ ఐటిమేనేజర్ సయ్యద్ అబ్దుల్‌ముయీద్‌లను రాజ్యాంగంలోని 311వ అధికరణం కింద విశేష అధికారాలతో వీరిని తొలగిస్తూ గవర్నర్ ప్రకటించారు. అస్మా అర్జుమంద్‌కు తీవ్రవాద సంస్థలు, పాకిస్థానీ గూఢచార సంస్థ ఐఎస్ఐతో లోతైన సంబంధాలున్న వేర్పాటువాదిఅని కేంద్రపాలితప్రాంతం అధికార యంత్రాగం దర్యాప్తులో తేలింది. ఉగ్రవాది బిట్టాకరాటే విచారణసమయంలో అస్మా వెలుగులోకి వచ్చింది. 2003లో ఆమె షేర్ ఇకశ్మీర్ అగ్రికల్చర్ అండ్ సైన్స్ టెక్నాలజీ యూనివర్సిటీలో ఉద్యోగిగా చేరారు. ఒక వ్యక్తిద్వారా ఆమె దొడ్డిదారిన ఉద్యోగం పొందినట్లు నియామకంపై ఆరోపణలు వెల్లువెత్తాయి 2003-2007 మధ్య కొన్ని నెలలపాటు విధులకు హాజరుకాకపోయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చివరకు 2007 ఆగస్టులో తొలగించారు.విధులకు గైర్హాజరయిన సమయంలో జర్మనీ, యుకె, ఫిన్లాండ్, శ్రీలంక, థాయిలాండ్ పర్యటనలకువెళ్లారు. జెకెఎల్ఎఫ్‌కు అస్మా కొరియర్‌గా పనిచేసినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయింది. చాలావరకూ పర్యటనల్లో వివిధ ఎయిర్‌పోర్టుల నుంచి విమానాల్లో వెళ్లిన ఆమె భారత్‌కు తిరిగొచ్చినపుడు నేపాల్ లేదా బంగ్లాదేశ్‌లనుంచి రోడ్డు మార్గంలో వచ్చారని అధికారులు వివరించారు. 2011లో జమ్ముకాశ్మీరన అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్‌కు ఎంపికైన కొద్దినెలల్లోనే బిట్టా కరాటేను వివాహం చేసుకుంది. శాస్త్రవేత్తగాపనిచేస్తున్న ముహీద్ అహ్మద్‌భట్ 2017నుంచి 2019వరకూ కాశ్మీర్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ సభ్యుడిగాను, అధ్యక్షుడిగాను ఉన్నారు. విద్యార్థుల ఆందోళనలు వీధిపోరాటాల్లో కీలకంగాపనిచేసినట్లు గుర్తించారు. లష్కరే తాయిబా ఉగ్రవాదులకు 2018జనవరిలో భట్‌నిధులు అందించినట్లు అధికారులు గుర్తించారు. మాజీద్ హుస్సేన్ కరుడుగట్టిన లష్కరే ఉగ్రవాది. కాశ్మీర్ వర్సిటీనుంచి 2001లో ఎంబిఎ పూర్తిచేసి ఖాద్రి అదే ఏడాది ఆగస్టులో లష్కరే ఉగ్రవాదులను కలిసారు. వర్సిటీలో ఉగ్రవాద సంస్థకు ప్రతినిధిగా పనిచేస్తూ యువతను నియమించాడు. 2002లో ఉగ్రవాదులకు ఆయుధాలుచేరవేసే బాధ్యతలు, 2003లో లష్కరే అధికారప్రతినిధిగా కొనసాగి 2004లో అరెస్టు అయ్యాడు. రెండేళ్లు జైలులో ఉండి విడుదలయిన తర్వాత 2007లో కశ్మీర్ వర్సిటీలో కాంట్రాక్టు లెక్చరర్‌గాచేరాడు. అయితే ఈసమయంలో ఆతడిప్రవర్తనకు సంబంధించి సిఐడి వెరిఫికేషన్‌కు వర్సిటీపంపలేదు. తర్వాత 2010లో మేనేజ్‌మెంట్ స్టడీస్‌విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరాడు. హిజ్బుల్‌కు సుప్రీం కమాండర్‌గా చెప్పుకునే సయ్యద్ సలావుద్దీన్‌కొడుకు సయ్యద్ అబ్దుల్ మయీద్, జెకేడీలో ఐటిమేనేజర్‌గా ఉన్నాడు. 2012లో కాంట్రాక్టు ఐటి కన్సలెంటెంట్‌గా చేరిన ఆతడిని తర్వాతశాశ్వత ఉద్యోగిగా మార్చారు ముగ్గురుసభ్యుల ఎంపిక కమిటీలోని అధికారులు ఉగ్రవాదులకు సానుభూతిపరులుగా మారారు. సిఐడి వెరిఫికేషన్‌కు పంపించకుండానే నియామకం ఖరారుచేసారు. సలావుద్దీన్ మిగిలిన ఇద్దరు కొడుకులు అహ్మద్ షకీల్, షాహిద్ యూసఫ్‌ల అక్రమంగా ప్రభుత్వ ఉద్యోగాల్లోచేరారు. తరువాత నిజాలు బయటపడటంతో తొలగించి అరెస్ట్‌చేసారు.

## వారం - వర్జ్యం

**14-8-2022 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆశ్లేష

తదియ రా.12-40; పూర్వాభాద్ర రా.1-48

వర్జ్యం ఉ.8-47 ల 10-19

రా.కా.సా.4-30 - 6-00 వ

యమగండం మ.12-00 ల 1-30 వ

దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**వృషభం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మిథునం:** వృధా ఖర్చులను నియంత్రిస్తారు. కుటుంబంలో మనస్పర్థలు.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. దూర ప్రాంత ప్రయాణం చేస్తారు.

**సింహం:** ఉద్యోగులకు స్థాన చలనం. తీర్థ యాత్రలు చేస్తారు. గృహ ప్రాప్తి.

**కన్య:** చిరు వ్యాపారులకు బాగుంటుంది. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. సాహస నిర్ణయాలు అమలు చేస్తారు.

**వృశ్చికం:** వృధా కాలక్షేపం చేస్తారు. శత్రువులు మిత్రులవుతారు.

**ధనుస్సు:** మొండి బకాయిలు వసూలు. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** అనుకున్న పనులు కొంత ఆలస్యంగా పూర్తవుతాయి. గృహ ప్రాప్తి.

**కుంభం:** కుటుంబ ఖర్చులు అధికం. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి.

**మీనం:** ఆరోగ్య సమస్యలుంటాయి.ఓర్పుతో ఉండండి. నూతన గృహ యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

14-08Pg5:Layout 1 8/14/22 12:16 AM Page 1



# ఢిల్లీ స్వాతంత్ర్యవేడుకలకు ఏడువేలమంది ఆహ్వానితులు

## పదివేలమందికి పైగా పోలీసులతో బందోబస్తు



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ఆజాదికా అమృత్‌మహోత్సవ్ సందర్భంగా దేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఢిల్లీలో జరిగే పేరేడ్‌కు సుమారు ఏడువేల మందికిపైగా ఆహ్వానితులు వస్తారని ఢిల్లీపోలీసులు అంచనాలువేసారు. ఇందుకోసం 15వ తేద ఎర్రకోటవద్ద బందోబస్తుకు 10వేలమంది పోలీసులను నియమిస్తున్నారు. బహుళ అంచెల వ్యవస్థలో భద్రత కొనసాగుతుంది. ముఖకవళికలగుర్తింపు ఎఫ్ఆర్ఎస్ కెమేరాలు ఏర్పాటుచేస్తున్నారు. ఎర్రకోటప్రవేశ ద్వారం వద్దనే ఈ ఏర్పాట్లు ఉంటాయి. ప్రధానిమోడీ 75వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. ఢిల్లీపోలీసులు 400మందికిపైగా పతంగులను పట్టుకునేవారిని, ఇంటిపైకప్పులపై గస్తీకోసం ప్రత్యేక సిబ్బందిని సమస్యాత్మక ప్రాంతాల్లో నియమించారు. ఎర్రకోటకు ఐదు కిలోమీటర్ల పరిధిలో పూర్తిస్థాయిలో ఎలాంటి పతంగులు ఎగురవేయకకూడదని నిషేధాజ్ఞలు విధించారు. జాతీయ పతాకం ఆవిష్కరించేంతవరకూ పతంగులను అనుమతించరు. అలాగే డిఆర్‌డిఒనుంచి యాంటి డ్రోన్ వ్యవస్థను కూడా అక్కడ ఏర్పాటు చేస్తున్నారు. లంచ్ బాక్సులు, మంచినీటి బాటిళ్లు, రిమోట్‌కంట్రోల్ కారు కీలు, సిగరెట్ లైటర్లు, బ్రీఫ్‌కేసులు, హ్యాండ్‌బాగ్‌లు, కెమేరాలు, బైనాక్యులర్లు, గొడుగులు వంటి ఉత్పత్తులను ఎర్రకోట పరిధిలోకి అనుమతించరు. పోలీస్‌శాంతిభద్రతల విభాగం ప్రత్యేక కమిషనర్ దీపేంద్ర పాథక్ మాట్లాడుతూ 144వ సెక్షన్ ఇప్పటికే అమలులో ఉందని, పతంగులు, బెలూన్లు లేదా చైనా లాంతర్లు ఎవరు ప్రయోగించినా వారిని అదుపులోకి తీసుకుంటామని, 13నుంచి 15వరకూ వీటిని అనుమతించబోమని చెప్పారు. ఆనంద్ విహార్ ఇంటర్‌స్టేట్ బస్ టెర్మినల్‌వద్దనుంచే 22000కిపైగా తుపాకీ గుళ్లను స్వాధీనంచేసుకుని ఆరుగురిని అరెస్టుచేసారు. దీనితో పోలీసులు ఇక ఆగస్టు 15 పూర్తయిన తర్వాతకూడా ప్రతినిత్యం గస్తీ తిరుగుతారని తేలింది. వెయ్యికిపైగా కెమేరాలను ఉత్తర, మధ్య ప్రాంతంలోను, న్యూఢిల్లీ జిల్లాయూనిట్లలోను నియమించారు. ఈ కేమేరాలు వివిఐపి రూట్లు మొత్తం పర్యవేక్షించేందుకు వినియోగిస్తున్నట్లు ప్రత్యేక కమిషనర్ చెప్పారు. విద్రోహచర్యలకు తావులేని విధంగా పోలీసులు తనిఖీలు ముమ్మరంచేసారు. హోటళ్లు, గెస్టు హౌస్‌లు, పార్కింగ్ లాట్లు, రెస్టారెంట్లను తరచూ తనిఖీలు చేస్తున్నారు. పారా గ్లైడర్లు, హ్యాంగ్ గ్లైడర్లు, హాట్ ఎయిర్ బెలూన్లు వంటివాటిని గగనతలంలోకి అనుమతించకుండాపోలీసులు గత జులై 22నుంచే నిషేధ ఆంక్షలుప్రకటించారు.

## సతీమణితో కలిసి జెండా ఎగురవేసిన అమిత్ షా



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** స్వాతంత్ర్యం పొంది 75 సంవత్సరాలు గడుస్తోన్న వేళ, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం కింది హర్‌ఘర్ తిరంగా ఉత్సవంలో దేశప్రజలు పాల్గొంటున్నారు. ఈ ఉత్సవంలో భాగంగా ఆగస్టు 13 నుంచి 15 వరకు తమ ఇళ్లపైత్రివర్ణ పతాకాలు ఎగురవేయాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ఈ పిలుపునందుకొని కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఇతర మంత్రులు, ప్రజలు తమ ఇళ్లపై జెండా ఎగురవేశారు. అమిత్ షా తన సతీమణీతో కలిసి ఈ వేడుకలో పాల్గొన్న దృశ్యాలను బిజెపి ట్విట్టర్‌లో షేర్ చేసింది. అస్సాం ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వ శర్మ గువాహాటిలో ర్యాలీకి నాయకత్వం వహించారు. ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపు మేరకు నేను దేశ ప్రజలతో కలిసి నడిచాను అని ప్రముఖ మలయాళ నటుడు మోహన్‌లాల్ వెల్లడించారు. ఆయన కొచ్చిలోని తన ఇంటివద్ద జెండాను ఎగురవేశారు. మరో నటుడు మమ్ముట్టి కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. సరిహద్దు దళం ఐటిబిపి కూడా ఈ వేడుకల్లో పాల్గొంది.

# ఇదొక 'లంచం..మంచం ప్రభుత్వం'

## కర్ణాటక మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రియాంక ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు



**బెంగళూరు, ఆగస్టు 13:** 'కర్ణాటకలో ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలంటే యువకులు లంచం ఇవ్వాలి. యువతులు అయితే మరో రకంగా సహకరించాలి' అంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రియాంక్ ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాల విషయంలో అవినీతి జరుగుతోందని ఆరోపించే క్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే తనయుడైన ప్రియాంక్ చేసిన ఈ వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. దీనిపై బిజెపి ఎదురు దాడికి దిగింది. కలబురగిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రియాంక ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. సిఎం అంటే కామన్ మ్యాన్ అని ప్రకటించుకున్న బొమ్మై పాలనలో పూర్తిగా విఫలమయ్యారని ఖర్గే అన్నారు. ప్రభుత్వం అన్ని ఉద్యోగాలను తమకు ఇష్టం వచ్చిన ధరలకు విక్రయిస్తున్నట్లు ఆరోపించారు. ఈ ప్రభుత్వాన్ని తాను కర్ణాటక మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రియాంక ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు 'లంచం, మంచం' ప్రభుత్వమని అనేందుకు సంకోచించనని వ్యాఖ్యానించారు. ఎస్సై నియామకాలకు నిర్వహించిన పరీక్షల్లో అక్రమాలతో మూడు లక్షల మంది అభ్యర్థులకు అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు మగాళ్లు అయితే లంచం ఇవ్వాల్సి వస్తోందని, యువతులు అయితే మరో రకమైన ఒత్తిడి వస్తోందంటూ పేర్కొన్నారు. యువతతో ఈ ప్రభుత్వం ఆటలాడుకుంటోందని ఆరోపించారు. అక్రమాలను బయటపెట్టిన తనను సిఐడి అధికారులతో నోటీసులు పంపించి బెదిరించేందుకు ప్రభుత్వం ప్రయత్నించిందని చెప్పారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత నిర్వహించిన అన్ని పోటీ పరీక్షలకు సంబంధించి సమగ్ర దర్యాప్తుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు.

## సోనియా గాంధీకి మరోసారి కరోనా



**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ మరో మారు కరోనా బారినపడ్డారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఇడి) విచారణకు ముందు కరోనా బారినపడిన సోనియా గాంధీ, పోస్ట్ కరోనా కారణంగా కొన్ని రోజుల పాటు ఆసుపత్రిలో చేరిన సంగతి తెలిసిందే. పోస్ట్ కరోనా ఇబ్బందుల నుంచి పూర్తిగా కోలుకున్న తర్వాతే ఆమె ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. తాజాగా శనివారం మరోమారు సోనియాలో కరోనా లక్ష ణాలు కనిపించాయి. దీంతో వైద్య పరీక్షలు చేయించుకోగా, ఆమెకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఆమె తన ఇంటిలోనే ఐసోలే షన్‌లోకి వెళ్లిపోయారు. ఇటీవలే మూడు రోజుల పాటు ఇడి విచా రణకు హాజరైన సోనియా గాంధీ,పార్టీ నేతలతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆమె కరోనా బారినపడడం విశేషం.

# వాంఖడేకు క్లీన్‌చిట్ ఇచ్చిన సిఎస్‌సి

## ఆయన కులధృవీకరణ పత్రాన్ని సమర్థించిన కమిటీ



**ముంబయి, ఆగస్టు 13:** గత యేడాది డ్రగ్స్ కేసులో బాలీవుడ్ స్టార్ షారుఖ్ ఖాన్ తనయుడు అర్యన్ ఖాన్‌ను అదుపులోకి తీసుకుని వార్తల్లో నిలిచారు సమీర్ వాంఖడే. ఆ సమయంలో ఆయన ఎన్‌సిబి జోనల్ డైరెక్టర్‌గా బాధ్య తలు నిర్వర్తిస్తున్నారు. ఆ తర్వాత కేసు విషయంలో వివాదాలకు కేంద్ర బిందు వయ్యారు. కాగా ఆయనకిప్పుడు కులధృవీకరణ పత్రాల విషయంలో ఊరట లభించింది. కొన్ని నెలల పాటు నడిచిన వివాదంలో కాస్ట్ స్క్రుటినీ కమిటీ క్లీన్ చిట్ ఇచ్చింది. వాంఖడే వద్ద ఉన్న కులధృవీకరణ పత్రాన్ని ఈ కమిటీ సమర్థించింది. వాంఖడే పుట్టుకతోనే ముస్లిం కాదని తెలిపింది. సమీర్, ఆయన తండ్రి హిందూమతాన్ని త్యజించలేదని వెల్లడించింది. అయితే ముస్లిం మతాన్ని మాత్రం స్వీకరించారని పేర్కొంది. వారిద్దరు హిందూ మతం కింద గుర్తించిన మహర్ 37 షెడ్యూల్ క్యాస్ట్‌కు చెందినవారని చెప్పింది. ఈ క్లీన్‌చిట్‌పై సమీర్ వాంఖడే స్పందించారు. సత్యమేవజయతే అని ఒక్క మాటలో ట్వీట్ చేశారు. నేను నిర్వర్తించిన విధుల్ని పక్కనపెట్టి, ఈ వివాదంలోకి నా కుటుంబాన్ని, చివరకు మరణించిన నా తల్లిని లాగడం కలచివేసింది అని వ్యాఖ్యానించారు. డ్రగ్స్ కేసులో గతేడాది అక్టోబరు 3న ఆర్యన్‌ఖాన్ అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసులో అప్పటి ఎన్‌సిబి ముంబయి జోనల్ డైరెక్టర్ సమీర్ వాంఖడే నేతృత్వంలో దర్యాపు చేపట్టారు. క్రూజ్ డ్రగ్స్ కేసులో ఆర్యన్ సహా పలువురిని అరెస్టు చేసినట్లు ఆయనపై ఆరోపణలు వచ్చాయి. అంతేగాక నకిలీ కుల ధృవీకరణ పత్రంతో ఉద్యోగం పొందినట్లు ఆయనపై బదిలీల వేటు పడింది.

## చైనా విఘాతం కలిగిస్తే ద్వైపాక్షికంపై ప్రభావం: విదేశాంగ మంత్రి జై శంకర్



**చైనా, ఆగస్టు 13:** సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతకు చైనా విఘాతం కలిగిస్తే భారత్-చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై ప్రభావం పడుతుందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. ఇరు దేశాల సంబంధం ఎప్పుడూ సాధారణమైనది కాదని, సరిహద్దుల్లో పరిస్థితి బాగా లేనంత వరకు ఇది ఇలానే ఉంటుందని చెప్పారు. రెండేళ్ల కిందట లడాఖ్‌లో ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ తర్వాత సరిహద్దుల్లో పరిస్థితి పెద్ద సమస్యగా మారిందన్నారు. అయితే రెండేళ్లుగా భారత సైన్యం తన పట్టును కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు. అయితే ఇరుపక్షాలు చాలా దగ్గరగా ఉన్న ప్రదేశాల నుంచి భద్రతా దళాలను ఉపసంహరించుకునే విషయంలో కొంత గణనీయమైన పురోగతి సాధించమని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ఇరు సేనలు చాలా దగ్గరగా ఉండడంతో పరిస్థితి ఉద్రిక్తంగా ఉందని ఆయన అన్నారు. ఇది ప్రమాదకరమైన పరిస్థితి కూడా కావచ్చు కాబట్టి తాము చర్చలు జరుగుతున్నామని మంత్రి చెప్పారు. మరోవైపు చైనా-తైవాన్‌ల మధ్య ఉద్రిక్తతపై భారత్ తొలిసారి స్పందించింది. ఏదేశం పేరును పేర్కొనకుండానే తాజా పరిణామాలపై ఆందోళన చెందుతున్నామని తెలిపింది. ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని కొనసాగించడానికి కృషిచేస్తున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం పరిస్థితిని మార్చి, ఉద్రిక్తతలను తగ్గించడానికి సంయమనం పాటించాలని కోరుతున్నామని విదేశాంగమంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి తెలిపారు. ఏకపక్షచర్యలను నివారించాలని కోరుతున్నామన్నారు.

## మహారాష్ట్రలో మరో శివసేన భవన్



**ముంబై, ఆగస్టు 13:** మహారాష్ట్రలో అధికారంలో ఉన్న శివసేన' పార్టీ మాదంటే మాదంటూ అటు మాజీ ముఖ్యమంత్రి థాక్రే వర్గం, ఇటు రెబల్, తాజా ముఖ్యమంత్రి షిండే వర్గం సుప్రీంకోర్టులో పోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో ఏక్‌నాథ్ షిండే శిబిరం ప్రస్తుతమున్న శివసేనా భవన్‌కు సమాంతరంగా కొత్త శివసేన భవన్ నిర్మించడం కోసం స్థలం వెతుకుతోందని, విడిపోయిన వర్గానికి అది ప్రధాన పార్టీ కార్యాలయం కానుందని పలువురు పేర్కొంటున్నారు. ముంబైలో కొత్తశివసేన భవన్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిచోటా కొత్త శాఖలు, స్థానిక పార్టీ కార్యాలయాలను కూడా తెరవాలని యోచి స్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే కొత్త భవన్ కోసం ఇంకా లొకేషన్ ఫిక్స్ కాలేదని, ముంబైలోని దాదర్‌లో ప్రస్తుతం ఉన్న శివసేన భవన్‌కు దగ్గర్లో మరో స్థలం కోసం వెతుకుతున్నట్లు వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలో ఈ సమాంతర సేన భవన్ ఊహాగానాలను కొట్టివేస్తూ, కొత్తగా చేరిన మహారాష్ట్ర మంత్రి ఉదయ్ సమంత్ ఇది కేవలం అపోహ మాత్రమే అని అన్నారు. దాదార్‌లో సమాంతరంగా శివసేన భవన్ నిర్మాణం జరుగుతోందన్న అపోహ ప్రజల్లో ఉందని, అయితే సిఎం షిండే సామాన్య ప్రజలను కలిసేందుకు వీలుగా కేంద్ర కార్యాలయం నిర్మించడం కోసం మాత్రమే ప్రయత్నిస్తున్నామని, శివసేన భవన్‌ను గౌరవిస్తున్నామని, అది అలాగే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# విషంగా మారిన నది నీళ్లు.. టన్నుల కొద్దీ చేపల మృతి



**పోలాండ్, ఆగస్టు 13:** ఒకటి కాదు, రెండుకాదు ఏకంగా వేలాది చేపలు మృత్యువాత పడ్డాయి. చనిపోయిన చేపలు చనిపోయినట్లు ఒడ్డుకు కొట్టుకు రావడంతో ఆ ప్రాంతమంతా చనిపోయిన చేపలతో నిండిపోయింది. పోలాండ్, జర్మనీ సరిహద్దులో ఉన్న ఓడర్ నదిలో చోటు చేసుకున్న ఈ సంఘటన షాకింగ్‌కు గురిచేసింది. జులై నెల నుంచి చేపలు ఇలా అకారణంగా మృత్యువాతపడుతున్నాయి. చేపలు చనిపోవడానికి నీటిలోని విష పదార్థాలే కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే దీనిపై ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు. చేపలు మృత్యువాత పడడానికి కారణమేంటన్న దానిపై నిపుణులు పరీక్షలు నిర్వహిస్తున్నారు. మనుషులు ఎవరూ నదిలోకి వెళ్లకూడదని అధికారులు ఆదేశాలు జారీచేశారు. ఇదిలా ఉండగా నదికి సమీపంలో ఉన్న కొన్ని ఫ్యాక్టరీల నుంచి వెలువడుతోన్న మెర్క్యూరీని నదిలోకి డంప్ చేయడం ద్వారానే ఇలా జరిగి ఉంటుందని కొందరు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటి వరకు వాలంటీర్లు ఆ నది నుంచి మృత్యువాత పడ్డ 10 టన్నుల చేపలను వెలికితీశారు. ఒడ్డుకు కొట్టుకొచ్చిన చేపలకు సంబంధించిన విడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ నదిలోని నీరుమళ్లీ సాధారణ స్థితికి రావడానికి కొన్నేళ్లు పడుతుందని పోలాండ్ ప్రైమ్ మినిస్టర్ తెలిపారు. ఇక పోలాండ్ వాటర్ మేనేజ్‌మెంట్ అధికారులపై పోలిష్ ప్రైమ్ మినిస్టర్ విరుచుకుపడ్డారు. పరిస్థితి చేయిదాటడానికి వారి ఉదాసినీతే కారణమని విమర్శించారు. ఇదిలా ఉండగా, నదిలోని నీటి నమూనాలలో పాదరసం అధికస్థాయిలో ఉన్నట్లు తేలింది. జర్మనీ, పోలాండ్ దేశాల మధ్య ఉన్న నదిలో ఈ పరిస్థితి చోటు చేసుకోవడం ఇప్పుడు రెండు దేశాల మధ్య వివాదంగా మారే అవకాశం కనిపిస్తోంది. పరిశ్రమల నుంచి వెలువడే రసాయనాలు ఎంత ప్రమాదకరమో చెప్పడానికి ఈసంఘటన ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తోంది.

## 500యేళ్లలో ఎన్నడూ లేనంతగా యూరప్‌లో కరువు



**ప్యారీస్, ఆగస్టు 13:** యూరప్ 500 యేళ్లలో ఎన్నడూ లేనంత కరువు ఎదుర్కొంటుంది. అటు ఇంగ్లంగడ్‌లో కరువు వచ్చే పరిస్థితి ఉందని, దీనికి దేశం ఇంకా సిద్ధంగా లేదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. యూకే ప్రస్తుతం కఠిన పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఇటీవల భారీగా నమోదైన ఉష్ణోగ్రతలు, పొడి వాతావరణం, సరైన వర్షాలు కురవకపోవడంతో ప్రఖ్యాత థేమ్స్ నది ఎండిపోతోంది. 1935 తర్వాత ఎన్నడూ లేని విధంగా గత నెలలో ఇంగ్లాండ్ వ్యాప్తంగా భారీ ఉష్ణోగ్రదలు నమోదయ్యాయి. ఎండల ధాటికి యూకే ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించిది. లండన్ హీత్రూ ప్రాంతంలో 40 డిగ్రీలను దాటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. యూరప్ 500 యేళ్లలో ఎన్నడూ లేనంత కరువును ఎదుర్కొంటుందని ప్రముఖ శాస్త్రవేత్త ఒకరు హెచ్చరించారు. అటు థేమ్స్ నది ఎండిపోవడం వల్ల ఇంగ్లండ్‌లో కరువు వచ్చే పరిస్థితి ఉందని, దీనికి దేశం ఇంకా సిద్ధంగా లేదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జులై నెలలో అత్యంత పొడి వాతావరణం ఏర్పడింది. దీంతో పాటు సగటు వర్షపాతం 23.1 మిల్లీమీటర్లు నమోదు అయింది. ఇది నెలలో సగటు వర్ష పాతంలో 35 శాతం మాత్రమే. థేమ్స్ నది తూర్పున ఎసెక్స్ వద్ద సముద్రంలోకి ప్రవేశించే ముందర పశ్చిమాన గ్లౌసెస్టర్ షైర్ నుంచి లండన్ మహానగరం మీదుగా 356 కిలోమీటర్లు ప్రవహిస్తుంది. ఈ నది పుట్టుకకు కారణం అయిన సహజ నీటి బుగ్గలు ఈ వేసవిలో ఎండిపోయాయి. దీంతో నదీ ప్రవాహం తగివ్వపోయింది. థేమ్స్ నది ఇంగ్లాండ్, లండన్ ప్రజలకు మంచి నీటి సరఫరాకు అత్యంత ముఖ్యమైంది. దాదాపుగా 1.5 కోట్ల జనాభా దీనిపై ఆధారపడి ఉన్నారు. ఆగస్టులో ఇంగ్లాండ్‌లో వర్షాలు కురవకపోతే, పొడి శీతాకాల పరిస్థితులు ఉంటే వచ్చే వేసవి కాలంలో ఇబ్బందులు ఎదుర్కొక తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## విఐటి-ఎ.పి విశ్వవిద్యాలయంలో ఐసిసిఐడిఇ-2022 అంతర్జాతీయ సమావేశం



**చెన్నై, ఆగస్టు 13 ప్రభాత వార్త** :విఐటి- ఎ.పి విశ్వ విద్యా లయం అమరావతిలో స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో రెండు రోజుల ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ మరియు డేటా ఇంజినీరింగ్ (ఐసిసిఐడిఇ-2022)శుక్రవారంప్రారం భమైంది. డీఆర్‌డీఓ ప్రత్యేక ప్రాజెక్టుల డైరెక్టర్ డాక్టర్ అను పమ్ శర్మ, హెచ్‌సీఎల్ అసోసియేయేట్ జనరల్ మేనేజర్ ముఖ్య అతిథిగా మరియు గౌరవఅతిథిగా కాలేబ్ ఆండ్రూస్ పాల్గొన్నారు. డాక్టర్ అనుపమ్ శర్మ మరియు కాలేబ్ ఆం డ్రూస్ వారి అనుభవాలు, పరిశోధన పరిశీలనలు మరియు గణన మేధస్సులో డేటా ఇంజినీరింగ్, గోప్యత మరియు భద్రతకు సంబంధించిన సమస్యలకు సంబంధించిన సవాళ్లను పంచుకున్నారు. కార్యక్రమంలో విఐటి-ఎ.పి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి. కోటిరెడ్డి మాట్లాడుతూ విఐటి-ఎ.పి విశ్వవిద్యాలయం ప్రధానంగా పరిశోధనలు, ఆవిష్కరణలు మరియు ఇంక్యుబేషన్‌పై దృష్టి సారిస్తోందని తెలియజేశారు. పరిశోధన కార్యకలాపాలను బలోపేతం చేసేందుకు ఎస్ఎన్‌సిలు మరియు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల సహకారంతో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీలలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు. త్వరలో సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ సదుపాయాన్ని ఏర్పాటు చేయ నున్నట్లు ఆయన తెలిపారు.ఈ సదస్సుకు 12 దేశాల నుంచి 515 పేపర్లు వచ్చాయని, ప్రొసీడింగ్స్ స్ప్రింగర్ పబ్లిషర్స్ యొక్క లెక్చర్ నోట్స్ ఆన్ డేటీ ఇంజినీరింగ్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీస్‌సిరీస్‌లో ప్రచురించబడతాయని ప్రోగ్రాం చైర్‌పర్సన్ డాక్టర్ నాగరాజు దేవరకొండ తెలిపారు. ఈ సదస్సులో రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్‌చంద్ర ముదిగంటి, డీన్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ఇంజినీరింగ్ డాక్టర్ ఎస్.వి. సుధ, కన్వీనర్లు డాక్టర్ హరికిషన్, డాక్టర్ గోపికృష్ణన్ మరియు అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్‌లు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 15,815, మృతులు 68

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్‌ఆగస్టు13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 15,815 కేసులు నమోదయ్యాయి. 68 మంది మరణించారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారినపడిన మొత్తం బాధితుల సంఖ్య 4,42,39,372కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,35,93,112మంది కోలుకోగా 1,19,264మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,26,996కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.54 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,68,218కి చేరగా,79,08,195మంది వరకు కోలుకున్నారు. 1,48,167మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,35,308కి చేరింది.అందులో 66,55,351మంది కోలుకున్నారు. 70,626మంది మరణించారు.



## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ కేసులు

### 59.44కోట్లకు చేరిన కేసులు, 64.52 లక్షలమంది మృతులు

**జెనీవా, ఆగస్టు 13:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు భారీగా పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 4.54 లక్షలకేసులు కొత్తగా వెలుగులోకి వచ్చాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 76,256 మందికి కరోనాసోకుతుంటే 828 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో శనివారం నాటికి 59.44 కోట్లమందికి కరోనాసోకి 64.52 లక్షలమంది చనిపోయారు. మరో 45,740 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 56.66 కోట్లకుపైబడ్డాయి. మరో 2.13 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.85 కోట్లమందికి కరోనాసోకి వారిలో 18.89 లక్షలమంది చనిపోయారు. మరో 9444 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 21.05 కోట్లవరకూ ఉన్నాయి. మరో 60.84 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో బాధపడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.24 కోట్లమందికి కరోనాసోకి 15.13 లక్షలమంది చనిపోయారు. మరో 9892 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.53 కోట్లకుపైగా నమోదుకాగా మరో 55.15 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో ఆసుపత్రుల్లో చేరారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.62 కోట్లకుపైగా కేసులుంటే వారిలో 14.55 లక్షలమంది చనిపోయారు. మరో 14,686 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 16.68 కోట్లకుపైగా నమోదుకాగా మరో 79.34 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.29 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.20 లక్షలమంది చనిపోయారు. మరో 10,575 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.06 కోట్లకుపైగా నమోదుకాగ ఆమరో 10.24 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.25 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2.57 లక్షలమంది చనిపో యారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,06,604 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్ప దేశాల్లో మొత్తం 1.18 కోట్లమంది వైరస్‌తో బాధపడుతుంటే వారిలో 18,072 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.14 కోట్లకుపైగా ఉంటే మరో 3.62 లక్షలమంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు.



## కాబూల్‌లో మహిళల నిరసన.. దాడికి పాల్పడిన తాలిబన్లు

**కాబూల్, ఆగస్టు 13:** ఆఫ్ఘనిస్తాన్ లో అధికారం చేజిక్కి యేడాది సమీపిస్తోన్న వేళ తాలిబన్లు మరోసారి మహిళలపై విరుచుకుపడ్డారు. హక్కుల సాధనకు రాజధాని కాబుల్‌లో వారు చేపట్టిన ఓ నిరసన ర్యాలీని హింసాత్మకంగా అణచివేశారు. మహిళా నిరసనకారులను చెదరగొట్టేందుకు గాల్లో కాల్పులు జరడంతోపాటు వెంబడించి మరీ వారిపై దాడులకు పాల్పడినట్లు మీడియా కథనాలు. గతేడాది ఆగస్టు 15న తాలిబన్లు కాబుల్‌ను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. అప్పటి నుంచి మహిళల హక్కులను కాలరాస్తూ అంతకు ముందు రెండు దశాబ్దాల్లో వారు సాధించిన ప్రగతిని అణగదొక్కుతున్నారని అంతర్జాతీయ సంస్థలు ఆరోపిస్తున్నాయి. ఈ క్రమంలోనే శనివారం దాదాపు 40 మంది మహిళలు ఉద్యోగ హక్కుతో పాటు రాజకీయ భాగస్వామ్యాన్ని డిమాండ్ చేస్తూ కాబుల్‌లోని విద్యాశాఖ భవనం ముందు ప్రదర్శన నిర్వహించారు. ఆగస్టు 15 బ్లాక్‌డే అని రాసి ఉన్న బ్యానర్‌ను పట్టుకుని ఆహారం, పని, స్వేచ్ఛ కావాలంటూ నినాదాలు చేశారు. అజ్ఞానంతో విసిగిపోయాం, న్యాయం కావాలంటూ ర్యాలీచేపట్టారు. దీంతో తాలిబన్లు తుపాకులతో గాల్లో కాల్పులు జరుపుతూ వారిని చెదరగొట్టారు. ఈ క్రమంలోనే సమీపంలోని దుకాణాల్లో తలదాచుకున్న కొంత మంది మహిళా నిరసనకారులను వెంబడించి దాడులు చేశారు. అక్కడున్న కొంత మంది జర్నలిస్టులపైనా దాడికిదిగారు. అఫ్ఘానిస్తాన్‌లో తాలిబన్ల పాలనలో మహిళా స్వేచ్ఛకు సంకెళ్లు పడుతున్నట్లు పలు నివేదికలు వెలువడుతున్నాయి. దేశంలో ఇప్పటికే వేలమంది బాలికలు సెకండరీ విద్యకు దూరమయ్యారు. మహిళలు ఉద్యోగాలుచేయడంపై ఆంక్షలువిధించారు. దూర ప్రయాణం చేయాలనుకునే మహిళలకు తోడుగా దగ్గరి మగ బంధువు ఉంటే తప్ప రవాణా సౌకర్యం కల్పించబోమని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే తమ హక్కుల కోసం మహిళలు పలు సందర్భాల్లో గొంతును వినిపించినా ఆంక్షల పరంపర కొన సాగుతోంది. అనేక నెలల తర్వాత తాజాగా మరోసారి నిరసనకు దిగగా దాన్ని అణచివేశారు.



## ఇక మాస్కులు అవసరం లేదు: ఉత్తర కొరియా

**ప్యాంగ్యాంగ్, ఆగస్టు 13:** కరోనాపై పోరులో తమ దేశం విజయం సాధించిందని ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఇటీవల ప్రకటించిన సంగతి విదితమే. దాంతో దేశంలో మాస్కు తప్పనిసరి అన్న నిబంధనను ఆ దేశ అధికారులు ఎత్తివేశారు. ఇతర ఆంక్షలను కూడా సడలించారు. మరోవైపు తమ రాజధాని ప్యాంగ్యాంగ్ ఉత్తర ప్రాంతంలో కరోనా వ్యాప్తికి దక్షిణ కొరియా అధికారులే కారణమని ఉత్తరకొరియా ఆరోపించింది. అవసరమైతే దక్షిణ కొరియా అధికారులను తుడిచి పెట్టేస్తామని హెచ్చరించిన తర్వాత కరోనా నిబంధనలు సడలిస్తున్నట్లు ప్రకటన వచ్చింది. మన దేశంలో సృష్టించిన ప్రజారోగ్య సంక్షోభం నుంచి బయటపడ్డాం. తక్కువ వ్యవధిలో ప్రాణాంతక వైరస్‌ను నిర్వీర్యం చేసి మన భూభాగాన్ని శుభ్రంగా మార్చుకున్నాం. కాబట్టి వైరస్ పరిమితులు సడలించడం జరిగింది. దేశం మొత్తం అంటువ్యాధి రహిత జోన్‌గా మారనందున, ఫ్రంట్‌లైన్ ప్రాంతాలు, సరిహద్దు నగరాలు, కౌంటీలు మినహా అన్ని ప్రాంతాలలో తప్పనిసరిగా మాస్కు ధరించే దశను ఎత్తివేశారు' అని ప్యాంగ్యాంగ్ అధికారిక కొరియా సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ పేర్కొంది. మేలో తొలి దశ కేసులు నమోదైన కొన్ని నెలల్లోనే ఉత్తర కొరియా ఈ వారం ప్రారంభంలో కరోనాపై విజయం సాధించినట్లు ప్రకటించింది. సరిహద్దు ప్రాంతాలు మినహా సామాజిక దూరం, ఇతర వైరస్ నిరోధక చర్యలను కూడా ఎత్తివేసింది. కానీ శ్వాసకోశ వ్యాధి లక్షణాలతో ఉన్న వ్యక్తులు మాస్కులు ధరించాలని సిఫారసు చేసింది. అలాగే ఉత్తర కొరియన్లు అసాధారణ విషయాల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.

## ఫార్మాసిటిలో ఆజాద్‌కా అమృత్ మహోత్సవాలు



పరవాడ,ఆగష్టు13, ప్రభాతవార్త

దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు అశువులు బాసి స్వా తంత్రం తీసుకువచ్చారని వీరికి నివాళ ర్పిస్తు దేశ75వ స్వాతంత్ర దినోత్స వేడుకలు జరుపుకుంటున్న వేళ ఆజా దీకా అమృత్ మహోత్సవాల్లో పాల్గొనడం ఆనందదాయకమని రక్షిత ఫార్మా గ్రూప్అడ్మిన్ మేనేజర్ ఎం దొరబాబు అన్నారు. శనివారం ఆజాద్‌కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా ఫార్మాసిటీలో ఫార్మా ఉద్యోగులతో కలిసి జాతీయ జెండాలు ద్విచక్ర వాహనాలకు కట్టి ర్యాలి నిర్వహించారు. ఈర్యాలీలో రక్షిత ఫార్మా,ఆజీబ్ ఫార్మా,సాయిబంధనా ఫార్మా ఉద్యోగులు పాల్గొనగా రక్షిత ఫార్మా గ్రూప్అడ్మిన్ మేనేజర్ ఎం దొరబాబు ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో దేశ భక్తి నినాదాలు చేస్తు కొనసాగించారు.

## విద్యార్థుల్లో దేశ భక్తి



పరవాడ,ఆగష్టు13, ప్రభాతవార్త

విద్యార్థుల్లో దేశ భక్తి పెంపొందించడం ద్వారా వారిలో మంచి భావాలు తీసుకువచ్చిన దేశపాత్రునిపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఆర్ సుజాత అన్నారు. శనివారం ఆజాద్‌కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు భారతమాత వేషధారణ చేయించిన వారితో జాతీయ జెండా పట్టుకునివారితో పాటు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి దేశపాత్రునిపాలెం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న వారిని స్మరించుకుంటు భారత దేశ గొప్పదనాన్ని గురించి నినాదాలు చేసారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయులు ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆజాదీ కా అమృత్ మహోత్సవాలు

అగనంపూడి, ఆగష్టు13, ప్రభాతవార్త



ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధులకు నివాళర్పిస్తున్న కార్యక్రమం ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో నిర్వహిస్తు న్నామని వైసిపి నాయకులు పూర్ణ అన్నారు. శనివారం అగనంపూడి లైన్సు క్లబ్ వారి సహకారంతో అగనంపూడి ,పినమడక ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, లైన్సు క్లబ్ ప్రతినిధులతో కలసి వైసిపి నాయకులు పూర్ణ ర్యాలీ నిర్వహించారు.ఈర్యాలీలో స్కూల్ కమిటీ ఛైర్మన్ వెంకటరావు,సాలాపు అచ్చిబాబు,సూకరాజా,లైన్సు క్లబ్ సభ్యులు హనుమంతరావు,మస్తాన్ రెడ్డి, నాగేశ్వరరావు,అప్పారావు, తదితరులుతో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీష్టి వరల్డ్ స్కూల్లో పౌష్టికాహార ప్రదర్శనలు

పెదగంట్యాడ,ఆగష్టు13, ప్రభాతవార్త



ఉక్కునగరం సెక్టర్11లో గల శ్రీష్టి వరల్డుస్కూల్లో పౌష్టికాహార ప్రదర్శనలు ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా పాఠశాల ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ మేఘనా మాట్లాడుతు పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం విలువలు తీసుకోవడం వలన కలిగే ఉపయోగాలపై ప్రత్యేకంగా ఆహార నిపుణులతో కలసి వివరించడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించడం ద్వారా వారిని చదువుల్లో మరింతగా ప్రోత్సహించవచ్చునని అన్నారు. అమృత్ మహోత్సవాల్లో భాగంగా తమ పాఠశాల్లో 15 రోజులుగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పి సుజీతారాజేష్,ప్రిన్సిపాల్ కె శైలజ,వైస్ ప్రిన్సిపాల్ కావ్యా, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రజల ఇంటికే సంక్షేమ పథకాలు-ఎమ్మెల్యే గణేష్

మాకవరపాలెం ఆగష్టు 13ప్రభాతవార్త




ముఖ్యమ ంత్రి జగన్మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రతిసంక్షేమ పథకం అందాలన్నదే ఆయన ధ్యేయమని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. ఈమేరకు శనివారం మండలంలోని బూరుగుపాలెంలో ఎంపిపి రుత్తల సత్యనారాయణతో కలిసి గడప,గడపకు ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గణేష్ బూరుగుపాలెంలో ప్రతీ ఇంటికి తిరిగిన ఎమ్మెల్యేకు మహిళలు హారతులు పడుతూ స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బూరుగుపాలెం గ్రామానికి చెందిన రుత్తల సత్యనారాయణ ఎ ంపిపిగా గెలుపొందడం మండలంతో పాటు బూరుగుపాలెం ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదపడు తుందన్నారు.ఈసందర్భంగా బూరుగుపాలెంలో క్షుద్రభూమిని(స్మశానం) అభివృద్ధిచేసి చుట్టూర రక్షణగోడ నిర్మాణానికి రూ,10లక్షలు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరికి పలు పథకాలు పారదర్శకంగా అందడం వలన ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని గణేష్ తెలిపారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల సిఫార్సుతోనే పథకాలు వచ్చేవని జగన్మోహన్‌రెడ్డి పాలనలో వాలంటీర్ మీఇంటికి వచ్చిన అర్హులైనవారి నుండి గుర్తింపు కార్డులు తీసుకొని నేరుగా పథకాలు మంజూరుకు సహరిస్తున్న విషయం ప్రజలు గుర్తిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వైస్సార్‌సిపి అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు వైసిపి యూత్ అధ్యక్షులు పిల్లా శ్రీను బూరుగుపాలెం వైసిపి నాయకులు బీపిరెడ్డి గోవింద వైసిపి నాయకులు పెట్ల బద్రాచలం వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు ప్రజలు హాజరయ్యారు.

## ఎగరాలి జాతీయజెండా.. ప్రతిఇంటా మువ్వన్నెల జెండా

### మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

కొయ్యూరు, ఆగష్టు13, ప్రభాతవార్త



ఎగరాలి ఎగరాలి జాతీయజెండా, ప్రతిఇంట ఎగరాలి మువ్వన్నెల జెండా'అన్న నినాదంతో శనివారం మండలకేంద్రం మార్మోగి పోయింది. ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు నేతృత్వంలో కొయ్యూరు,మంప పోలీసు స్టేషన్ల సిబ్బంది, అలాగే ఎపిఎస్పీ ఆర్‌ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలకేంద్రంలో స్థానికుల విద్యార్థులతో కలిసి భారీర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు మాట్లాడుతూ ప్రతీఒక్కరూ జాతీయతా భావాన్ని, దేశభక్తిని అలవర్చు కోవాలన్నారు. దేశభద్రతల్లో జాతీయతాభావం పెంపొంది చడబడినప్పుడు యాదృచ్ఛికంగా దేశంలో అల్లర్లు, అరాచకాలు తగ్గు ముఖం పడతాయని అభిప్రాయపడ్డారు. ఈ ఆగష్టు 15 స్వాతంత్ర్య దినం సందర్భంగా ప్రతీఇంట్లో జాతీయజెండాను విధిగా ఎగురవేయాలని సిఐ సూచించారు. ప్రతీఒక్కరూ దేశనాయకులు, స్వాతంత్ర్య సమరయోధుల జీవితాధలను తెలుసుకుని, వాటిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో పలువురు పోలీసుసిబ్బంది, స్థానికప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా ఉద్యమంలో భాగం అవ్వండి

### టిడిపి సీనియర్ నాయకుడు సివేరి అబ్రహం

అరకులోయ ఆగస్టు 13 ప్రభాతవార్త



రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు, తెలుగుదేశం పార్టీ సీని యర్ నాయకుడు సివేరి అబ్రహం శనివారం తన స్వగృహం వద్ద అరకు లోయ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగం కావాలన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి కావస్తున్న నేపథ్యంలో ప్రతి భారతీయుని మదిలో స్వాతంత్రోద్యమ స్ఫూర్తి ఉప్పొంగేలా ఈనెల 15వ తేదీ వరకు జరిగే హర్ ఘర్ తిరం గా ఉద్యమంలో పాల్గొనాలని అన్నారు. ప్రతి ఇంటి ముందు, దుకాణం ముందు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు ముందు మువ్వన్నెల ఎగురవేయాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండా అనేది భారత దేశంలో జన్మించిన ప్రతి ఒక్కరిది అని, ఇది ఒక కులానికో మతానికో, వర్గానికో, ప్రాంతానికో, ఒక పార్టీకో చెందింది కాదని, ఇది మన అందరిదీ అని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## 75వ స్వాతంత్ర్య దినోత్సవం విజయవంతం చేయండి

అరకులోయ, ఆగస్టు 13 ప్రభాతవార్త



భారత రాజ్యాంగాన్ని పరి రక్షిం చాలని, లౌకికవాదన్నీ, ప్రజాస్వా మ్యన్నీ కాపాడాలని, మతతత్వ నిరంకుశత్వంపై పోరాడాలని ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో శనివారం అరకులోయలోని స్వాతంత్ర్య సమరయోధులు కి.శే. మర్రికామ య్య విగ్రహాన్ని పూలదండలు వేసి ప్రధాన రహదారి మీదుగా యండపల్లి వలస రైల్వే స్టేషన్ వరకు బైక్ ర్యాలీ జరిగింది. ఈ సం దర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఆదివాసి ప్రాంతంలో స్వతంత్ర ఫలాలు అందలేదని, గిరిజన ప్రాంతంలో మౌలిక సమస్య పరిష్కారం జరగలేదని, గిరిజన హక్కులు, చట్టలు అమలు జరగడం లేదని, రాజ్యాం గంలో కల్పించబడిన హక్కులు చట్టాలు నిర్వీర్యం చేస్తూ కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు జాతీయ సంపద కట్టబెట్టాలని అటవీ చట్టాలు సవారిస్తూ ఆదివాసులకు అడవి మీద హక్కు లేకుండా చేస్తుందన్నారు. ఇటువంటి అభివృద్ధి నిరోధికమైన చర్యలను అడ్డుకట్ట వేస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని అన్నారు. సీఐటీయూ మండల కార్యదర్శి పి.బాలదేవ్, గిరిజన సంఘం మండలకార్యదర్శి పి.రామన్న, గిరిజన సంఘం ఉపాధ్యక్షుడు కె.రామారావు వెయిటింగ్ సంఘ నాయకులు కొండలరావు, సురేష్, కె.శ్రీను, గోపి పాల్గొన్నారు.

## మరోమారు మానవత్వం చాటుకున్న సీఐ అశోక్ కుమార్

### సహాయానికి శతకోటి దండాలు అంటున్న వికలాంగుడు

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 13 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో గాలికొండ పంచాయతీ పనసలబంధ గ్రామానికి చెందిన పాంగి రమేష్ అనే యువకుడికి గాలికొండ సమీపంలో గత 3 సంవత్సరాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదవశాత్తు ఒక కాలును పూర్తిగా కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సహాయపడే వారు లేక ఏమి చేయాలో దిక్కు తోచక కర్ర సహాయంతో అతికష్టం మీద తిరిగేవాడు. సదరు వ్యక్తి ఇటీవల సప్పర్ల సంతలో ఒక కర్రతో నడుస్తూ ఉండటం గమనించిన జీకేవీధి సర్కి ల్ ఇన్‌స్పెక్టర్ జరిగిన పూర్తి విషయాన్ని అడిగి తెలుసుకొని ఆ యువకుడికి సహాయం చేయాలనే మానవతా దృక్ప థంతో ఆ విషయాన్ని నేను సైతం ఫౌండేషన్ చైర్మన్ ఎంపీ గొడ్డేటి మాధవి భర్త గారైన కుశిరెడ్డి శివ ప్రసాద్‌ని సంప్ర దించి వారి ద్వారా ఒక ట్రైసైకిల్ తెప్పించి సదరు వ్యక్తికి జీకేవీధి పోలీస్ స్టేషన్ నందు పిలిపించి నేడు అతనికి అందజేసి తన గ్రామం వరకు ప్రత్యేక ఆటోలో పంపించడం జరిగింది. నా బాధను చూసి నాకు ఈ విధంగా సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని సీఐ అశోక్ కుమార్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ భావోద్వేగానికి గురి అయ్యాడు. ఎక్కడ సమస్య ఉన్నా వెంటనే స్పందించి మానవత్వం చాటుకుంటున్న సిఐ అశోక్ కుమార్‌ని మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది వాసు, క్రాంతి కిరణ్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాలకు వెళ్లి వైద్యం చేస్తున్న డాక్టర్

గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) ఆగస్టు 13 ప్రభాతవార్త




మండలంలో రాఘవేంద్ర నగర్ సిహెచ్‌సి లో వైద్య అధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ బివి మహేష్ మారుమూల గ్రామా లు సైతం లెక్కచేయకుండా వైద్య శిబి రాలను ఏర్పాటు చేస్తున్నారు. శనివారం నాడు మారుమూల గ్రామాలైనా పనసపల్లి, బందపాలెం గారమాలలో ఆర్‌వి నగర్ పిహెచ్‌సి వైద్యాధికారి బివి మహేష్ ఆధ్వ ర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడపగడప కువెళ్లి వైద్య సేవలు అందించారు. ఈ మేరకు వైద్యాధికారి మాట్లాడుతూ ఎడాతేరిపి లేకుండ కురుస్తున్న వర్షాల కారణంగా జ్వరాలు వచ్చే అవ కాశం ఉందని అన్నారు. అనంతరం డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డయోరియా మొదలగు వ్యాధు లపట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఇంటి పరిసరాల శుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని చెప్పారు. కోవిడ్ బూస్టర్ డోస్ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని అం దరూ కోవిడ్ బూస్టర్ డోస్ తప్పని సరిగ్గా వేసుకోవాలని చెప్పారు. ఈ మెడికల్ క్యాంప్‌లో 56మందికి కోవిడ్ వాక్సిన్ వేయడం జరిగింది. శివ హెచ్‌ఎమ్ మంగలక్ష్మి ఏఎన్ఎం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాట యోధుల గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి

చింతపల్లి(నర్సీపట్నం) ఆగస్టు 13 ప్రభాతవార్త



మన్యం హితూరిలో పాల్గొని అసు వులు బాసిన స్వాతంత్ర్య పోరాట యోధుల గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం అల్లూరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోనంగి చిన్నయ్య పడాల్ డిమాండ్ చేశారు. శని వారం మండలంలోని గొంది పాక లు పంచాయితీ, గ్రామంలో అల్లూ రి సీతారామరాజు ముఖ్య అనుచరుల్లో ఒకడైన బోనంగి పండు పడాల్ 132వ జయంతిని కుటుంబ సభ్యులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ జెండాలు పట్టుకొని నివాళులర్పిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన్యం పితూరికి 186 గిరిజన గ్రాముల నుంచి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు జరిగిందన్నారు. 276 మంది ఒకటవ సెక్షన్ కింద అరెస్టయ్యారని, ఇందులో యావజ్జీవ శిక్ష, ఉరిశిక్ష కూడా పడ్డాయని ఆయన గుర్తు చేశారు. ఇంతటి పోరాట త్యాగాలను ప్రభు త్వాలు గుర్తించకపోవడం దురదృష్టకరమన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వారి విగ్రహాలు గిరి జన గ్రామాలలో ఈ తరానికి గుర్తుండిపోయేలాగా ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. స్వాతంత్ర సమర యోధుల కుటుంబాలన్నిటికీ వారసత్వపు పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మన్యం పితూరి జరిగి 100 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా పోరాట నాయకుల శత జయంతి ఉత్స వాల్లో భాగంగా ఆగస్టు 22న, చింతపల్లిలో రాష్ట్ర సదస్సు నిర్వహించి వారి యొక్క పోరాట త్యాగాలను స్మరించుకుంటూ భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో స్వాతంత్ర్య సమర యోధుడు బోనంగి పండు పడాల్ మనుమలు జనకాని రామారావు, జనకాని కనకారావు, వారి కుటుంబ సభ్యులు, గిరిజన సంఘ మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి, ఉపాధ్యాయుడు బౌడు గంగాధర్ పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యుదీపాల వెలుగులో దేదీప్యమానంగా వెలుగుతున్న విశాఖ ఉక్కు కర్మాగారం ప్రధాన అడ్మినిస్ట్రేషన్ భవనం

## 1500 మీటర్ల జాతీయ పతాక ప్రదర్శన

నర్సీపట్నం, ఆగస్టు 13 ప్రభాతవార్త




ఆజాద్ కా అమృత్ మహోత్సవం సందర్భంగా పురస్క రించుకొని దేశ సమున్నత కీర్తిని సమైక్యతను చాటుతూ నర్సీ పట్నంలో 1500 మీటర్ల జాతీయ పతాక ప్రదర్శనతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే శంకర్ గణేష్ పిలుపుతో వేలాదిమంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. సిపిఎం కాంపౌండ్ నుండి పెదపూడి వరకు కొనసాగింది. స్వాతం త్ర సమర యోధుల వేషధారణతో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్కేటింగ్ కీరాకారులు జాతీయ జెండాను పట్టుకొని రివ్వున ఎగురుతూ చేసిన విన్యాసాలు జాతీయ పతాక ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ర్యాలీలో ఎమ్మె ల్యేతో పాటు ఆర్డీవో భవాని శంకర్ పాల్గొన్నారు. ర్యాలీని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ర్యాలీ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. జాతీయ సమైక్యతను చాటి చెప్పేందుకే ఈ ర్యాలీని నిర్వహించమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న ఆజాద్‌కా మహోత్సవాల్లో భాగంగా ఈ ర్యాలీని నిర్వహించామన్నారు. ఆర్డీవో భవాని శంకర్ మాట్లా డుతూ జాతీయ జెండా నిబంధనలను పాటిస్తూ ఈ మూడు రోజులపాటు ప్రతి ఇంటిపై మువ న్నెల జెండా ఎగరవేయాలని ఆయన సూచించారు. స్వాతంత్ర సమరయోధుల అడుగుజాడల్లో ప్రయాణిస్తూ భావి భారత పౌరులు ఉన్నత శిఖరాలకు అధిరోహించి దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి మున్సిపల్ కమిషనర్ కనకారావు 4 మండలాల ఎంపీడీవోలు నాలుగు మండలాల తహశీల్దార్లు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతు ఇంట్లో చోరీ



నక్కపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త

మండలం నీలంపేటని ఓ రైతు ఇంట్లో చోరీ జరిగింది. బాధితుడు సింగంపల్లి గణేష్ తెలిపిన వివరాలు ఉన్నాయి. వారం రోజుల క్రితం చీటి పాట పాడగా వచ్చిన రూ.9 లక్షల 70వేలను మేడపై ఇంట్లో సూట్‌కేసు లో భద్రపరిచాడు. కుటుంబం నాలుగు రోజుల నుంచి ఇంటిఇల్లపాది పొలం పనుల కు వెళ్తున్నారు. శనివారం పొలం పనులు ముగించుకుని ఇంటికి వచ్చి డబ్బులు అవ సరమొచ్చి బాధితుడు మేడపైకి వెళ్లాడు. వెళ్లేసరికి ఇంటిడోర్ తాళాలు విరగొట్టి ఉన్నాయి. ఆత్రుతగా ఇంట్లోకి వెళ్లి చూసేసరికి సూట్‌కేసు, బ్యాగ్ చెల్లాచెదురుగా ఉన్నాయి. కుటుంబ సభ్యులు లబోదిబో మన్నారు. బాధితులు గణేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఏఎస్పీ విజయ్ మణికంఠ చందోలు స్వయంగా చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను రప్పించి నమూనాలను సేకరించారు. సంఘటనపై పూర్తిస్థాయి విచారణ చేయాలని సిఐ శ్రీనివాస్, ఎస్సై రామారావును ఏఎస్పీ ఆదేశించారు.

## దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శాంతి, తల్లి రాజేశ్వరిపై ఎఫ్ఐఆర్

ఆరిలోవ , ఆగస్టు 13 ప్రభాతవార్త

ఈ ఏడాది జూలై 24న సాగర్‌నగర్ సమీపంలోని సాయి వింటేజ్లో జరిగిన గొడవల నేపథ్యంలో దేవ దాయ శాఖ సహాయ కమిషనర్ శాంతి కళింగిరి ఆమె తల్లి రాజేశ్వర్‌పై ఆరిలోవ పోలీస్ స్టేషన్లో ఎఫ్.ఐ. ఆర్ నమోదయింది. ఐపీసీ 34,323,448,509 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈనెల 8న ఎఫ్ఐ ఆర్‌ను నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. సాగర్‌నగర్ లోని సాయి వింటేజ్ ఫ్లాట్ నెంబర్ 202లో శాంతి ఆమె తల్లి కుటుంబంతో పాటు నివాసముంటున్నారు. వారు మొక్కలు పెంచడంతో ఆ మొక్కలకు పోస్తున నీరు ఉన్న వారి దిగువున నివసిస్తున్న అశోక్, మీనాలకు చెందిన కారు, శిల్ప పడుతోంది దీనిపై అపార్ట్మెంట్ ఏసీపై పడుతోంది. దీంతో రెండు కుటుంబాల మధ్య జరిగిన మాటల వివాదం నేపథ్యంలో శాంతి, మీనాపై చేయి చేసుకున్నారు. దీంతో వారు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయగా పోలీసులు సమగ్ర విచారణ జరిపి శాంతి, ఆమె తల్లి రాజేశ్వరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. శాంతి ప్రస్తుతం విజయవాడలో సహాయ కమీషనర్‌గా పనిచేస్తున్నారు. ఈ కేసు మరెన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి.

## గుట్కా ప్యాకెట్లపై కొరవడిన అధికారుల నియంత్రణ

యలమంచిలి, ఆగస్టు 13 ప్రభాతవార్త

ఖైని గుట్కా ప్యాకెట్లపై అధికారులు నియంత్రణ కొరవడింది. పట్టణంలో ఎక్కడ చూసినా ఖైని గుట్కా ప్యాకెట్లు అమ్ముతున్నా పోటీసులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. యువత ముఖ్యంగా చదువుకునే విద్యార్థులకు వీటికి అలవాటు పడి వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని గత కొద్దికాలంగా యలమంచిలిలో ఖైని గుట్కా ప్యాకెట్లను పూర్తిగా లేకుండా చేస్తామని చెప్తున్న అధి కారులు ఏ విధమైనటువంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. దీంతో చిన్న చిన్న కిళ్లీబడ్డల దగ్గర్నుంచి పెద్ద షాపుల వరకు పిచ్చలవిడిగా ఈ గుట్కా ఖైని ప్యాకెట్ల అమ్మకాలు జోరందు కున్నాయని అసలు పట్టణంలో పోలీసు అధికారులు ఉన్నారా లేదా అనే అనుమానం కలుగుతుంది. పట్టణంలో పోలీస్ అధికారులు ఎప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్, ఫైన్ల మీద ఉన్న దృష్టి ఖైని గుట్కా అమ్మ కాలపై లేదని ఒక ప్రక్క ఖైని గుట్కా ప్యాకెట్లు ఎక్కడ అమ్మిన తక్షణం వారి మీద చర్యలు చేపడతా మని పోలీసు ఉన్నతాధికారులు మాటలు మాత్రమే చెబుతున్నారు కానీ పట్టణంలో అది అక్కడ సాధ్య పడటం లేదని ఇప్పటికైనా పోలీసు అధికారులు తమ దృష్టిపై పెట్టి అమ్ముతున్న వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తారని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. ముఖ్యంగా యువత ఎక్కువగా ఈఖైని గుట్కా వాటి మీద దృష్టి పెడుతున్నారు దీని వలన వాళ్ళ ఆరోగ్యంతో పాటు వారి మీద ఎన్నో ఆశలు పెట్టుకుని పెంచుతున్న తల్లిదండ్రులకు నిరాశే మిగులుతుంది. పట్టణంలోని పోలీస్ సిబ్బంది దీని మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు కోరుకుంటున్నారు.

## కొందరు అధికారులకు కాసుల వర్షం కురిపిస్తు ఇసుక

యలమంచిలి, ఆగస్టు 13 ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధి లో ఇసుక మాఫియా దందా ఎక్కు వగా జరుగుతోంది. పట్టణంలో కొందరు ఇసుక అక్రమంగా నిలవ చేసి యధేచ్ఛగా అమ్ముతున్నా అధికారులు ఎవరూ పట్టించుకోవ డం లేదన్న ఆరోపణలు వినిపిస్తు న్నాయి. అంతే కాకుండా వీరికి కొందరు రాజకీయ నాయకులు అండదండలు ఉండడంతో ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిపోతోందని స్థాని కంగా చర్చించుకుంటున్నారు. కనీ సం పట్టణంలో పగలు రాత్రి అని తేడా లేకుండా ఇసుక సరఫరా జరుగుతుందని వీరికి యలమంచిలి అతి దగ్గర నుండే పెద్దపెద్ద వాహనాల్లో ఇసుక తీసుకొచ్చి ఇస్తున్నారని కనీసం అధికారులు వీరి మీద చర్యలు చేపట్టడం లేదని పట్టణంలో ముఖ్యంగా ఈ మధ్యకాలంలో గృహ నిర్మాణాలు అధికంగా నిర్మిస్తున్నందున ఇసుక కోసం వీరిని సంప్రదిస్తున్నారని ప్రభుత్వం ఒక ప్రక్కన ఇసుక సప్లై చేస్తున్న వీరికి మాత్రం అదేమీ పట్టడం లేదని కొందరు నాయకులు అండదండలు ఉండడం వల్లే వీరి ఆటలు సాగుతున్నాయని స్థానికులు అంటున్నారు. గృహ నిర్మాణాలు బాగా డబ్బున్న వాళ్ళే నిర్మించుకుం టున్నందున ఇసుక మాఫియాకి అంతం ఉండదా అని కొందరు వాపోతున్నారు. పట్టణంలో ప్రధానంగా కొంతమంది తమ కన్ను సన్నుల్లో ఈ వ్యవహారం నడుస్తుందని తెర వెనుక ఇంత జరుగుతున్న కనీసం అధికారులు ఎవరూ చర్యలు తీసుకోకపోవడం పలు సందేహాలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు, పోలీస్ శాఖ వీరిపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు. ప్రధా నంగా యలమంచిలి దగ్గరలో అచ్చుతాపురంలో ప్రభుత్వ ఇసుక రాంప్ ఉంది అక్కడ నుండి ఎవరికైనా గృహ నిర్మాణ దారులు ఇసుక కావాలంటే కొనుగోలు చేసుకోవచ్చు కానీ అలా జరగడం లేదని యల మంచిలి పట్టణంలో గృహ నిర్మాణం చేయాలంటేఈ ఇసుక మాఫియాదారుల మీద ఆధారపడు తున్నాయని ప్రభుత్వ అధికారులు, పోలీస్ శాఖ వీరిపై దృష్టి సారించాలని పలువురు కోరుకుంటున్నారు.

## ప్రమాదవశాత్తు కాలు జారి వ్యక్తి మృతి



పాడేరు, ఆగస్టు 13 ప్రభాతవార్త

పాడేరు డివిజన్‌లో పాడేరు, జి,మాడుగుల మండలంలో పంచా యితీరాజ్ ఇంజనీరింగ్ ప్రాజెక్టులో ఎ.నవీన్ సాయికృష్ణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా గత 5 సం.ల నుంచి పనిచేస్తున్నాయి. ఇదిలా ఉండగా శుక్రవారం సాయంత్రం అచ్యుతాపురం మండలం ధారభోగాపురం గ్రామంలో ప్రమాదవశాత్తు కాలు జారి చెరువులో పడిపోవడంతో అకాల మరణం చెందారు. దీంతో పాడేరు డివిజన్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. జి.మాడుగుల, పాడేరు మండలంలో అనేక మారుమూల ప్రాం తంల్లో రహదారులు, బ్రిడ్జిలు, పీఐయు ద్వారా నిర్మాణాలు చేపట్ట డం జరిగిందని ఆయన ఏజెన్సీ ఆదివాసీ ప్రాంతానికి చేసిన సేవలు మరువలేనివని జి.మాడుగుల మండలంలో మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కృషి చేశారని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరా లని వారి యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.





నగరంలోని సీతమ్మధారలో లాన్సమ్ ఆక్సిజన్ టవర్స్‌లో అనకాపల్లి జిల్లా, కె.కోటపాడు మండలం లంకవానిపాలెం గ్రామ సర్పంచ్ వేచలపు దొరబాబు నూతన గృహ ప్రవేశ శుభ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా బూడి ముత్యాలనాయుడ్ని, దొరబాబు శాలువతో కప్పి సత్కరించారు. (ప్రభాతవార్త-విశాఖపట్నం)





# సాగర తీరంలో రంగు మారిన ఇసుక భయాందోళనలో ప్రజలు

**ఆందోళన వద్దు.. వాతావరణంలో సంభవించే మార్పులే కారణం.. -ఏయూ భూ విజ్ఞానశాస్త్ర విభాగం నిపుణులు**

ప్రభాతవార్త, విశాఖపట్నం

విశాఖపట్నం అనగానే గుర్తొచ్చేది సాగరతీరం. అందునా ఆర్‌కె బీచ్. నగరానికి వచ్చే పర్యాటకులు సముద్ర అందాలను ఆస్వాదించాలంటే ఆర్‌కె బీచ్‌కు తప్పనిసరిగా వస్తారు. నగరానికి వచ్చే పర్యాటకులను ఆకర్షించే మొట్టమొదటి బీచ్ ఆర్‌కె బీచ్. ఎప్పుడూ జనసందోహంతో కోలాహలంగా ఉండే. ఈ ఆర్‌కె బీచ్‌లో ఇసుక బంగారు వర్ణంలో మెరిసిపోతూ ఉండేది. తాజాగా ఆర్‌కె బీచ్‌లోని ఇసుక నల్లగా మారిపోయింది.

**విశాఖ నగర వాసుల ఆందోళన..**

విశాఖ సాగర తీరం బీచ్‌లోని ఇసుక రంగు మారింది. నగర పరిధిలోని సుమారు 35 కిలోమీటర్ల సాగర తీరంలో బంగారు రంగులో మెరిసిపోయే ఇసుక ఇప్పుడు మసిబొగ్గు రంగులో నల్లగా కనిపిస్తోంది. కోస్టల్ బ్యాటరీ నుంచి వుడా పార్క్ మధ్య సముద్ర తీరం నల్లగా మారడంతో విశాఖ వాసులు ఏం జరుగుతుందో అన్న ఆందోళనలో ఉన్నారు. ఇసుక నల్లగా మారడాన్ని చూసి సందర్శకులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. సముద్రంలో ఏంజరిగింతో, ఇసుక ఎందుకు నల్లగా మారిందో అర్థం కాక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక సముద్ర తీరం వైపు వెళ్ళడానికి భయపడుతున్నారు. తాము ఇసుక నల్లగా మారడాన్ని ఇప్పటివరకూ చూడలేదని, ఇదేమైనా ప్రమాదానికి సంకేతమా అని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నల్లటి ఇసుక సముద్ర తీరానికి కొట్టుకు రావడం వెనుక సముద్రగర్భంలో ఏదైనా అసాధారణ ఘటన సంభవించిందా అన్న అనుమానాలు సైతం ఉన్నాయి.

**ఇసుక నల్లగా మారటంపై ఆంధ్రా యూనివర్సిటీ భూ విజ్ఞాన శాస్త్ర విభాగం క్లారిటీ ...**

సాధారణంగా విశాఖ ఆర్‌కె బీచ్‌లోని ఇసుక నల్లగా మారే స్పాట్‌లు చాలానే ఉన్నాయని ఆంధ్రా యూనివర్సిటీ భూ విజ్ఞాన శాస్త్ర విభాగం తెలుపుతోంది. సీజన్ మారినప్పుడు సముద్రంలో బలమైన అలజడి చోటుచేసుకునే నేపథ్యంలో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయని చెబుతున్నారు. ఆందోళన కలిగించే స్థాయిలో నల్లటి ఇసుక సముద్ర తీరానికి కొట్టుకురావడం వెనుక కారణాలను ఆంధ్రయూనివర్సిటీ భూ విజ్ఞాన శాస్త్ర విభాగం విశ్లేషించింది. సముద్ర వాతావరణాల్లో సంభవించే మార్పులు, అలల ఉధృతి కారణంగా ఇలా నల్లటి ఇసుక మేటలు వేసే పరిస్థితి ఉంటుందని పేర్కొంది. ఇసుక నల్లగా మారటంపై వెనుక రీజన్ ఇదే అని యూనివర్సిటీ భూ విజ్ఞాన శాస్త్ర వేత్తలు చెప్తున్నారు. ముఖ్యంగా జూలై నుంచి అక్టోబర్ నెలల మధ్య కాలంలో అలల ఉధృతి ఎక్కువగా ఉండడం వలల ఇలాంటి పరిణామాలు సంభవిస్తాయని చెబుతున్నారు. తీరం వద్ద లోతు ఎక్కువగా ఉన్నచోట్ల సముద్రం కోతకు గురవుతుందని, ఇక డ్రెడ్జింగ్ వల్ల కూడా సముద్ర తీరం కోతకు గురువుతుందని ఇలా కోతకు గురయ్యే సమయంలో స్పెసిఫిక్ గ్రాఫిటీ ఎక్కువగా ఉన్న ఇసుక ఎక్కడైతే డిపాజిట్ అవుతుందో అక్కడ ఇసుక నల్లగా కనిపిస్తుందని చెప్తున్నారు. తీరాల్లో అత్యంత సహజంగా జరిగే ప్రక్రియ.. ఆందోళన అవసరం లేదు...ఇది మిగతా11లో

# జాతీయతా భావాన్ని పెంపొందించాలి

**అనకాపల్లిలో ఘనంగా నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

**ర్యాలీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్**





విశాఖపట్నం, ఆగస్టు 13, ప్రభాతవార్త

నూతనంగా ఏర్పడిన అనకాపల్లి జిల్లా ఎన్టీఆర్ గ్రౌండ్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర భారీ పరిశ్రమలు, మౌళిక సదుపాయాల కల్పన, ఐటీ శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వెల్లడించారు. ఆజాద్ కా అమృత మహోత్సవంలో భాగంగా శనివారం అనకాపల్లిలోని రింగు రోడ్డు నుంచి నెహ్రూచౌక్ జంక్షన్ వరకూ భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని, వ్యాపార సంస్థల్లో, దేవాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి మిగతా11లో

# ఏపీలో మళ్ళీ వైఎస్సార్‌సీపీదే హవా

**దేశంలో మోస్ట్ పాపులర్ సీఎంలలో 5వ స్థానంలో ఏపీ సీఎం జగన్ ట్విట్టర్ వేదికగా ఎంపీ విజయసాయిరెడ్డి**



ప్రభాతవార్త, విశాఖపట్నం

ఆంధ్రప్రదేశ్‌లో మళ్ళీ వైయస్సార్‌సీపీదే హవాఅని నేషనల్ సర్వేలు నిగ్గుతేల్చాయని రాజ్య సభ సభ్యులు, వైయస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా శనివారం ఆయన పలు అంశాలను వెల్లడించారు. ఇండియాటుడే మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే వెల్లడించిన వివరాల ప్రకారం దేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన ముఖ్యమంత్రుల్లో ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్మోహన్‌రెడ్డి 5వ స్థానంలో ఉన ఆనరు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఏపీలో 25 పార్లమెంట్ స్థానాలకు వైయస్సార్‌సీపీ 18, మిగిలినవి తేదేపాకు వస్తాయని సర్వే వెల్లడించింది. రాష్ట్ర ప్రజల నంబర్ వన్ ఛాయిస్ ఎప్పటికీ జగన్మోహన్‌రెడ్డి మాత్రమే. సంక్షేమ పాలనతో ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైయస్సార్‌సీపీ మరో మారు ప్రభంజనం సృష్టిస్తుందని అన్నారు. వైయస్సార్‌సీపీ విజయం నల్లేరు మీద నడకేనని అన్నారు.

**రవాణా రంగంలో వృద్ధి..**

కోవిడ్ మహమ్మారి కారణంగా కుంటుపడిన రాష్ట్ర రవాణా రంగం ఈ ఆర్థిక సంవత్సరం మెదటి త్రైమాసికంలో గణనీయమైన వృద్ధి నమోదు చేసిందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. 58శాతం వృద్ధి నమోదుతో మెరుగైన ఫలితాలు సాధించిందని అన్నారు.

**చంద్రబాబు పాలనలో లోకేష్ ఒక్కడికే ఉద్యోగం..**

ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన చంద్రబాబు తన ఐదేళ్ళ పాలనలో ఆయన కుమారుడు లోకేష్ ఒక్కడికే ఉద్యోగం ఇచ్చాడని ఎద్దేవా చేశారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానంలో మొత్తం మిగతా11లో

**గడప గడపకూ 'దేవన్‌రెడ్డి'**

# పట్టుపెంచుకున్న 'తిప్పల' కుటుంబం!

**'పల్లా'కు దీటైనా వారు... ఆ కుటుంబీకులే!**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

రానున్న ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం నుంచి ఎవరు గెలిచే అవకాశముంది? టీడీపీ నుంచి పల్లా శ్రీనివాసరావు బరిలో దిగితే పోటీ ఎలా వుంటోంది? పల్లా బరిలోకి దిగితే... వైఎస్సార్‌సీపీ నుంచి తిప్పల నాగిరెడ్డి కుటుంబకులు అయితే గెలిచే అవకాశముందా? అంటే అవుననే అంటున్నారు గాజువాక వాసులు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కుటుంబం... ఆ నియోజకవర్గంలో పట్టు మరింత పెంచుకున్నట్టు తెలుస్తోంది. ప్రజలతో మమేకమవడంతో పాటు... వారి కష్టాసుఖాల్లో పాలు పంచుకుంటున్నారు తిప్పల నాగిరెడ్డితో పాటు తిప్పల దేవన్‌రెడ్డి, తిప్పల వంశీరెడ్డి కూడా. గాజువాక వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జిగా వున్న తిప్పల దేవన్‌రెడ్డి 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో మరింత జోరు పెంచారు. ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా వివరిస్తూ... ఆయా ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఏ వార్డుకు వెళ్లినా... దేవన్‌రెడ్డికి బ్రహ్మరథం పడుతున్నారు. పార్టీలకతీతంగానే మిగతా11లో






పలు ప్రాంతాల్లో రోడ్లు గుంతలు గుంతలుగా వుండడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో గుర్తించిన గుంతలను జీవీఎంసీ యంత్రాంగం పూడ్చినప్పటికీ, మరికొన్ని చోట్ల పలు గుంతలు యాధావిధిగానే వున్నాయి. అయితే... నగరానికి చెందిన సుబ్బారావు అనే వ్యక్తి ఈ నెల 4వ తేదీన బైకుపై రైల్వేస్టేషన్‌కు వెళ్తూ రోడ్డు మధ్యలో ఉన్న గుంత వల్ల కిందపడి, తలకు గాయమైంది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. ఇటీవల మరో యువకుడు ఈ గుంత వల్ల గాయపడ్డాడు. ఈ విషయం తెలిసిన సుబ్బారావు అల్లుడు రమణ తమ కుటుంబానికి కలిగిన నష్టం మరొకరికి రాకూడదని... తన సొంతఖర్చుతో... సిమెంట్, ఇసుక, కంకర తెచ్చి ప్రమాదానికి కారణమైన గుంతను స్వయంగా పూడ్చాడు.

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

# సిటీ ఏఆర్ మైదానంలో సెర్మోనియల్ పెరేడ్ ప్రాక్టీస్



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అర్మ్‌డ్ రిజర్వ్ మైదానంలో శనివారం సిబ్బంది సెర్మోనియల్ పెరేడ్ ప్రాక్టీస్ చేశారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ సెర్మోనియల్ పెరేడ్ ప్రాక్టీస్‌ను పరిశీలించి మిగతా11లో

# ఉత్తర నియోజకవర్గంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలు



అల్లిపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ హార్ ఘర్ తిరంగా 75 సంవత్సరాల స్వాతంత్ర సంబరాల్లో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కె కె రాజుతో పాటు విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముందుగా ఎన్‌హెచ్ -16 ఆర్ అండ్ బి జంక్షన్ మారిట్ హోటల్ నుంచి జాతీయ జెండాతో భారీ బైక్ ర్యాలీ అక్కయ్యపాలెం వరకు నిర్వహించారు. అనంతరం అక్కయ్యపాలెం జాతీయ రహదారి కూడలి వద్ద ముప్వేన్నుల జాతీయ జెండాను ప్రదర్శిస్తు గురుద్వారా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కె కెరాజు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కులమత, ప్రాంతీయ మిగతా11లో

# భవిష్యత్తు తరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించాలి

**బీచ్‌రోడ్డులో 'ప్లాస్టిక్ రహిత ఎగ్జిబిషన్' ప్రారంభోత్సవంలో వక్తలు వెల్లడి**

విశాఖపట్నం, ఆగస్టు 13, ప్రభాతవార్త

భవిష్యత్‌లో మానవాళికి మంచి వాతావరణంతో కలిసిన సమాజం అందించాలంటే నేటి నుంచి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. శనివారం బీచ్‌రోడ్డులో స్థానిక విశ్వప్రియ పంక్షన్ హాల్లో జీవీఎంసీ, విసీసీఐ ఉమెన్స్ వింగ్, ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన 'ప్లాస్టిక్ రహిత ఎగ్జిబిషన్'ను మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో ప్లాస్టిక్ నిషేధించాలని, ప్లాస్టిక్ వినియోగంతో భవిష్యత్‌లో జరిగే నష్టాన్ని అరికట్టేందుకు, అదే విధంగా సముద్ర జలచరాలకు కలిగే నష్టాన్ని కూడా దృష్టిలో వుంచుకోవాలన్నారు. వాతావరణ కాలుష్యం లేకుండా ఉండే వస్తువులను వినియోగించాలని, అదే విధంగా భూమిలో కలిసిపోయే వస్తువులను వినియోగిస్తూ... మన తోటివారిని కూడా ప్లాస్టిక్ రహిత వస్తువులు వినియోగించే మిగతా11లో



# వైభవ్ జ్యూయలర్స్ ఆధ్వర్యంలో స్వర్ణకమలం బహూకరణ

అల్లిపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త

వైభవ్ జ్యూయలర్స్ ఎల్లప్పుడూ సాంస్కృతిక, సాంప్రదాయ కళలను ప్రోత్సహిస్తూ వస్తుంది. తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా భారతదేశంలో ప్రసిద్ధ, ప్రాచుర్యం పొందిన వివిధ కళాకారులను విశాఖ మ్యూజిక్ డ్యాన్స్ అకాడమీ (కళాభారతి) వారి నేషనల్ ఎమినెన్స్ అవార్డుల ఫంక్షన్ ద్వారా 2002వ సంవత్సరం గత 20 సంవత్సరాలు నుంచి స్వర్ణకమలం బహూకరణతో సత్కరించి వైభవ్ తమ వంతు సహాకారమును నిరంతరాయంగా కొనసాగిస్తూవస్తోందన్నారు. ఈ సంవత్సరం 13 ఆగస్టు 2022 శనివారం విశాఖ మ్యూజిక్ డ్యాన్స్ అకాడమీలో జరిగిన నేషనల్ ఎమినెన్స్ అవార్డు ఫంక్షన్ 2022లో ప్రఖ్యాత ఒడిస్సీ, క్లాసికల్ నృత్య కళాకారిణి పద్మ విభూషన్, డా.సోనల్ మాన్‌సింగ్‌కి వైభవ్ జ్యూయలర్స్ హోల్ టైం డైరెక్టర్ మిగతా11లో





# ఎందుకంత రహస్యం..!

- గంజాయి సప్లై వ్యవహారంలో సెబ్ కానిస్టేబుల్ పాత్ర
- స్వయంగా గంజాయి స్మగ్లర్లే పోలీసులకు వెల్లడించిన వైనం
- కానిస్టేబుల్‌ను రక్షించడానికి ప్రయత్నాలు..? - దర్యాప్తు అధికారి తీరుపై పలు అనుమానాలు ?

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

గంజాయి సాగు, రవాణా, అమ్మకాలను నిర్మూలించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో విభాగంలో పనిచేసే ఓ ఖాకీ గంజాయి సప్లై చేస్తున్నట్టు సాక్షాత్తు గంజాయి మిగతా11లో

# ఘనంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవం





గాజువాక, ఆగష్టు13, ప్రభాతవార్త.

కేంద్ర ప్రభుత్వం 75వ స్వాతంత్ర దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా ప్రతీ ఇంటిలో ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా భారత డైనమిక్ లిమిటడ్(ఆటోనగర్) ఆధ్వర్యంలో నిర్వాశిత కాలనీ లక్ష్మీపురం కాలనీలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా భారత డైనమిక్ లిమిటడ్ జీఎం ఎస్.వి.కామేశ్వరరావు, ఇండియా ఆంధ్రప్రదేశ్ అవార్డు గ్రహిత పైడి రజని, స్దానిక కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొన్నారు. ముందుగా స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహంకి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవంకి ప్రతి ఇంటి పైన జాతీయ జెండా ఎగరాలని కేంద్ర ప్రభుత్వం దృడ సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని అన్నారు. స్వాతంత్రం, జాతీయ జెండా ప్రాముఖ్యతను విద్యార్దులకు తెలిపారు. కార్యక్రమంలో బి.డి.ఎల్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, స్దానిక నాయకులు బెల్లంకొండ రాజన్‌రాజు, కళ్లేపల్లి శ్రీనివాస్, మాడిశ అప్పలరాజు, వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.

# లోకకళ్యాణార్ధం శ్రీలక్ష్మీకుభేర యాగం :కెవిఎన్‌ఆర్

గాజువాక, ఆగష్టు13, ప్రభాతవార్త.



గాజువాక లంకా మైదానంలో శ్రీలక్ష్మీకుభేర యాగం పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పూజలో బీజెపి గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు, జ్యోతి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ లోకకళ్యాణార్ధం శ్రీమారుతి పీఠం ట్రస్టు ఏపీ సాధు పరిషత్ సంస్ద ప్రతినిధులు శ్రీనివాస్‌రావు భగవాన్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని భక్తులు కేవలం నెయ్యి మాత్రమే తీసుకొని వచ్చి ఎవరైనా పూజలో కూర్చునే విధంగా అన్ని ఏర్పాట్లు చేసారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బాటా శ్రీను దంపతులు, జిలకర్ర భువనేశ్వరి దంపతులు, గూటూరు శంకర్‌రావు, మారెశెట్టి వెంకటరమణ దంపతులు తదితరులు పాల్గొన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

# కోరమండల్ సహకారంతో నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ





గాజువాక, ఆగష్టు13, ప్రభాతవార్త.

జీవీఎంసీ 60వ వార్డు పరిధిలో గల సుమారు 250మంది నిరుపేదలకు కోరమండల్ పరిశ్రమ సహకారంతో శనివారం మహాత్మగాంధీ వాణిజ్య సముదాయం సమీపంలో నిర్వహించిన నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమంలో పశ్చిమనియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని ఆయన చేతుల మీదుగా పేదలకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరమండల్ పరిశ్రమ చేపడుతున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాంతంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రతీ పేదవాని ఇంట్లో వెలుగులు నింపాలని కోరారు. వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ పీవీ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండపు నాగేశ్వరరావు, లక్ష్మణ్‌రావు, కొణతాల సుధ, పుర్రె పూర్ణశ్రీ, జిల్లా వైసీపీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ తదితరులుతో పాటూ కోరమండల్ అధికారులు వేణు, వెంకటరమణ పాల్గొన్నారు.

# నామవరంలో ర్యాలీ మానవహారం

పాయకరావుపేట రూరల్, 13 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం నామవరం గ్రామంలో ఎస్‌డబ్లపిసి సెంటర్ పరిశీలించారు. అక్కడ పనులపై పర్యవేక్షించారు. మర్‌మర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా వెలుగు సిబ్బంది, కార్యదర్శులు ప్రజలతో ర్యాలీ మానవహారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైఎస్ సత్యనారాయణ, హుస్సేన్, బిఐబిఎల్‌మూర్తి, సచివాలయం సిబ్బంది వాలంటీరు ్స గ్రామస్థులు పాల్గొన్నారు.

# శిక్షణ ముగించుకున్న 80 మందికి ధృవపత్రాలు




పాయకరావుపేట, ఆగష్టు 13 ప్రభాతవార్త

స్థానిక దిశ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కొత్తూరు గ్రామంలో గార్మెంట్‌తయారీ విభాగంలో 90 రోజుల పాటు శిక్షణ ముగించుకున్న 80మందికి ధృవపత్రాలఅందచేసారు. ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో దిశఅధ్యక్షులు కాదారామకృష్ణ సర్పంచ్ సీత, ఉపసర్పంచ్ రాజు పాల్గొన్నారు. దిశ అధ్యక్షులు కాదారామకృష్ణమాట్లాడుతూ దిశసంస్థద్వారా మొదటిసారిగా 4గ్రామాలలో 150 మందికి గార్మెంట్‌తయారీలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. దిశసంస్థ ఏర్పాటుచేసిన గార్మెంట్‌శిక్షణ మహిళలకు ఆర్ధికంగా అబివృద్ధి పొందేందుకు చాలా ఉపయోగంగా ఉందని ఉపసర్పంచ్ రాజు అన్నారు. దిశకార్యదర్శి డివరలక్ష్మి మాట్లాడుతూ పాయకరావుపేట, నక్కపల్లి మండలాల్లో మహిళల జీవనోపాధి అభివృద్ధి కోసం మహిళలు ఆర్ధికంగా అభివృద్ధి చెందేవిధంగా దిశసంస్థ కృషిచేస్తుందని మహిళలు సమయాన్ని వృదాచేయకుండావృత్తినైపుణ్యం పొంది ఉపాధి పొందేవిధంగా దిశసంస్థ కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిశసంస్థ సిబ్బంది సాయి మణికంఠ, శివపార్వతి రాణి కమలరోజా తదితరులు పాల్గొన్నారు.

# జనసైనికుడు నూకరాజును పరామర్శించిన బోడపాటి శివదత్

నక్కపల్లి, ఆగష్టు 13 ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గం ఎస్‌రాయవరం మండలం గుర్రాజుపేట పంచాయితీకి చెందినజనసైనికుడు అండిబోయిన నూకరాజు ప్రమాదనంఘటనలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితం కావడంతో ఈవిషయం తోటి జనసైనికుడు పిక్కిగోవింద్ ద్వారా తెలుసుకున్నజనసేనరాష్ట్రకార్యదర్శి బోడపాటిశివదత్ సమాచారం తెలుసుకున్న వెంటనేనూకరాజు వద్దకు వెళ్ళి పరామర్శించారు. నక్కపల్లి, ఎస్‌రాయవరం,మండలాలకు చెందిన జనసేన సైనికులతో వెళ్ళి గుర్రాజుపేట జనసైనికుల సమక్షంలోబాదితుడు నూకరాజు కుటుంబానికి 25కేజీల బియ్యం, మంచినూనె, పప్పులు, పంచదారఅలాగే తదితర నిత్యావసరసరుకులతో పాటుగా కొంతనగదు సహాయంగా అందచేసారు. ఇప్పటికే నియోజకవర్గం గ్రామాలలో జనసేన పార్టీని జనసైనికుల నేతృత్వంలో బలోపేతం దిశగా శివదత్ పటిష్టవంతం చేసారు. జనసేనను సైనికుల్లా తీర్చిదిద్దుతున్నారు. ఈనేఫధ్యంలో జనసైనికులకు తాను అండగా ఉంటానని శివదత్ తెలియచేసారు. ఈకార్యక్రమంలో కురందాసు అప్పలరాజు, పిక్కిస్వామి, కోదండరాం, పప్పలశివ,గణేష్, జ్యోతికుమార్, వరహాలబాబు, అల్లాడరమణ, రాజు. తోటఅప్పారావు, నాగేశ్వరరావు,శివాజీ, జగదీష్, రాజు సూర్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్తెమ్మతల్లి అమ్మవారి పండగ మహోత్సవాల కరపత్రాలు విడుదల

## ఘనంగా అమ్మవారికి మంగళస్నానం





గాజువాక, ఆగష్టు13, ప్రభాతవార్త.

గాజువాక బీసీ రోడ్డు భానోజీతోట వద్ద వెలసియున్న శ్రీశ్రీశ్రీ సత్తెమ్మతల్లి అమ్మవారి పండగ మహోత్సవాలు ఈనెల 19వ తేదీ శుక్రవారం నుండి 21వ తేదీ ఆదివారం వరుకు అంగరంగ వైభవంగా నిర్వహించుటకు ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు శనివారం అమ్మవారికి మంగళస్నానం పంచామృతాలతో, పసుపు, కుంకుమ, నీళ్లతో చేయించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు హాజరయ్యారు. మంగళస్నానం అనంతరం పండగ కరపత్రాలను విడుదల చేశారు. 19వ తేదీ శుక్రవారం కలశస్దాపన, అనంతరం సామూహిక కుంకుమార్చనలు, 20వ తేదీన అమ్మవారికి పాలాభిషేకాలు, కుంకుమార్చనలు, లోకకళ్యానార్ధం మహాన్యాశపూర్వక రుద్రాభిషేకం, హోమం, 21వ తేదీ ఆదివారం ప్రధాన పండగ అమ్మవారికి రోజంతా అర్చనలు, పాలాభిషేకాలు, సాయింత్రం అమ్మవారి ఊరేగింపు, డప్పులు డాన్సులతో,సేవ గరిడిలతో భారీ మందుగుండు సామగ్రితో వివిద సాంస్కృతిక కార్యక్రమాలు, స్టేజ్ ప్రోగ్రాంలు, విద్యుత్ దీప అలంకరణతో అమ్మవారి పండగ కదురమ్యంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో దొడ్డి రమణ, సూరిశెట్టి శివ, కాండ్రేగుల హరినాధ్, భీశెట్టి సింహాచలం నాయుడు, మల్ల నరసింగరావు, శరగడం కోటి, మల్ల ఆదినారాయణ, శరగడం వెంకటరమణ, పెతకంశెట్టి బోగఅప్పారావు, మొల్లెటి రామఅప్పలనాయుడు, కొయిలాడ పెద్ద అప్పారావు, కొయిలాడ రమణ, మళ్ల సత్తిబాబు, కొయిలాడ కుమార్, కాండ్రేగుల శివ, మంత్రి మంజుల, గుణశ్రీను, పిట్టా ప్రకాశ్‌రెడ్డి, కోరుకొండ మంగ, రాంబాబు, దేవుళ్ళు, శ్రవణ్‌కుమార్, దొడ్ల జగదీష్, పీలా రామకృష్ణ, కనకరావు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్రసమరయోధుని కుమార్తెగా జన్మించడం నా అదృష్టం





పాయకరావుపేట, ఆగష్టు 13 ప్రభాతవార్త

స్వాతంత్రసమరయోధునిగా తనతండ్రి దేశంకోసం చేసిన త్యాగాలు తలచుకుంటనరసరాల్లోనూ దేశభక్తి మరింత ఉప్పొంగిపోతుందని ఆయన కుమార్తెగా తన జన్మసార్ధకతచెందిందస్వర్గీయ స్వాతంత్ర యోధుడు నెల్లిమర్లవిజయరామారావు తనయురాలు రమణమ్మ తెలియ చేస్తున్నారువివరాలలోనికి వెళితే పాయకరావుపేట మండలం గుంటపల్లిగ్రామం స్వాతం త్రసమరయోధులకు పుట్టినిల్లుగా ఉంది. ఈగ్రామంలోనే దేశంకోసం పోరాడిన స్వాతంత్రసమరయోదులు ముగ్గురు ఉన్నారు. వీరిలో గెడ్డంసన్యాశిరావు,నెలిమర్లవిజయరామారావు, తోటచిట్టబ్బాయి వీరంతా ఒకేగ్రామానికి చెందిన వారు కావడం విశేషం. వీరి కుటుంబాలకు ఆజాద్‌కా అమృతోత్సవ్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ రాష్ట్రనేత తోటనగేష్ సత్కరించిన సంగతి తెలిసిందే. వీరిలో స్వగ్రామం విజయనగరంనకు చెందిన నెల్లిమర్లవిజయరామారావు తాతగారిగ్రామంపేటమండలం గుంటపల్లికి 1932లో వచ్చి వ్యవసాయం వ్యాపారం సాగించారు. కోటదేవుపల్లిలో ప్రాధమికవిద్య రెండవఫారంవరకూ చదువుకున్నారు. విజయనగరంలో టేకుమళ్ళ సీతారామయ్య పంతులు చేపట్టిన విదేశీవస్త్రబహిష్కరణలో నెల్లిమర్లఆకర్షింపబడ్డారు. 1938లో గుంటపల్లి వచ్చి 1940వరకూ వ్యవసాయం చేసుకుంటూదేశసేవాకార్యక్రమాలపట్ల ఎక్కువగా ఆసక్తి చూపేవారు. 1941లో సత్యాగ్రహంలోపాల్గొన్న నెల్లిమర్లవిజయరామారావు అప్పట్లో 9నెలల పాటు జైలుశిక్ష అనుభవించారు. 1942లో జరిగిన ఉద్యమంలో ఆందోళన చేసినప్పుడు 3ఏళ్ళపాటు డిటెన్యూలుగా ఉంచి1945 సెప్టెంబర్ 9వతేదీన విడుదలచేసారు. అప్పట్లో ప్రకాశంపంతులు, బెజవాడగోపాలరెడ్డి, రంగా, లచ్చన్న, నడింపల్లిరామభద్రరాజు, తెన్నేటి, కాకానివారు వీరంతానెల్లిమర్ల విజయరామారావుతో పాటూ జైలులో ఉన్నారు. 1949లో విశాఖజిల్లాకుకాంగ్రెస్‌ప్రెసిడెంటుగా నెల్లిమర్ల ఎన్నుకోబడ్డారు. సంజీవరెడ్డి రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్న సమయంలో కాంగ్రెస్‌రాష్ట్రసభ్యునిగా సేవలు అందించారు. చరఖా వడకుట గురించి 1952లో మల్లిమడుగుల జగన్నాధరావు, దిగుమర్తిరామస్వామివీరితో కలసి గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేసారు. 1952నుండి 1966వరకూ గుంటపల్లి గ్రామప్రెసిడెంటుగా ఉన్నారు. 1954లో వినోబాజీ భూదానయజ్ఞ యాత్రలో విజయరామారావువారితో సహకరించి పర్యటించారు. అంటరానితనం నిర్మూలన కార్యక్రమంలోదివ్యజ్ఞాన సమాజసేవలో ఏళ్ళతరబడి అప్పటి జీవితకాలంలో విశేషంగా నెల్లిమర్లసేవలు అందించారని ఆయన కుమార్తె పంతం రమణమ్మ ఈసంధర్భంగా తెలియచేసారు.

# 17న ఎస్వీఎస్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా

నక్కపల్లి, ఆగష్టు 13 ప్రభాతవార్త



ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఆదేశాలమేరకు పాయకరావుపేట నియోజకవర్గం అడ్డురోడ్డు తిమ్మా పురంగ్రామంలో ఈనెల 17న ఎస్వీఎస్ డిగ్రీకళాశాల నందు మెగాజాబ్‌మేళానిర్వ హిస్తున్నారు. ఈ జాబ్‌మేళాకు సంభందించిన బ్రౌచర్‌ను స్థానిక ఎమ్మెల్యేగొల్లబాబూరావు ఆవిష్కరించారు. ఈ జాబ్‌మేళాకు హాజరు కానున్న అభ్యర్దులు10వ తరగతి. ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ, పీజి, ఉత్తీర్ణత సాధించిన18ఏళ్ళు నిండి 40ఏళ్ళలోపు వయస్సుకలిగి ఉండాలన్నారు. ఈ జాబ్‌మేళాకు బహుళజాతి కంపెనీలైన కియా మోటార్సు అరబిందో ఫార్మా అపోలో ఫార్మసి,మెడ్‌ప్లస్ ఫార్మసి ఫ్లిప్‌కార్టు ఎస్‌బిఐ జియో టెక్నాలజీస్ సినర్జీస్‌కాస్టింగ్ వంటి 16 కంపెనీలు హాజరై అర్హత కలిగిన అభ్యర్దులను ఎంపిక చేస్తారనివివరించారు. ఎంపికైన అభ్యర్దులు 10వేల నుండి 30వేలవరకూ జీతం పొందవచ్చునన్నారు. ఈ జాబ్‌మేళాకు హాజరుకానున్న అభ్యర్ధులు తమ బయోడేటాతో పాటు ఆధార్, పాస్ సర్టిఫికేట్లు జెరాక్సుకాపీలతో ఉదయం 10గంటలకు హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు 9492429425, 6300793328 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# అరకులోయ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలుర మరుగుదొడ్లుకు తాళాలు

## ఆరు బయటే మూత్ర విసర్జనలు - ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు





అరకులోయ, ఆగష్టు 13, ప్రభాతవార్త:

విధ్యాభివృద్ధి కొరకు ప్రభుత్వం ఓ వైపు విధ్యకు పెద్ద పీఠ వేసి ప్రత్యేక నిధులును కేటాయిస్తూ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువస్తుంటే, పలు చోట్ల కొంత మంది పాఠశాలల ప్రధానోపాధ్యాయుల తీరు కారణంగా ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. పాఠశాలలో నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా విధ్యార్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి అరకులోయ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఉదాహరణగా పేర్కొనవచ్చు. అరకులోయ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధ్యార్ధుల సౌకర్యార్ధం నాడు-నేడు పధకం కింద లక్షల రూపాయిలతో పలు అభివృద్ధి పనులు జరిగాయి. అయితే అక్కడి నిర్వాహకులు తీరు కారణంగా విధ్యార్ధులు తీ వ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో బాలికలు, బాలురు కొరకు వేరు వేరుగా మరుగుదొడ్లను నిర్మించారు. అయితే బాలికను మరుగుదొడ్ల ఉపయోగంలో ఉన్నప్పటికీ, బాలురు మరుగుదొడ్లుకు తాళాలు వేస్తుండడంతో విధ్యార్ధులు పలు ఇబ్బందులు పడుతున్నారు. మూత్ర విసర్జనలకు తప్పనిసరి పరిస్థితుల్లో భయటకు వెళ్తుడడంతో ఆ ప్రాంతమంతా దుర్వాసనలు వెదజల్లుతున్నాయి. దీంతో పాఠశాలలో విధ్యనభ్యసిస్తున్న బాలురు పలు అవస్థలు పడుతున్నారు. దుర్వాసనలు వలన విధ్యార్ధులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉండడంతో విషయం తెలుసుకున్న వారి తల్లి,దండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా దీనిపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుందరావును వివరన కోరగా విధ్యార్ధులు మరుగుదొడ్లు వినియోగంలోనే ఉన్నాయని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేయడం గమనార్హం. అదే విదంగా నాడు నేడు కింద వివిద పనులు నిమిత్తం 41 లక్షలు రూపాయిలు మంజూరు అయ్యాయని, అయితే ఇక్కడ జరిగిన పనులకు ఆ నిధులు చాలలేదని, తన చేతి డబ్బులు మరో మూడు లక్షల రూపాయిలు వరకు ఖర్చు అయ్యాయని చెప్పి వాపోయారు. కాగా అరకులోయ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 317 మంది విధ్యార్ధులు విధ్యనభ్యసిస్తుండగా, వారిలో 180 మంది బాలురు, 137 మంది బాలికలు విధ్యనభ్యసిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలలోని 180 మంది బాలురు మరుగుదొడ్లు కు తాళాలు వేయడం తో అవస్థలు పడుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి విధ్యార్ధులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని విధ్యార్ధుల తల్లి,దండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్

సింహచలం ప్రభాతవార్త



98వ వార్డు పాతఅడవివరం జిల్లాపరిషత్ పాఠశాలలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ సందర్భంగా విద్యార్ధి, విద్యార్ధులు పలువురి స్వతం త్ర సమరయోధులు వేషదారణలో అడవివరం నుంచి ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా విద్యార్ధులు భారతదేశం పటముతో మానవహారంగా ఏర్పడి స్వాతంత్ర సమరయోధులుని పట్టారు. అజాద్‌కి అమృత్ మహోత్సవ్ సందర్భంగా ప్రజలలో దేశభక్తి ప్రేరేపించడమే కాకుండా స్వాతంత్ర చరిత్రను విద్యార్ధులకు అవగాహన చేసుకోవాలని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఇమంది పైడిరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ పి.డి.రామచంద్రనాయుడు, ప్రభావతి, త్రివేణి, మురళీ తదితరలు పాల్గోన్నారు.

## సిఆర్‌పిఎఫ్ బిఎన్ 234 కమాండెంట్ సంజీవ్‌కుమార్ ద్వీవేది ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ



పాడేరు,ఆగస్టు 13,ప్రభాతవార్త:

బారతదేశం 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా సిఆర్‌పిఎఫ్ బిఎన్ 234 కమాండెంట్ సంజీవ్‌కుమార్ ద్వీవేది ఆధ్వర్యంలో శుక్రవారం తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం నుంచి కమాండెంట్ సంజీవ్‌కుమార్ ద్వీవేది జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ అంబేద్కర్ జంక్షన్ మీదుగా సినిమాహాలు సెంటర్ కాంప్లెక్సు. తలారిసింగి, చింతలవీధి వరకూ నిర్వహించి తిరిగి సుంద్రుపుట్టు,మెయిన్ రోడ్డు మీదుగా అదేమార్గంలో అమ్మవారి ఆలయం వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రతీ ఒక్క ద్వీచక్రవాహనానికి జాతీయ జెండాను కట్టి జై భారత్ అంటూ నినాదాలు చేస్తూ కొందకు బైక్‌పై జెండా పట్టుకొని ర్యాలీ తచేయడంతో ఎంతో ఆకర్షణీయంగా ర్యాలీ జరిగింది. తిరంగా బైక్‌ర్యాలీలో 2ఇన్ కమాండెంట్ అసిశ్ విశ్వకర్మ, అసిస్టెంట్ కమాండెంట్ దేవేంద్రనాయుడు, అసిస్టెంట్ కామాండెంట్ ఎ.మురుగవేల్, సిఆర్‌పిఎఫ్ బలగాలు, పాడేరు పోలీస్ స్టేషన్ ఎస్‌ఐలు లక్ష్మణరావు, రంజిత్, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీ అక్షర పబ్లిక్ స్కూల్ విద్యార్ధులు పాడేరు పట్టణంలో తిరంగా ర్యాలీ

పాడేరు,ఆగస్టు 13,ప్రభాతవార్త:



75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవవేడుకలు సందర్భంగా పాడేరు శ్రీ అక్షర పబ్లిక్ స్కూల్ ప్రిన్సపాల్ ఐ.రాజేష్ ఆధ్వర్యంలో ఆ పాఠశాల వి ద్యార్ధినీ విద్యార్ధులతో శుక్రవారం తరంగా ర్యాలీ పాడేరు పట్టణంలో నిర్వహించారు. ఈ ర్యాలీ అక్షర స్కూల్ నుంచి ప్రారంభించి ని నివమా వాలు సెంటర్, అంబేద్కర్ జంక్షన్,మెయిన్ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించారు. విద్యార్ధులంతా జాతీయ జెండాను చేత బట్టి జై భారత్ అంటూ నినాదాలుచేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

# పాడేరు సబ్‌కలెక్టర్ వి.అభిషేక్‌కు రాఖీ కట్టిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు,ఆగస్టు 13,ప్రభాతవార్త:

రాఖీ పౌర్ణమి సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాడేరు సబ్‌కలెక్టర్ వి.అభిషేక్‌కు రాఖీకట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసారు. శుక్రవారం పాడేరు సబ్‌కలెక్టర్ కార్యాలయానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి వెళ్లి సబ్‌కలెక్టర్‌కు రక్షాబంధన్ కట్టి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు.

## పర్యావరణం ప్రేమికుడు మొక్కలు పంపిణీవృత్తిగా యువతి ఎక్స్‌క్లూజీవ్ లేడీస్ షోరూం యజమాని త్రినాధ్

పాడేరు,ఆగస్టు 13,ప్రభాతవార్త:



ప్రకృతిపర్యావరణం ప్రేమికుడు పాడేరు పట్టణంలో యువతీ ఎక్స్‌క్లూజీవ్ లేడీస్ షోరూం యజమాని త్రినాధ్ మొక్కలను పంపిణీచేయడమే వృతిగా పెట్టుకొని మొక్కలను ఉచితంగా పంపిణీచేస్తూ పలువురు చేత అభినందనలు ప్రశంసలు అందుకుంటున్నారు. శనివారం పాడేరు ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మొక్కలను పెంచాలని తన వంతుగా మొక్కలను త్రినాధ్ డిగ్రీకళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ వనము చిట్టిబ్బాయికి వంద మొక్కలను అందజేసారు. ఇప్పటివరకూ త్రినాధ్ సుమారు 10 వేల మొక్కలు వరకూ తాను ఆర్ధికంగా కొనుగోలు చేసి ఆ మొక్కలను వివిద ప్రభుత్వ కార్యాలయాలకు,పట్టణంలో పలువురికి అలాగే పాఠశాలలకు,కళాశాలలకు మొక్కలను ఉచితంగా అందజేస్తూ పర్యావరణం పరిరక్షణ కోసం త్రినాధ్ కృషి చేస్తున్నారు. డిగ్రీకళాశాలకు మొక్కలను అందజేయడంతో ప్రిన్స్‌పాల్‌డా. చిట్టిబ్బాయి త్రినాధ్ ను అభినందించారు.

# సప్పిపుట్టులో అమృత స్వచ్ఛంధసంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



పాడేరు,ఆగస్టు 13,ప్రభాతవార్త:

పాడేరు మండలం వంతాడపల్లి పంచాయితీ సప్పిపుట్టు గ్రామంలో మినుములూరు పిహెచ్‌సి వారి సహకారంతో అమృత స్వచ్ఛంధసంస్థ ఆధ్వర్యంలో జనరల్ హెల్త్ క్యాంప్ శనివారం నిర్వహించారు. ఈ శిబిరంలో 44 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 28 మందికి రక్త పరీక్షలు నిర్వహించారు. జ్వరాలతో బాధపడుతున్న 14 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి టానిక్‌లను అందజేసారు. అలాగే శిబిరానికివచ్చిన గిరిజనులకు మందులను ఉచితంగా పంపిణీ చేసారు. అలాగే 30 మందికి కోవిడ్ వ్యాక్సిన్ వేయడంతో పాటు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మినుములూరు పిహెచ్‌సి సిబ్బంది ఎలీషారావు,అమృత సంస్థ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు,అంగన్‌వాడీలు,ఆశ కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాడేరు మేజర్ పంచాయితీలో యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు

పాడేరు,ఆగస్టు 13,ప్రభాతవార్త:



అల్లూరి జిల్లా పాడేరు మేజర్ పంచాయితీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, ఈఒ కృష్ణరావు ఆధ్వర్యంలో పట్టణంలో యుద్ధప్రాతిపధికన పారిశుద్ధ్యపనులు జరుగుతున్నాయి. పట్టణంలో వివిద ప్రాంతాల్లో కాల్వల్లో పేరుకు పోయిన చెత్తా,చెదారాలను,మట్టిని మినీ జెసిబితో తొలిస్తూ కాల్వలను శుభ్ర పరుస్తూ కాల్వల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా మినీ జెసిబితో పారిశుద్ధ్యపనులను చేపట్టారు. అలాగే రోడ్డుపై చెత్తాచెదారాలతో ఉన్న వాటిని కూడాజెసిబితో తొలగిస్తూ మేజర్ పంచాయితీని పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

# పాడేరు పట్టణంలో భారీ జాతీయజెండాతో ప్రదర్శన



పాడేరు,ఆగస్టు 13,ప్రభాతవార్త:

అజాద్‌కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా పాడేరు పట్టణంలో జాతీయ జెండాలను చేత పట్టి భారీ ఎత్తున ర్యాలీలు,బైక్ ర్యాలీలు నిర్వహిస్తూ భారత మాతాకి జై అంటూ జాతీయ వాదం నినాదాలతో శనివారం పెద్ద ఎత్తున విద్యార్ధులు, ఉపాధ్యాయులు,ఉద్యోగులు,అధికారులు,పోలీస్ శాఖ ర్యాలీలు,బైక్ ర్యాలీలు నిర్వహించడంతో పాడేరు పట్టణంలో జై భారత్ నినాదాలతో హోరెత్తిపోయింది. ఐదు వందల అడుగుల జాతీయ జెండాతో విద్యార్ధులు తలారిసింగి నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ జంక్షన్ వద్ద ఐదు వందల అడుగుల జాతీయజెండాతో ప్రదర్శననిర్వహించారు. ఈర్యాలీ అందరినీ ఆకట్టుకుంది. అలాగే వివిద పాఠశాలల విద్యార్ధులు జాతీయ జెండాను పెద్దదిగా తయారు చేసి దానితో పాడేరు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. భారతమాత వేషదారణ,అల్లూరి సీతారమరాజు వేషదారణలతో విద్యార్ధులు అలరించారు. దీంతో పాడేరు పట్టణంలో జాతీయ వాదంనినాదాలతో హోరెత్తిపోయింది.

## కాయల వెంకటరెడ్డికి రాఖీ కట్టి ప్రసాదం తినిపించిన బ్రహ్మకుమారీ రమా





అల్లిపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త

విశాఖపట్నం సీతమ్మధార ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి ఆఫీస్ వద్దకు బ్రహ్మకుమారి ప్రతినిధి రమా రావడం జరిగింది. ఈ నేపథ్యంలో బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధి రమా మాట్లాడుతూ నమ్మిన వారికి అండగా ఉంటూ అందరూ బాగుండాలి అందులో నేనుండాలి అనుకునే మీ స్వభావానికి అభినందనలు తెలియజేస్తున్నానని బ్రహ్మకుమారి రమా కాయల వెంకటరెడ్డిని ప్రశంసించడం జరిగింది. అనంతరం కాయల వెంకటరెడ్డికి రాఖీ కట్టి ప్రసాదం అందించి స్వాతంత్ర దినోత్సవ జాతీయ జెండాను బహుకరించారు. కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ నేను అంటె నాతో ప్రయాణించే ప్రతి ఒక్కరు అనుకుంటాను అందుకే అందరిని గౌరవిస్తాను బ్రహ్మకుమారితో ఒక అన్నగా తెలియజేస్తున్నాను మీకు ఏ అవసరం వచ్చినా నేను ఉన్నాను అని మరిచిపోవద్దు అని కాయల వెంకటరెడ్డి అన్నారు.

## ఘనంగా గీతం 42వ వ్యవస్థాపక దినోత్సవం

### కైలాష్ సత్యార్థికి గీతం ఫౌండేషన్ అవార్డు




రుషికొండ, ఆగస్టు 13, ప్రభాతవార్త

గీతం 42వ వ్యవస్థాపక దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు, నోబుల్ శాంతి బహుమతి గ్రహీత (2014) బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు పాటు పడుతున్న సామాజిక కార్యకర్త కైలాష్ సత్యార్థికి గీతం ఫౌండేషన్ అవార్డును గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ అందజేశారు. అవార్డు గ్రహీతకు జ్ఞాపికతో పాటు రూ. 10లక్షల రూపాయల నగదు బహుమతిని అందించి సన్మానించారు. ఈ సందర్భంగా కైలాష్ సత్యార్థి మాట్లాడుతూ నవభారత నిర్మాణం అనేది ఉత్త నినాధంగా మిగిలిపోకూడదని సాంకేతికంగా ప్రగతి సాధిస్తూనే సమాజంలో ప్రతి ఒక్కరి పట్ల కరుణ దయతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. పక్కనే ఉన్న వారి ఆర్తనాదాలను పట్టించుకోకుండా ప్రపంచీకరణ గురించి మాట్లాడటం సరికాదన్నారు. రోజు గడపని సామాన్యుల బాధలు, బాలలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను పునరావృత్తం కాకుండా చూడాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశంలో కోవిడ్ తర్వాత ఉపాధి అవకాశాలు కోల్పోయిన వారు తమ పిల్లలను విక్రయించడం, బాలకార్మికులుగా మార్చడం బాల్య వివాహాలతో బరువును దించుకునే ప్రయత్నం చేయడం ఆందోళన కలిగించిందన్నారు. పిల్లలను పశువుల కంటే హీనంగా విక్రయించే పరిస్థితులు ఏర్పాడ్డాయని తెలిపారు. మరో పక్క రష్యా ఉక్రెయిన్ ముద్ధం కారణంగా 45 మిలియన్ల బాలలు జీవితం దుర్బల పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. మరో పక్క రష్యా, ఉక్రెయిన్ ముద్ధం కారణంగా 45 మిలియన్ల బాలలు జీవితం దుర్బల పరిస్థితులలోకి నెట్టబడిందని ఆవేదన చెందారు. ముద్ధమైన, రోగం అయినా చివరికి దాని ప్రభావం బాలలు, మహిళలపైనే ఎక్కువగా పడుతోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితులలో మార్పు తీసుకురావలసిన బాధ్యత చదువుకున్నవారిపై ముఖ్యంగా నవతరంపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమ జీవితంలో తామే హీరోగా భావించుకోవాలని ఉన్నతమైన కలలను కనడంతో పాటు వాటిని నిజం చేసుకునే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ గీతంను ప్రపంచ శ్రేణి విశ్వవిద్యాలయంగా మలచడానికి ప్రణాళికాయుతంగా కృషి చేస్తున్నామని తెలిపాలరు విశ్వవిద్యాలయం కీలక పదవులలో మహిళల శాతాన్ని పెంచుతామన్నారు. గీతం వైస్ ఛాన స్లలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధపట్టం మాట్లాడుతూ 42 సంవత్సరాలు పూర్తి చేసుకున్న విద్యా సంస్థ నేడు దేశంలోనే అత్యున్నత ఉన్నత విద్యా పీఠంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాలలో వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎమ్‌వివిఎస్‌మూర్తి ఆశయాలకు అనుగుణంగా విస్తరించిందని తెలిపారు. గీతం వార్షిక నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ కె గంగాధరరావు, గీతం క్యాంపస్ లైఫ్ ప్రో-వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు. గీతం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా దేశ భక్తిని ప్రేరేపించే సంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

## గీతం అధ్యాపకులు హర్‌ఘర్ కా తిరంగా ర్యాలీ




రుషికొండ, ఆగస్టు 13, ప్రభాతవార్త

ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఆగస్టు 1వ తేదీ నుంచి నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా గీతం స్కూల్ ఆఫ టెక్నాలజీ ఇసిఈ విభాగం శనివారం జాతీయ పతకానిన చేత బూని ఇసిఈ అధ్యాపకులు భారీ ర్యాలీ నిర్వహించారు. గీతం ఇసిఈ విభాగం అధిపతి ప్రొఫెసర్ జె బి సెవెన్త్‌లైన్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ శ్రీనివాస్, ప్రొఫెసర్ పి వి వై జయశ్రీ తదితరులు పాల్గొన్నారు. విద్యార్ధులు భారత మాతాజీ జై హర్‌ఘర్‌కా తిరంగా తదితర నినాదాలతో ర్యాలీలో పాల్గొన్నారు. భారత స్వాతంత్ర 75వ ఉత్సవాలు సందర్భంగా ఇప్పటికే ప్రత్యేకంగా పుస్తక ప్రదర్శన గాంధీ మ్యూజియం సందర్శన, వ్యాస రచనవంటి కార్యక్రమాలను నిర్వహించారు.

## రోడ్లను ఆక్రమిస్తే చర్యలు తప్పవు

### వ్యాపారస్తులకు కంచరపాలెం ట్రాఫిక్ పోలీసుల హెచ్చరికలు

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)



రోడ్లను ఆక్రమించి వ్యాపార సముదాయాలు నిర్వహించేవారిపై చర్యలు తప్పవని కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. ఈమేరకు శనివారం మర్రిపాలెం, కంచరపాలెం, ఊర్వశి కూడలి ఆయా ప్రాంతాల్లో ఉన్న వర్తకులకు సీపీ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏడీసీపీ అరిపుల్లా, ట్రాఫిక్ ఏసీపీ శరత్ కుమార్‌రాజు సూచనల మేరకు, సీఐ దిశా నిర్దేశంతో వర్తకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పర్యటించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. అదేవిధంగా నిర్ధేశిత ప్రాంతాల్లో వ్యాపారాలు నిర్వహించకుండా రోడ్లను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంచరపాలెం ట్రాఫిక్ ఎస్ఐలు ఉల్‌హాక్, మనోజ్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.



## జూ పార్క్‌లో గీతం ఉచిత వైద్యశిబిరం



రుషికొండ, ఆగస్టు 13, ప్రభాతవార్త

గీతం దంత వైద్య కళాశాల మరియు ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం స్ధానిక సాగర్‌నగర్ ఇందిరాగాంధీ జూ పార్క్‌లో గీతం ఉచిత దంత వైద్యశిబిరాన్ని నిర్వహించింది. ఈ ఉచిత దంత వైద్యశిబిరంలో దాదాపు 150 మంది పాల్గొని దంత పరీక్షలు చేయించుకున్నారు. గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి వైద్య నిపుణులు డాక్టర్ బి సునీల్, డాక్టర్ నిఖిలనాయుడు, తదితరులు పాల్గొన్నారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు బిపి, సుగర్, దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి జూ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ నందిని ఎ యజ్ఞపతి, ప్రజా సంబంధాల అధికారి టిసి హెచ్ వి రమణ, కోఆర్డినేటర్‌గా కె ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసర్వకామదాంబ అమ్మవారికి లక్ష గాజుల అలంకరణ



అల్లిపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త

శ్రీభోగలింగేశ్వరస్వామి వారి దేవస్థానంలో వెలసిన శ్రీసర్వకామదాంబ అమ్మవారికి శ్రావణమాస మూడవ శుక్రవారం శ్రావణ పౌర్ణమి శుభ సందర్భంలో అమ్మవారికి భక్తుల పూర్తి సహకారంతో లక్ష గాజుల అలంకరణ, సహస్ర పుష్పార్చన, సహస్ర గజమాల నక్షత్ర హారతిని ఆలయ అర్చకులు పేరూరి హరనాథ్, చిన్న స్వామి, భక్తులు బుద్దరాజు, సాత్విక్ అయ్యప్ప, సూర్యరామగణేష్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారని దేవాలయ కార్యనిర్వహణాధికారి కె ఆదినారాయణ తెలిపారు. విశేష సంఖ్యలో భక్తులు శ్రీ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దేశ చరిత్రలో ఒక అద్భుతమైనది

### 24వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కె కె రాజు



అల్లిపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 24వ వార్డు ఓల్డ్ రేసపువానిపాలెం సచివాలయం ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డితో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ముందుగా శాంతి స్వరూపిణి ఆలయంలోవెళ్లి శ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఒక అద్భుతమైన ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని అందులో భాగంగా ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమై వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు గడపగడపకు వెళ్తున్నారని అన్నారు. గతప్రభుత్వం హయాంలో ఎన్నికల సమయంలోనే ప్రజా ప్రతినిధులు దర్శనమిచ్చే వారిని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన మూడేళ్లకే ప్రజా ప్రతినిధులు దర్శనమిచ్చే వారిని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన మూడేళ్లకే ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు, జోన్-3 కమిషనర్ శివప్రసాద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, 48వ వార్డు ఇంచార్జి నీలి రవి, డైరెక్టర్లు ఆళ్ల శివగణేష్, రాయుడు శ్రీను, నూకరాజు, 24వ వార్డు నాయకులు రేసపువాని పాలెం గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు, బొడ్డేటి కిరణ్, షేఖ్‌బాబ్జి, రామలక్ష్మి, రాజేశ్, కె చిన్నా, రాఘవులు, సునీల్, కోడూరి సుశీల, కృపా, పావని, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ లక్ష్మి పూజలు

అల్లిపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్దానంలో శ్రావణమాసం సందర్భంగా శ్రావణలక్ష్మి ప్రత్యేక పూజలు శనివారం శ్రీ అమ్మవారికి విశేష పూజ నిర్వహించారు. వేదమంత్రముల మధ్యనాదస్వార సుస్వరాల మధ్య పూజలు నిర్వహించారు. ఈ పూజలో 28 మంది ఉభయదాతలు స్వయంగా పాల్గొన్నారు. పోస్టల్ ద్వారా పూజలు ఏడుగురు భక్తుల పేరున పూజలు నిర్వహించి వార్కి తీర్ధప్రసాదాలు పంపుట జరిగింది.

### ధర్మప్రచారంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమం

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్ధానం దత్తత దేవాలయం ఆగు శ్రీ సీతారామచ ంద్రస్వామి వారి దేవస్ధానం అంబికాబాగ్ మహారాణిపేట విశాఖపట్నం నందు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి మనోరంజని సంస్థ వ్యవస్థాపకురాలు జి.శారద బృందంచే అన్నామాచార్య కీర్తలను గానం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారిణీ కె శీరిష, ధర్మకర్తల మండలి చైర్మన్ కె.సింహాచలం, ధర్మకర్తల బొదిలపాటి సత్యరూపవాణి, ఏం ధనలత ఏం అశోక్‌కుమార్, బి వెంకటరత్నం, బి ఆనురాధ, ఎస్ సతీష్, వి.మారుతిప్రసాద్, ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, ఎస్ సురేష్, ఎక్స్ ఆఫిసియో మెంబర్ కె శ్రీనివాస్‌శర్మ, ప్రత్యేక ఆహ్వానితులు ఏ.వి.రామకృష్ణరావు జి.ప్రకాష్ పాల్గొన్నారు.

## ఆక్రమణలు తొలగిస్తున్న అధికారులు



అల్లిపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త

విశాఖపట్నంలోని చెంగల రావుపేటలో వేంచేసిన శ్రీకోదండరామ అలియాస సీతారామస్వామి వారి దేవస్ధానంకు చెందిన హక్కు భుక్తము విజయనగరం జిల్లా కొత్తవలస మండలము సుంకరపాలెం గ్రామంలో గల సర్వే నెంబర్ ఉండగా ఆ స్ధలంలో అక్రమదారులు నిర్మించిన కట్టడములను శనివారం తొలగించారు. సదరు ఆక్రమదారులు నిర్మించిన కట్టడం తొలగించడమే కాక సర్వే నెంబరులు గల స్ధలాలలో హెచ్చరిక బోర్డులను పెట్టారు. దేవస్ధానం భూమిలో ఏ విధమైన నిర్మాణాలు చేయరాదని ఆక్రమదారుల నిర్మించిన కట్టడము తొలగించుటలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె శిరీష, పోలీస్ అధికారులు దేవాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్ ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం

### ముఖ్యఅతిధిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

ఆరిలోవ, ఆగస్టు 13, ప్రభాతవార్త



భారతదేశానికి స్వాతంత్రం సాధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్ధానిక 10వ వార్డు పరిధిలోగల ఆదర్శనగర్ ఉన్న శ్రీకృష్ణ గ్రామర్ స్కూల్ ఆధ్వర్యంలో ఆదర్శనగర్ నుండి ఆరిలోవ వరకు ఆజాదీకా అమృత్ మహోత్సవాల హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధి నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి హాజరై విద్యార్ధులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భారత దేశంకి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా ఎంతో మంది అమరవీరు త్యాగాలనికి ప్రతీకగా ఈ రోజు మనం స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. భారతదేశం ఈ 75 ఏళ్ళలో ఎంతో పురోగతి సాధించామని, ప్రపంచ దేశాలు సైతం భారత్ వైపు చూస్తున్నాయన్నారు. ప్రతీ భారతీయుడు కూడా దేశభక్తితో ముందుకు సాగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కూడా అజాద్‌కి అమృత్ మహోత్సవాల భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో ప్రత్యేకంగా ప్రతీ ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ గ్రామర్ స్కూర్ అధినేత మోహన్‌కృష్ణ, ఉపాధ్యాయులు, భారీ సంఖ్యలో విద్యార్ధులు ర్యాలీలో పాల్గొన్నారు.



## విద్యార్థి దశ నుంచే ప్రజాస్వామ్య విలువలు అవసరం



ప్రభాతవార్త, విశాఖపట్నం

విద్యార్థి దశ నుండే ప్రజాస్వామ్య విలువలు పెంపొందించుకోవాలని జీవిఎంసి 5వ వార్డు జోనల్ కమిషనర్ ఆర్జివి క్రిష్ణ కొనియాడారు. ఎన్ఏడి కూడలిలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో శనివారం జరిగిన విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి సంఘ ఎన్నికల్లో ఎన్నికైన విద్యార్థులకు బ్యాడ్జిలు అందజేసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ అలవర్చుకోవడంతో పాటు ఉన్నతమైన భావిభారత పౌరులుగా తయారుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి గౌరవఅతిథిగా విచ్చేసిన శ్రీచైతన్య పాఠశాలల విశాఖ రీజనల్ ఇన్‌చార్జి వై.ఆశిబాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల అవశ్యకత, ఆదర్శ నాయకత్వం తదితర విషయాలు వివరించారు. తమ విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక బాధ్యత విలువలను పెంపొందించేందుకు ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని పాఠాశాల ప్రిన్సిపల్ జె.మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ టి.సురేష్, సి-బ్యాచ్ ఇన్‌చార్జి బి.సాంబయ్య, ప్రైమరి ఇన్‌చార్జి బి.సోనియా, పిఈటి రామారావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం



ఆరిలోవ, ఆగస్టు 13, ప్రభాతవార్త

స్ధానిక 12వ వార్డు పరిధిలోగల పెదగదిలిలో ఉన్న ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో శనివారం నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విఎంఆర్డీఏ చైర్‌పర్సన్, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల హాజరై ఆమె చేతుల మీదుగా పూజ కార్యక్రమాలతో పాఠశాల అభివృద్ధి పనులు ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అన్ని పాఠశాలలు అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ప్రతి పాఠశాలలకు 26 లక్షలు చొప్పున మంజూరి చేశారన్నారు. మొదటి విడతగా 3లక్షలతో పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, వార్డు అధ్యక్షులు కన్నెటీ సుబ్బారెడ్డి, రాష్ట్ర సేవాధళ్ ప్రధాన కార్యదర్శి సత్తిమందారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్ధానిక వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి స్కూల్‌లో ఆజాదీకా అమృత్ మహోత్సవ్

### ఘర్ ఘర్ తిరంగా హర్ ఘర్ తిరంగా

అల్లిపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త



మహనీయుల త్యాగాలను మర్చిపోకండి అని అక్కయ్యపాలెం వాగ్దేవి స్కూల్లో భారత్‌వికాస్ పరిషత్ విశాఖపట్నం కమిటీ వారి ఆధ్వర్యంలో ఆజాదిక అమృత మహోత్సవ్ ఘర్ ఘర్ తిరంగా హర్ ఘర్ తిరంగా పేరును చక్కని దేశభక్తి కార్యక్రమం నిర్వహించడం అయినది ముందుగా వాగ్దేవి పాఠశాల భవనం పైన జెండా ఎగురవేసి వందనం సమర్పించినాము అనంతరం నిర్వహించిన సభ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన భారత్ వికాస పరిషత్ ప్రాంత అధ్యక్షులు వంకాయల సన్యాసిరాజు పాల్గొని మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకురావడంలో పరిపూర్ణమైన జీవితాలను అర్పించిన మహనీయులను వారు చేసిన త్యాగాలను మరిచిపోకూడదన్నారు. యావత్తు భారతావని గర్వించదగ్గ మహాత్మా గాంధీని జాతీయజెండా రూపకర్త పింగళి వెంకయ్యను సదాస్మరించుకోవాలన్నారు. కార్యక్రమానికి సమాధ్యక్షులుగా సంస్థ అధ్యక్షులు పంపాన వెంకటేశ్వరరావు సారధ్యం వహించగా జాతీయ స్థాయి ప్రతినిధి రమేష్‌చంద్ జైన్, క్షేత్రస్థాయి ప్రతినిధి ఎం వి వి సత్యనారాయణ బీవీపీ నారీ శాఖ కార్యదర్శి ఎం శ్రీలక్ష్మీ శైలజ, ప్రోగ్రాం కన్వీనర్ ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్, కోశాధికారి జిఎస్ వి.మాణిక్యాలరావు, తదితరులు పాల్గొన్నారు. అమృతోత్సవ్ వివిధ సంస్కృతిక పోటీలలో విజయం సాధించిన విద్యార్ధులకు బహుమతులు అందజేయడమైనది కార్యదర్శి ఎస్ సోమరాజు వందన సమర్పణతో ముగిసింది.

## ఆరిలోవలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ర్యాలీ




ఆరిలోవ, ఆగస్టు 13, ప్రభాతవార్త

స్ధానిక 13వ వార్డు పరిధిలోగల ఆరిలోవలో భారతి ఇంగ్లీసు మీడియం స్కూల్ అధినేత ఎం.వి. రావు ఆధ్వర్యంలో టిఐసీ పాయింట్ నుంచి ఆరిలోవ ఆఖరి బస్టాంట్ వరకు ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ హాజరై విద్యార్ధులతో కలిసి భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.వి.రావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్ పేరుతో వేడుకలను జరుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు అధ్యక్షులు కన్నెటీ సుబ్బారెడ్డి, వైకాపా నాయకులు పిల్లి వీర్రాజు, బేతా దుర్గారావు, బి. వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవదాయ శాఖ సహాయ కమిషనర్ శాంతి తల్లిపై ఎఫ్ఐఆర్



అల్లిపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త

ఈ ఏడాది జూలై 24వ తేదీన సాగర్‌నగర్ సమీపంలోని సాయి వింటేజ్లో జరిగిన గొడవల నేపథ్యంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కళింగిరి శాంతి ఆమె తల్లి రాజేశ్వరిపై ఆరిలోవ పోలీస్ స్టేషన్లో ఎఫ్.ఐ.ఆర్ నమోదయింది. ఐపీసీ 34, 323,448,509 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈనెల 8వ తేదీన ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. సాగర్ నగర్‌లోని సాయి వింటేజ్ ఫ్లాట్ నెంబర్ 202లో శాంతి ఆమె తల్లి కుటుంబంతో పాటు నివాసముంటున్నారు. వారు మొక్కలు పెంచడంతో ఆ మొక్కలకు పోస్తున నీరు ఉన్న వారి దిగువున నివసిస్తున్న ఆశోక్, మీనాలకు చెందిన కారు, శిల్ప పడుతోంది. దీంతో రెండు కుటుంబాల మధ్య జరిగిన మాటల వివాదం నేపధ్యంలో శాంతి, మీనాపై చేయి చేసుకున్నారు. దీంతోవారు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయగా పోలీసులు సమగ్ర విచారణ జరిపి శాంతి ఆమె తల్లి రాజేశ్వరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. శాంతి ప్రస్తుతం విజయవాడలో సహాయ కమిషనర్‌గా పని చేస్తున్నారు. ఈ కేసు మరెన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి.


**IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**

# 31 31 21, Ground & 1st Floor, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, Andhra Pradesh State.

**O.A. No. 184/2020**

Between:
Indian Bank, Rep by its Branch Manager, Seethammapeta Branch, Visakhapatnam District ... Applicant
And:
1. Mugada Sindhu, W/o. Ramesh Naidu, 2. Mugada Ramesh Naidu S/o. Suryanarayana ... Defendants

**SUMMONS TO DEFENDANTS BY WAY OF PAPER PUBLICATION**

To:
(1). Mugada Sindhu, W/o. Ramesh Naidu, R/o. Dr.No. 18 34 37, Thadiveedhi, Maharanipeta, Visakhapatnam
(2) Mugada Ramesh Naidu, S/o. Suryanarayana, R/o. Dr.No. 18-34-37, Thadiveedhi, Maharanipeta, Visakhapatnam.
1. Whereas the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m. or at such time immediately thereafter according to the convenience of Tribunal on 03.10.2022 to answer the claim.
2. A copy of the application is enclosed herewith. The copies of the annexures are also enclosed. You are directed to collect the annexure on your appearance before the Tribunal.
3. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
4. You should file your registered address and a memo of appearance when your enter appearance before the Tribunal either in person or by a Pleader/ Advocate duly instructed.
5. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

Given under my hand and the seal of the Tribunal on this 20th day of July 2022, Visakhapatnam.

Signature of the officer
Authorized to Issue Summons

## ఘనంగా ఆజాదీకా అమృత్ మహోత్సవాలు

భీమునిపట్నం, ఆగస్టు 13 ప్రభాతవార్త



చిట్టివలస డా.బి.ఆర్. అంబేద్కర్ జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో ఈ నెల 2 నుంచి 15 వరకు ఆజాదీకా అమృత్ మహోత్సవములు నిర్వహించబడుతున్నాయి. అందులో భాగంగా 13 ఆగస్టు శనివారం నుంచి పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పీఎంసీ సభ్యులందరూ కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ వేషధారణ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం.పద్మావతి, ఉపాధ్యాయులు జి.దుర్గాప్రసాద్, డి.రమేష్, వై.వెంకటేష్, కె.లీలామణి, కె.ఇందిరా, జె.శివజ్యోతి, పాఠశాల చైర్మన్ డి.రాంబాబు పాల్గొన్నారు. దానిలో భాగంగా చిట్టివలస నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు.

## అమరవీరుల త్యాగఫలాలే దేశానికి స్వాతంత్ర్య సౌభాగ్యం

### - భీమిలి టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు

భీమునిపట్నం, ఆగస్టు 13 ప్రభాతవార్త



భావి భారత పౌరుల సౌఖ్యం కోసం నాడు ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగం కారణంగా మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని తెలుగుదేశం పార్టీ భీమిలి ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు అన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం ఆజాదికా అమృత్ మహోత్సవ్ సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని కోరాడ రాజబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మువ్వన్నెల జెండాను ఎగురవేసారు. స్వాతంత్ర్య పోరాట ఆమవీరులను స్మరించుకుంటూ ప్రతీ తెలుగుదేశం పార్టీ కార్యకర్త జాతీయ జెండాను చేతభూని కాలినడకన నినాదాలు చేసుకుంటూ భీమిలి పురవీధుల్లో తిరిగారు. ఈ సందర్భంగా కోరాడ రాజబాబు మాట్లాడుతూ ఆంగ్లేయుల చెర నుండి దేశాన్ని కాపాడటానికి భారతీయులు తిరుగుబాటు చేశారని, దేశ వ్యాప్తంగా పెల్లుబిగిన ఉద్యమానికి తలొగ్గి దేశాన్ని విడిచి పారిపోయారని అన్నారు. 1947 ఆగస్టు 15వ తారీకున భారతదేశానికి స్వాతంత్ర్యం ప్రకటన జరిగిందని కోరాడ రాజబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు, 2,7 కార్పొరేటర్లు గాడు చిన్నికుమారి లక్ష్మి, పిల్లా మంగమ్మ, మాజీ జెడ్పిటిసిలు కశిరెడ్డి దామోదరం, శరగడ అప్పారావు, మాజీ కౌన్సిలర్ చిలకా నర్సింగరావు, 1,2,4 వార్డుల పార్టీ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, బడికంఠం నీలకంఠం, పాసి నర్సింగరావు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు కురిమిన లీలావతి, నాయకులు పెంటపల్లి యోగీశ్వరావు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, కాసరపు ఎల్లజీ, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, వియ్యపు పోతురాజు, పిల్లా తాతారావు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన

భీమునిపట్నం, ఆగస్టు 13 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్క్స్‌స్కీమ్, సీడ్ మొబైల్ ఐసిటీసీ ఆధ్వర్యంలో తాటితూరు, మజ్జి పేట గ్రామాల్లో సీడ్ మొబైల్ ఐసిటీసి ద్వారా టార్గెట్ పీపుల్‌కి హెచ్ఐవి/ఎయిడ్స్ టెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొబైల్ ఐసిటీసీ కౌన్సిలర్ అర్జున్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తూ గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా రక్త పరీక్షలు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవి/ఎయిడ్స్ పైన అవగాహన కల్పిస్తూ అవసరమైన వారిని గుర్తించి 44 మందికి రక్తపరీక్షలు చేయడం జరిగింది. అదేవిధంగా కరోనాపై కూడా అవగాహన కల్పించడం జరిగిందని ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ ఎస్.ఈశ్వరరావు, ఎల్‌టి కిషోర్‌కుమార్, లింక్ వర్కర్ ఎం. జ్యోతి, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ జెండాతో విద్యార్థుల భారీ ర్యాలీ

యలమంచిలి, ఆగస్టు 13 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో శనివారం నాడు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పట్టణంలో జాతీయ జెండాను పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు దేశభక్తితో కూడిన నినాదాలు, దేశభక్తి గేయాలను ఆలపించారు. వైఎస్ఆర్ విగ్రహం వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఉజ్జ్వల భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీని సందర్భంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ ప్యాట్రిక్ దాస్, చైతన్య పాఠశాల ఏ.జీ.ఎమ్.సురేష్, ఆర్.ఎ.రమణ, డీన్ దత్తు, అసిస్టెంట్ డీన్ లోకేశ్వర రావు, ఏ.ఒ.ప్రకాష్, ఉపాధ్యాయ సిబ్బంది హాజరయ్యారు.

## వైభవంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ : ఐటిడిఏ పీఓ

పాడేరు, ఆగస్టు 13 ప్రభాతవార్త



ఆజాదీకా అమృత్ మహోత్సవం హర్ ఘర్ తిరంగాలో భాగంగా భారీ జాతీయ జెండాతో వైభవంగా ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది విద్యార్థులు, వివిధ శాఖ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులతో తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల నుంచి పాత బస్టాండ్ అంబేద్కర్ కూడలి వరకు శనివారం 400 మీ. పొడవైన జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ, జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, సబ్ కలెక్టర్ వి.అభిషేక్ జాతీయ జెండాను చేత బూని ర్యాలీలో పాల్గొన్నారు. భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు భారత స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆజాదీకా అమృత్ మహోత్సవం హర్ ఘర్ తిరంగాలో భాగంగా అన్ని శాఖల అధికారులు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఎందరో మహానుభావులు స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించి స్వేచ్ఛ వాయు ఫలాలు అందించారని వారిని స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ముందుగాను పీఓ భారత సైనికులు, కార్గిల్ యుద్ధ వీరులకు నివాళులు అర్పించి దేశ భక్తిని చాటారు. జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనివాసు మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి దేశ భక్తి తోడై దేశానికి గర్వకారణంగా నిలవాలన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పురోగతి సాధించాలని సూచించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండల రావు, ఐటిడిఏ ఏపీఓ ఎం.వెంకటేశ్వరరావు, పశుసంవర్ధక అధికారి హేమలత, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ.ఇ.జవహర్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి నంద్, ఎటిడబ్ల్యూఓ ఎల్.రజని, హెచ్ఓ శరత్, సిహెచ్ స్కూలు ప్రధానోపాధ్యాయులు రీమలి జాన్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల భవనంపై ఎగురవేసిన జాతీయ జెండా

పాడేరు, ఆగస్టు13, ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2, రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరులో 75 సంవత్సరాల భారత స్వాతంత్ర్య దినోత్సవాల ఆజాదీకా అమృత మహోత్సవం జరుగుతున్న సందర్భంలో కళాశాల ఆవరణములో, క్లాస్ రూమ్‌లో ప్రిన్సిపాల్ ఆఫీసు తదితర భవనాలపై జాతీయ పతాకమును ఎగురవేయడం జరిగిందని తెలిపారు. కళాశాల విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాసు, కళాశాల ప్రిన్సిపాల్ డా.వనం చిట్టి అబ్బాయి, కళాశాల అధ్యాపక బృందము, మోదమాంబ హైస్కూల్, అక్షర స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆజాదికా అమృత్ మహోత్సవం

### స్వాతంత్ర్య సమర యోధులు నిత్య స్మరనీయులు -బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వరరావు

పాడేరు, ఆగస్టు13, ప్రభాతవార్త




అల్లూరి సీతా రామరాజు జిల్లా, పాడేరు పట్టణంలో సంఘ్ పరివార్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా ర్యాలీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు నిత్య స్మరణీయులు అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన వారిలో ప్రధమ పాత్ర గిరిజన ప్రజలదే అన్నారు. కొమరం భీమ్, బిర్స ముండా, గాం గంటం దొర, గాం మల్లు దొర ఇలా 25 మంది గిరిజన నాయకులు స్వాతంత్ర్యం కోసం వాళ్ళ ప్రాణాలు అర్పించారు అన్నారు. గిరిజన యువత వారి ని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్య క్షులు పాంగి రాజారావు, గిరిజన మోర్చా ప్రధానకార్యదర్శి కూడ కృష్ణ రావు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మఠం శాంత కుమారి, జిల్లా ఉపాధ్యక్షులు శరభ వేమన, బీజేవైఎం నాయకులు ఏం.గోపాల పాత్రుడు, పి.మత్స్య కొండబాబు, వి.అబ్బులు, పి.రవిచంద్ర, చిన్నయ్య అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

పాడేరు, ఆగస్టు13, ప్రభాతవార్త



గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డిప్రభుత్వం పని చేస్తుందని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పాడేరు నియోజకవర్గం జి.మాడుగుల మండలం పాలమామిడి గ్రామ సచివాలయం పరిధిలోని ఏడుచావళ్లు, కుంతలం, వనబంగిపాడు, టీకుంబంధం గ్రామాల్లో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా పాల్గొని 341 గడపలను సందర్శించారు. గిరిజనులకు ఈ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును గురించి లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి ఈ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంతగానో ఉపయోగపడుతుందని కొట్టగుల్లిభాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు, పాలమామిడి సర్పంచ్ రామకృష్ణ, జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, వార్డు మెంబర్ కె.రాజారావు, వేముల రాధ, వైస్ కొర్రా స్వామి, చల్లంగి ప్రసాద్, పాంగి రామకృష్ణ, గెమ్మెలి సర్పంచ్ కొండబాబు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు కొండబాబు, మసాడి గంగరాజు, పాంగి ఆంద్రయ్య, కొర్రా శివ, వోలంగి గణపతి, యువజన నాయకులు లంకెల కళ్యాణ్, వైయస్ ఆర్‌సీపీ యువజన నాయకులు చల్లంగి ప్రశాంత్, ఎంపీటీసీ పాంగి శంకరరావు, పాలమామిడి ఉపసర్పంచ్ రామస్వామి, జల్లి విజయ్‌కుమారి (సింగర్భ) తదితరులు పాల్గొన్నారు.

## సీతమ్‌లో ఘనంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ఉత్సవాలు

మాధవధార, ఆగస్టు 13 ప్రభాతవార్త




దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ఉత్సవాలు పురస్కరించుకుని సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఉదయం మాజీ కార్పొరేటర్ పిళ్ళా విజయ్ కుమార్ జాతీయ పతాకం ఎగురవేయడంతో ఘనంగా ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. వీటిలో భాగంగా కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణ్ విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్‌సిసి క్యాడెట్లు కలసి 300 అడుగుల జాతీయ పతాకంతో గాజులరేగ వరకు వందేమాతరం, భారత్ మాతాకి జై నినాదాలతో ర్యాలీ, సైకిల్ ర్యాలీ, అధ్యాపకులకు, విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు, పాటల పోటీలు, క్విజ్ పోటీలు, వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం స్వతంత్ర టెలివిజన్, సీతమ్ కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ పిళ్ళ విజయ్ కుమార్, డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీసర్ గణపతిరావు వచ్చారు. దేశభక్తిని చాటే సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. చివరగా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేయడం జరిగినది. కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణ్, ప్రిన్సిపల్ డా.డి.వి.రామ్మూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా విద్యార్థుల ర్యాలీ

మాధవధార, ఆగస్టు 13 ప్రభాతవార్త




ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా శనివారం మురళీ మాధవ విద్యాలయం విద్యార్థులు హర్ ఘర్ తిరంగ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా దేశభక్తిని పెంపొందించేలా భారత్‌మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీని సనపల వరప్రసాద్ ప్రారంభించారు.

## ఆజాద్‌కా అమృత్‌లో టోల్ ప్లాజా కార్మికులు

నక్కపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త




ఆజాద్‌కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం వేంపాడు టోల్‌ప్లాజా కార్మికులు, ఉద్యోగులు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం పురస్కరించుకుని పరేడ్ నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాలను పట్టుకుని 75 సం.ల స్వాతంత్ర్యం సిద్ధించి అంటూ నినాదాలు చేస్తూ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. వాహనదారులకు జాతీయ జెండా విశిష్టతను తెలియజేస్తూ వాహ నాలకు జాతీయ జెండాలను అందజేశారు. మేనేజర్ చిరంజీవి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

## వేంపాడులో భారీ ర్యాలీ

నక్కపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త



ఆజాద్‌కా అమృత్ మహోత్సవంలో భాగంగా మండలంలో వేంపాడులోని విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, హెచ్ఎం కోడి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో జాతీయ జెండా (పొడవైన) పట్టుకుని వీధుల్లో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సం.లు పూర్తి కావస్తున్న సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతీ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని, ఆగస్టు 15వ తేదీ వరకు జెండా ఇంటిపై ఎగరాలని ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు, ఇవో ఆర్టీ వెంకటనారాయణలు పిలుపు నిచ్చారు. సర్పంచ్ ఏడిద నూకర త్నం, ఎంపీటీసీ కుంచే మధు, పీఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, ఉపసర్పంచ్ అయి నంపూడి అప్పలరాజు, ఎంఇవో డివిడి ప్రసాదు, కార్యదర్శులు సచివాలయ సిబ్బంది, ఎఎన్ఎంలు, నవ్య పాల్గొన్నారు.



**ఆజాద్‌కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నక్కపల్లిలో జరిగిన భారీ ర్యాలీలో ఆకర్షణీయంగా జెండాలు పట్టుకొని ర్యాలీలో పాల్గొన్న ఉద్యోగులు... పీవిపి రాజశేఖర్‌లు ఉన్న దృశ్యం (ప్రభాతవార్త, నక్కపల్లి)**

## జాతీయ జెండాలతో ర్యాలీలు

పి.ఎం.పాలెం, ఆగస్టు 13 ప్రభాతవార్త



ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా మధురవాడ దాని పరిసర ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాలతో ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సిద్ధికి కృషి చేసిన మహానుభావులను స్మరిస్తూ నినాదాలు చేశారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పి.ఎం.సి చైర్మన్లు, సభ్యులు, తల్లిదండ్రులు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అర్హత ఉంటే చాలు ప్రభుత్వ సంక్షేమ పథకం

### వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు జల్లిపల్లి మూర్తి

ముంచంగిపుట్టు, ఆగస్టు 13 ప్రభాతవార్త



ప్రాంతాలు చూడం... కులాలు చూడం... రాజకీయాలు అసలే చూడమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీ ప్రకారమే కాకుండా ఇచ్చిన దానికి మించి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం అనేది చరిత్రలోనే ఇది రికార్డు అని వైఎస్ఆర్‌సీపీ నాయకులు జల్లిపల్లి మూర్తి అన్నారు. అరకు నియోజకవర్గం ముంచంగిపుట్టు మండలం బంగారుమెట్ట గ్రామ సచివాలయం పరిధిలోని బంగారుమెట్ట, గుడిబంద, రంగనకొండ గ్రామాల్లో అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఆదేశాల మేరకు వైఎస్ఆర్‌సీపీ నాయకులు జల్లిపల్లి మూర్తి ఎమ్మెల్యే పాల్గుణతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సందర్శించిన ప్రతి గడపలోనూ ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని మూర్తి తెలిపారు. ఇంటంటా పాల్గుణకి విశేష ఆదరణ లభించిందని ఆయన పేర్కొన్నారు. వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అజాద్ కా అమృత మహోత్సవాలు జయప్రదం చేయండి : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

చోడవరం ఆగస్టు 13 ప్రభాతవార్త



భారతదేశ స్వాతంత్రం సిద్ధించి 75 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆజాద్ కా అమృత మహోత్సవాలు జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. శనివారం చోడవరంలో జరిగిన ఆజాద్ కా అమృత మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ నేపథ్యంలో ప్రధాన నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేరకు హర్, ఘర్, తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని తద్వారా జాతీయ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు నింపుకోవాలని పిలుపునిచ్చారు. ఆనాడు ఎందరో త్యాగధనుల పోరాట ఫలితం ప్రాణ త్యాగాల ఫలితం ద్వారా 1947 ఆగస్టు 15న స్వతంత్రం సిద్ధించిందని నేటికీ 75 వసంతాలు పూర్తి చేసుకుని వజ్రోత్సవాలు నిర్వహించకుండా నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాతీయ సమైక్యతను చాటుకోవాలని కోరారు. ఈ మూడు రోజులు కూడా ప్రతి ఒక్కరూ మరి ప్రోత్సాహంతో జాతీయ జెండాను ఎగరేస్తూ సమరయోధులకు దేశ నాయకులకు నివాళులర్పించాలని కోరారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో కుంటుపడుతున్న గిరిజనాభివృద్ధి

### ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంతకుమారి

అరకులోయ, ఆగస్టు 13, ప్రభాత వార్త




అఖిలభారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్ ఆదేశాల మేరకు శనివారం అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంతకుమారి ఆధ్వర్యంలో గిరిజన సాంప్రదాయ బద్ధంగా థింసా నృత్యం, భాజా భజంత్రీలతో అజాద్‌కా గౌరవ 75వ యాత్ర జరిగింది. స్థానిక ఎన్టీఆర్ మైదానం నుండి డుంబ్రిగూడ గూడ మండలము అరుకు సంతబయలు వరకు కార్యక్రమం పెద్ద ఎత్తున జరిగింది. ఈ సందర్భంగా శాంత కుమారి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో దుర్మార్గపు పాలనకు చరమగీతం పలకాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. దేశాన్ని నరేంద్ర మోడీ రాష్ట్రాన్ని జగన్ అమ్మేస్తున్నారని, ఈ పరిస్థితుల్లో మరో స్వాతంత్ర్య పోరాటం అవసరమని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ ప్రధాని నరేంద్ర మోడీ నిర్వీ ర్యం చేస్తుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల ఆస్తులు అమ్మేపనిలో నిమగ్నమయ్యారని శాంతకుమారి దుయ్యబట్టారు. గిరిజన ప్రాంతంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు కొరత గిరిజన యువతకు ఉద్యోగాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. అరకు లోయ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రావు, పి.కృష్ణ, కొర్ర కోమటి, గొల్లూరి దయానిధి, పూజారి రామారావు, వేంగడ నీలకంఠం, గొల్లూరి పద్మ, సిదారి రాధలక్ష్మి సీనియర్ నాయకులు శెట్టి భగత్ రాం, కొర్ర పోతురాజు జంపరంగి వెంకట్ బాబు, ఉబ్బేటి నాగేశ్వర రావు, కొర్రా రఘురాం, బాకా సులోచన మజ్జి ఆద్దు, జన్ని బాబురావు, సిదరీ లింగన్నపెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు మహిళలు యువత పాల్గొన్నారు.

## భారత పతాకం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా ప్రతి ఒక్కరూ శ్రమించాలి

నర్సీపట్నం, ఆగస్టు 13 ప్రభాతవార్త



భారతదేశ ప్రపంచ దేశాలకి ఆదర్శంగా నిలవాలని గిరిజన వికాస్, శ్రీ మహిళా వికాస్ మాక్స్ ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ కార్యక్రమాన్ని నర్సీపట్నం ఘనంగా నిర్వహించడం జరిగింది. నాబార్డ్ ఏజీఎం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ మహిళా వికాస్ మాక్స్ నుండి సుమారు 50 మంది మహిళా సభ్యులు, గిరిజన వికాస్ సిబ్బంది, గిరిజన వికాస్ ప్రమోట్ చేసిన ఎఫ్‌పీఓల సిబ్బందితో పాటు సుమారుగా 100 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలలో ఈ స్థాయి అభివృద్ధి సాధించటానికి ఎంతో కష్టపడ్డారని, ఆ ఫలాన్ని ఇక నుండి ప్రతి ఒక్కరికీ అందెలాగ స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాల్సిన అవసముందని ఏజీఎం అభిప్రాయపడ్డారు. నాబార్డు నుండి అనేక కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతంలో చేస్తున్నామని, అదే విధంగా దేశ ఆర్థికవృద్ధిలో మొదటిదైన వ్యవసాయాన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లేందుకు నాబార్డు చాలా శ్రమిస్తుందని, ముఖ్యంగా వ్యవసాయానికి, రోడ్డు నిర్మాణానికి, విద్యకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు నిధులు వెచ్చిస్తుందని అదే విధంగా స్వచ్ఛంద సంస్థల సహకారంతో గ్రామీణ ప్రాంత, గిరిజన ప్రాంతాల్లో పండ్ల తోటలు, వ్యవసాయాన్ని సుస్థిర అభివృద్ధి చేయటానికి నాబార్డు ఎంతో శ్రమిస్తుందని అందులో భాగంగానే ఎఫ్‌పిఓల ఏర్పాటుకు నిధులు సమకూరుస్తుందని, దేశాన్ని అభివృద్ధిపథంలో నడిపించటానికి నాబార్డ్ తన వంతు కృషి చేస్తుందని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన ఈ 75 సంవత్సరాలలో పడిన కష్టాలను అనుభవాలు మలుచుకుని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. దేశ అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు, మహిళలు దేశ భక్తులుగా మారి, దేశ అభివృద్ధికి సేవ చేస్తూ భారత దేశాన్ని ప్రపంచ దేశాల లో మొదటి స్థానంలో నిలపటానికి కృషి చేయాలని, భారత పతాకం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచేలా చేయాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం గిరిజన వికాస్ సంస్థ యొక్క సెక్రెటరీ సత్యన్నారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం అనంతరం ఎన్నో మార్పులు సంభవించాయని, నిత్యం శ్రమించడం ద్వారానే నేడు దేశం ఈ స్థాయికి చేరిందని అతిపెద్ద 5వ ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని, దాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరు కూడా శ్రమించాలి అన్నారు. దేశ భక్తిని నరనరాల్లో నింపుకుని దేశం కోసం శ్రమిస్తే అభివృద్ధి ఫలాలు మన తరువాత తరాల వాళ్ళు కూడా పొందగలుగుతారు అని తెలియజేశారు. అనంతరం గిరిజన వికాస్ కార్యాలయంపై జాతీయ పతాకాన్ని నాబార్డు ఏజీఎం చేతుల మీదగా రెపరెపలాడించారు.

## ఎగిసిన జాతీయతాభావం.. గ్రామగ్రామాన నినాదం

### పలు పాఠశాలలు, గ్రామాల్లో 'ఆజాదికా అమృత్ మహోత్సవ్'



కొయ్యూరు, ఆగస్టు13, ప్రభాతవార్త

ఆజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా కేంద్ర,రాష్ట్రప్రభుత్వాల పిలుపుమేరకు మండలంలోని పలుగ్రామాల్లోనూ, పాఠశాలల్లోనూ నిర్వహించిన జాతీయతతాభావం పెల్లుబుకింది. భారత్‌మాతాకి జై అంటూ ప్రతీఒక్కరూ జాతీయజెండాను చేతబూని స్థానికంగా జరిగిన ర్యాలీలు,కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శనివారం మండలంలోని డౌనూరులో గిరిజనసంక్షేమ ఆశ్రమపాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు హెచ్‌ఎం ప్రభుదాసు ఆధ్వర్యంలో జాతీయతాభావంతో కూడిన ర్యాలీ నిర్వహించారు. మర్రిపాలెం ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ప్రిన్సిపాల్ షేక్‌హరూన్, పిడి రమణమ్మ ఆధ్వర్యంలో విద్యార్థినులకు క్రీడాపోటీలు నిర్వహించారు.బకులూరులో మండలవైసిపి అధ్యక్షుడు జల్లిబాబులు, సర్పంచ్ పొట్టిశ్రీను గ్రామసచివాలయసిబ్బంది, వాలంటీర్లు ఆధ్వర్యంలో జాతీయతాభావ నినాదంతో ర్యాలీ నిర్వహించారు. పెదమాకారంలో గిరిజనసంక్షేమ ఆశ్రమపాఠశాల హెచ్‌ఎం దేవేశ్వర్రావు ఆధ్వర్యంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు ర్యాలీచేపట్టారు. యు.చీడిపాలెం జిటిడబ్ల్యుఆశ్రమ పాఠశాలలో స్వాతంత్రదినోత్సవం సంధర్భంగా విద్యార్థులు క్రీడాపోటీలు నిర్వహించారు. కాకరపాడు గురుకులకళాశాలలో ప్రిన్సిపాల్ సత్యరాజులు ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు ఆజాదికా అమృత్ మహోత్సవ్ ర్యాలీ నిర్వహించారు. రత్నంపేటలో బిజెపి గిరిజనమోర్చానేత అరిమెలరాజు తన ఇంటిపై జాతీయజెండాను అవిష్కరించి జాతీయ తాభావాన్ని చాటుకున్నారు. మండలంలోని ప్రతిపాఠశాలలోనూ, గ్రామసచివాలయాల పరిధిలోనూ ఈ అమృత్ మహోత్సవ్ కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశభక్తిని చాటేప్రయత్నం చేస్తున్నారు.

## ఎందుకంత రహస్యం..!

7వ పేజీ తరువాయి

నేరస్తులే పోలీసులకు చెప్పడం చర్చనీయాంశంగా మారింది. గంజాయి నేరస్తులు చేస్తున్న ఆరోపణల్లో నిజానిజాలను దర్యాప్తు చేయాల్సిన గాజువాక పోలీసులు ఈ కేసు వివరాలను గోప్యంగా ఉంచడంపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. కనీసం గంజాయితో పట్టుబడిన నేరస్తుల వివరాలను కూడా చెప్పకపోవడంతో ఈ అనుమానాలు నిజమేనని నమ్మాల్సిన పరిస్థితి. ఇదిఆ వుంచితే గంజాయి సప్లై వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సెబ్ కానిస్టేబుల్‌ను రక్షించడానికి గాజువాక పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ గంజాయి కేసులో గాజువాక పోలీసులు ఎందుకంత రహస్యం పాటిస్తున్నారు? ఎవరిని కాపాడడానికి కనీస వివరాలు చెప్పకుండా గోప్యంగా ఉంచుతున్నారో అర్థం కాని పరిస్థితి.

**అసలేం జరిగింది..!**

ఓ గంజాయి కేసులో గాజువాక పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్టు తెలుస్తోంది. వీరిద్దరికి గంజాయిని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (సెబ్)లో ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఓ కానిస్టేబుల్ అందజేసినట్టు బయటపడడంతో ప్రస్తుతం అతన్ని గాజువాక పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఈ విషయాన్ని గాజువాక పోలీసులు గోప్యంగా ఉంచి దర్యాప్తు చేస్తున్నారు. సదరు సెబ్ కానిస్టేబుల్ వ్యవహాంపై సాక్షాత్తు అక్కడి సిబ్బంది పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. కానిస్టేబుల్ స్థాయి ఉద్యోగి మూడు, నాలుగు కార్లను మెయింటైన్ చేస్తూ వాటిని వివిధ డిపార్ట్‌మెంట్‌లకు అద్దెకిస్తూ ఉంటాడని వారు అంటున్నారు. కొద్దినెలల క్రితం ఓ జీపును ఎక్సైజ్ శాఖలో చిన్నయ్య అద్దెకి పెట్టడం అప్పట్లో ఎక్సైజ్ ఉద్యోగుల్లో చర్చనీయమైంది. కిందస్థాయి ఉద్యోగి కార్లను జీపులను ఏవిధంగా మెయింటైన్ చేస్తున్నాడని అక్కడి ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. ఇటువంటి ఉద్యోగుల వలనే నర్సీపట్నం గంజాయి స్మగ్లింగ్‌కి కేంద్రంగా మారిపోయిందని విమర్శలు ఉన్నాయి. నర్సీపట్నం సబ్‌స్టేషన్ ఒకప్పుడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌గా ఉండేది. ఇప్పుడు సబ్‌స్టేషన్‌గా మారింది. ఇదే పోలీస్ స్టేషన్లో ఎక్సైజ్ సిఐగా జగన్మోహనరావు పనిచేసినప్పుడు కోర్టు కేసులకు సంబంధించిన 12 వేల కిలోల గంజాయి స్టేషన్ నుంచి అప్పట్లో మాయమవ్వడం, విషయం వెలుగులోకి రావడంతో అతన్ని సస్పెండ్ చేయడం తెలిసిందే. దీనిపై దర్యాప్తు చేసిన విచారణ అధికారి, ఆ గంజాయి హుదూద్ తుఫాన్‌లో కొట్టుకుపోయిందని రిపోర్టు రాసివ్వడంపై సాక్షాత్తూ సిబ్బంది అప్పట్లో చెవులు కొరుక్కున్నారు. అప్పటి సిఐ, ఎస్ఐ, హెచ్సీ, పీసీలే ప్రస్తుతం నర్సీపట్నం సెబ్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఉండడం గమనార్హం. సాధారణంగా గంజాయిని పట్టుకున్నప్పుడు స్టేషన్లో ఓ మూల పడేస్తూ ఉంటారని, రాత్రి డ్యూటీకి వచ్చే పీసీలు కొందరు అక్కడ ఉన్న ఒకటి, రెండు గంజాయి ప్యాకెట్లను తీసుకెళ్లి పోతూ ఉంటారని, ఇది కామన్ అని కొందరు పోలీసులు పేర్కొనడం గమనార్హం. ఇదే తరహాలో తీసుకెళ్లిన గంజాయిని, గంజాయి స్మగ్లర్లకు అమ్మేస్తూ ఉంటారని, ఆ విధంగా గాజువాక పోలీసులకు పట్టుబడిన ఇద్దరి నిందితులు సబ్ కానిస్టేబుల్ పేరును బయట పెట్టినట్టు తెలిసింది. సదరు కానిస్టేబుల్ గాజువాక పోలీసులను కూడా మేనేజ్ చేసుకొని కేసు నుంచి బయటపడడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. ఇద్దరి నిందితులికి సెబ్ కానిస్టేబుల్ గంజాయిని అందజేసిన అతని పేరును బయటపడటానికి గాజువాక పోలీసులు ఇష్టపడడం లేదు. ఏది ఏమైనా సెబ్ శాఖలో ఇంటి దొంగలు ఉండడం ఆ శాఖకు చెరగని మచ్చ ఏర్పడినట్టేనని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు రంగంలోకి దిగి ప్రక్షాళన చేయాలని ఆ శాఖలోని కొందరు ఉద్యోగులు కోరుతున్నారు.

**గాజువాక పోలీసులు తీరుపై అనుమానాలు :**

గంజాయి కేసులో దొరికిన నిందితుల వివరాలను చెప్పమని ప్రభాతవార్త ప్రతినిధి గాజువాక స్టేషన్ హౌస్ ఆఫీసర్‌ను అడుగగా నిరాకరించారు. సెబ్ కానిస్టేబుల్‌పై వస్తున్న ఆరోపణలపై వివరణ అడిగితే అటువంటిది ఏమీ లేదని బదులివ్వడంపై సదరు అధికారి తీరుపై అనుమానాలు తలెత్తుతున్నాయి. గంజాయి కేసులో నిందితులు దొరికితే హుందాగా మీడియాకు తెలియపరచాల్సిన ఖాకీలు రహస్యంగా ఉంచడం వెనుక పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి ఎందుకంత రహస్యం పాటిస్తున్నారో? ఎవరిని కాపాడడానికి ప్రయత్నిస్తున్నారో? అని పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిజంగా గంజాయి వ్యవహారంలో కానిస్టేబుల్ పాత్ర ఉన్నట్లైతే బహిర్గతం చేసి చర్యలు చేపట్టాల్సిన పోలీసులు గోప్యంగా వ్యవహరించడం పలు అనుమానాలకు సంకేతంగా నిలుస్తుంది.

## అంతరాష్ట్ర గంజాయి నిందితుల అరెస్ట్

### 48 కిలోల గంజాయి స్వాధీనం



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

అంతరాష్ట్ర గంజాయి నిందితులిద్దరిని సెబ్ అధికారులు, ఆర్పిఎఫ్ పోలీసులు అదుపులోకి తీసుకొని 48కిలోల గంజాయి, ఐఫోన్, ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. సెబ్ సర్కిల్ స్టేషన్-4 సిఐ సిహెచ్.వివిఎస్ ప్రసాద్ అందించిన వివరాల మేరకు, ఒడిశా నుంచి (సికింద్రాబాద్) తెలంగాణా రాష్ట్రానికి గంజాయిని విశాఖ రైల్వేస్టేషన్ నుంచి రవాణా చేస్తున్నట్టు సెట్, ఆర్పిఎఫ్ సిబ్బందికి సమాచారం అందింది. ఈ తరుణంలో శనివారం జ్ఞానాపురం రైల్వేస్టేషన్ ఎదురుగా గల ప్రవేశ ద్వారం దరి స్కూటర్ పార్కింగ్ ప్రాంతానికి సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తుల లగేజీ తనిఖీ చేయగా గంజాయితో ఒడిశా, గంజాం జిల్లా ప్రాంతానికి చెందిన గురు జెనా(22), పఠాన తంగి జిల్లాకు చెందిన రవీంద్రకుమార్ టెహరా (23) పట్టుబడ్డారు. వీరిద్దరూ బల్లుగన్ స్టేషన్‌లో ఒక గుర్తు తెలియని వ్యక్తి నుంచి 3 సూట్ కేస్‌లను స్వీకరించి, ఆ 3 సూట్ కేసులను సదరు వ్యక్తి పేర్కొన్న డార్క్ బ్లూ కలర్ టీ షర్ట్ ధరించి, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఎదురుగా ఆల్ఫా హోటల్ వద్ద వున్న వ్యక్తికి డెలివరీ చేయమని ఆదేశించడంతో రైలులో బయలుదేరడానికి సిద్ధమవుతుండగా ఇద్దఊ పట్టుబడినట్టు సిఐ ప్రసాద్ తెలిపారు. వీరిద్దరినీ అరెస్ట్ చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు ఆయన వెల్లడించారు. ఈ దాడుల్లో సెబ్ సిఐ సిహెచ్.వి.ఎస్.ప్రసాద్‌తో పాటు ఆర్పిఎఫ్ సిఐలు ఫరీద్ సాహా, హరిదర్శన్ శర్మ, సెబ్ ఎస్ఐ పి.శాంతిలక్ష్మి, ఆర్‌పిఎఫ్ ఎఎస్ఐ పిఎం కుమార్, హెచ్‌సి ఎన్‌రాంబాబు, కానిస్టేబుల్ సురేష్, హెచ్‌సిబి నానాజీ పాల్గొన్నారు.

### సాగరతీరంలో రంగు మారిన ఇసుక

## భయాందోళనలో ప్రజలు

7వ పేజీ తరువాయి

తీరాల్లో అత్యంత సహజంగా జరిగే ప్రక్రియ అని దీనికి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. సముద్ర తీరం వద్ద గాలులు ఎక్కువగా ఉన్నప్పుడు ఆటుపోట్లు అధికంగా ఉన్నప్పుడు హెవెవల్ మినరల్స్ తీరానికి కొట్టుకు వస్తాయని, అవి ఇసుకతో చర్య పొందినప్పుడు ఇసుక నల్లగా మారుతుంది అని చెబుతున్నారు.

## ఉత్తర నియోజకవర్గంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలు



7వ పేజీ తరువాయి

బేధాలు లేకుండా మన దేశ సమైక్యతను కాపాడుకునే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు ప్రతి ఇంటిపై మువ్వెన్నల జెండా ఆవిష్కరించే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. స్వాతంత్ర్యం కోసం ఎన్నో పోరాట పటిమలు చేసిన త్యాగజనులను గుర్తు చేసుకుంటూ మన దేశ సమైఖ్యతను కాపాడుకోవాలని, అందరికీ స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. నాటి స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితంగా మనం స్వేచ్ఛ వాయువులను పీల్చగలుగుతున్నామని ఆనాటి మహనీయుల త్యాగ ఫలితమే నేడు మనం ఎంతో స్వతంత్రంగా ఉండగలుగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు కంపా హనుక్, అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్లు సారిపల్లి గోవింద్ బర్కత్ ఆలి, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, కె వెంగలరావు, వార్డు అధ్యక్షులు పైడి రమణ, నీలి రవి, కె పి రత్నాకర్, పి సునీత, దుప్పలపూడి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు, డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు బూత్ కన్వీనర్‌లు, సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయతా భావాన్ని పెంపొందించాలి

7వ పేజీ తరువాయి

జాతీయతా భావాన్ని పెంపొందించాలన్నారు. జిల్లా కలెక్టర్ రవి పటాన్‌శెట్టి మాట్లాడుతూ, ఎన్టీఆర్ గ్రౌండ్‌లో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లాలోని రాజకీయ నాయకులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ ర్యాలీల్లో ఎంపీ సత్యవతి, ఆర్డీవో చిన్ని కృష్ణ, డీఈఓ రామలింగేశ్వరరెడ్డి, జీవీఎంసీ జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, డీఎస్పీ సునీల్, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ భీశెట్టి వెంకట సత్యవతి, పెద్ద ఎత్తున విద్యార్థులు జాతీయ పతకాన్ని చేతపట్టుకొని ఈ ర్యాలీలో పాల్గొన్నారు

## ఏపీలో మళ్ళీ వైఎస్సార్‌సీపీదే హవా

7వ పేజీ తరువాయి

6లక్షల పై చిలుకు ఉద్యోగాలు భర్తీ చేశారు. 2021-22 జాబ్ క్యాలెండర్‌లో 47465 ఉద్యోగాలు గుర్తించి అందులో 83.5శాతం పోస్టులు భర్తీ చేశారని విజయసాయిరెడ్డి తెలిపారు.

## గడప గడపకూ 'దేవన్‌రెడ్డి'

## పట్టు పెంచుకున్న 'తిప్పల' కుటుంబం!

7వ పేజీ తరువాయి

పలువురు దేవన్‌రెడ్డి వెనుక నడుస్తున్నట్టు తెలుస్తోంది. 'తిప్పల' కుటుంబంపై వున్న అభిమానంతోనే ప్రజలు రాజకీయలకతీతంగా ఆ కుటుంబం వెంట వుంటున్నట్టు తెలుస్తోంది.

**అక్కడికక్కడే పరిష్కారం..**

నియోజకవర్గం ప్రజలు ఎటువంటి సమస్యను తన దృష్టికి తీసుకొనివెళ్లినా... అక్కడికక్కడే ఆ సమస్య పరిష్కారానికి కృషిచేస్తున్నారు తిప్పల దేవన్‌రెడ్డి. అక్కడికక్కడే అధికారులతో మాట్లాడటం.. సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపట్టడం తిప్పల దేవన్‌రెడ్డికి పరిపాటిగానే మారిపోయింది. ఈ పనితీరే 'తిప్పల' కుటుంబానికి మంచి పేరు తెస్తున్నట్టు తెలుస్తోంది. ఇదిలావుండగా... రానున్న ఎన్నికల్లో టీడీపీ నుంచి పల్లా శ్రీనివాసరావును బరిలోకి దించే అవకాశముంది. 'పల్లా' అయితే... బలమైన అభ్యర్థే. ఆయన్ని 'ఢీ' కొట్టాలంటే 'తిప్పల' కుటుంబమే మాత్రం సరైన ప్రత్యామ్నాయమనే వాదన బలంగా వినిపిస్తోంది. 'తిప్పల' కుటుంబకులైతే గాజువాకను సునాయసంగా గెలిచే అవకాశముందని పలువురు వివరిస్తున్నారు.

## వైభవ్ జ్యూయలర్స్ ఆధ్వర్యంలో స్వర్ణకమలం బహూకరణ

7వ పేజీ తరువాయి

గ్రంధి సాయి కీర్తన స్వర్ణకమలంను బహూకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా వైస్ అడ్మిరల్ బిస్వజిత్ దాస్‌గుప్తా, ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ ఇఎన్‌సి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైభవ్ జ్యూయలర్స్ హోల్ టైం డైరెక్టర్ గ్రంధి సాయికీర్తన పాల్గొని మాట్లాడుతూ కళాకారులను ప్రోత్సహించడం మన బాధ్యతగా భావిస్తూ భవిష్యత్‌లో కూడా సాంస్కృతిక కళలను ప్రోత్సహించడంలో వైభవ్ సహకారం వుంటుందని తెలిపారు.

## భవిష్యత్తు తరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించాలి

7వ పేజీ తరువాయి

విధంగా చైతన్యం తీసుకురావాలన్నారు. అంతకుముందు మంత్రి ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, జీవీఎంసీ కమిషనర్ లక్ష్మీశ, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ యాదగిరి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ, శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం, కార్పొరేటర్లు సురేష్, అప్పలకొండ, రోహిణి, శశి తదితరులు పాల్గొన్నారు.

## సిటీ ఏఆర్ మైదానంలో సెర్మోనియల్ పెరేడ్ ప్రాక్టీస్





7వ పేజీ తరువాయి

తగు సూచనలు అందించారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవం వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎడిసిపి (అడ్మిన్), ఎం.ఆర్.కె.రాజు, ఎడిసిపి (ఎఆర్) కె.సుబ్రహ్మణ్యం, ఎసిపి (ఎఆర్) ఆర్.పి.ఎల్.శాంతి కుమార్ (పెరేడ్ కమాండర్) ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రాండ్ బేలో తిరంగా మిఠాయి



అల్లిపురం, ఆగస్టు 13, ప్రభాతవార్త

భారత స్వాతంత్ర 75 సంవత్సరాలు వేడుకలు సందర్భంగా గ్రాండ్ బే హోటల్లో తిరంగా మిఠాయిలు ఏర్పాటు చేస్తున్నట్లు హోటల్ నిర్వాకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మిఠాయిలు ఏ విధంగా తయారు చేస్తున్నది వివరించారు., వీటితోపాటు పంద్రాగస్టు సందర్భంగా ఈనెల 15వ తారీఖు నుంచి 12.30 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 వరకు ప్రత్యేక రుచులతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## హర్ ఘర్ తిరంగ్ జాతీయ జెండాతో..

## గురుకుల విద్యార్థులు భారీ ర్యాలీ



గొలుగొండ అగస్టు 13, ప్రభాతవార్త

అజాత్‌కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా 75వసంతాల స్వాతంత్ర్య వేడుకుల్లో గురుకుల విధ్యార్థులు జాతీయ జెండాలతో మండల కేంద్రంలో భారీ ర్యాలీ ననిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ అధ్వర్యంలో ఐదు నుండి ఇంటర్ వరకు ఉన్న విద్యార్థులతో గురుకులం నుండే జాతీయ జెండాలు చేతపట్టి కావాతు నిర్వహిస్తు ర్యాలీగా మండల కేంద్రానికి చేరుకున్నారు. 75ఏళ్ళ స్వాతంత్ర్యంలో భారతమాత సేవలు తరించిన ఏందరో మహనుభావులు త్యాగాలను గుర్తుచేసారు. భారత్ మాతాకుజై అంటూ నినాదాలతో మండల కేంద్రం హోరెత్తింది. ఇంతటి ఖ్యాతికల్గిన భారతదేశం అన్ని మతాలను సమాన భావంగా బావించి మందకు సాగుతుందన్నారు. మండల కేంద్రంతో విద్యార్థులు చేయి చేయి కలిపి వరుసు క్రమంలో నిలబడి జాతీయ నినాదాలు వినిపించారు. జాతీయ జెండాతో విధ్యార్థులు సర్కిల్ పరుగు పెడుతూ భరతమాతకు జే.అన్నారు. వందేమాతం నినాదం మన ఉపిరి కావాలని నేటి భాలలకు స్వాతంత్ర్య పోరాటం గురించి తెలియజేయాలన్నారు. అనంతరం పాఠశాలకు కవాతుతో ర్యాలీగా భయలుదేరి వెళ్ళారు. పిఇటి ఉపాధ్యాయులతో పాటు సహోపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వీరుల త్యాగాలు ఏప్పటికీ కీర్తి సిహ్నాలే : ఆర్‌డిఓ భవాని శంకర్



గొలుగొండ అగస్టు 13, ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయెదుల కీర్తి భరతమాత వడిలో ఏప్పటికీ సిహ్నాలుగా నిలుస్తునది నర్సీపట్నం అర్‌డిఏ భవానీ శంకర్ అన్నారు. అజాద్ కా అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభెత్వాలు చేపట్టిన హర్ ఘర్ తిరంగ్ క్యాక్రమంలో ఎఎల్ పురం పార్కులో ఉన్న అల్లూరి,గంటందోర సమాదులను సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. ఏందరో మహను భావులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భరతమాత భానిస సంకెళ్ళు వముక్తికి ప్రాణత్యాగం చేసారన్నారు. నాటి త్యాగాలే నేటి భరతమాత వడులో కీర్తి సిహ్నాలుగా నిలిచాయని కోనాయాడారు. భరతమాత వడిలో ముద్దుబిడ్డలను స్మరించి తరించాలన్నారు. అలాగే మన్యంలో గరిజనుల నష్టాలకు చలించిన అల్లూరి వారిని చైతన్యం చేసి బ్రిటీష్ వారిపై తిరుగుబాటు చేసారని గుర్తిచేసారు. ఈ ప్రాంతంలో అల్లూరి జరిపిన పోరాటం ఏన్నటికీ ఘనకీర్తిని చాటుతుందన్నారు. ఇక్కడ అడుగు పెట్టిన ప్రతీఒక్కరులో పోరాటాన్ని రగిస్తుదని మన్యంలో అల్లూరి నడయాడిన ప్రాంతాలను అమృత్ మహోత్సవంలో చిరకాలం గుర్తిండేలా అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రయంలో పార్కులో ఉన్న అల్లూరి కాంశ్య విగ్రహనికి,అల్లూరి తల్లి విగ్రహాలకు పూలమాల వేసి నివాళించారు. అనతరం స్మారక మందిరంలో అర్‌డిను సర్పంచ్ లోచుల సుజాత,భర్త రమేష్,ఎంపిపి గజ్జలపు మణికుమారి,పంచాయితీ కార్యదర్సులు శ్రీనివాస్,రాజేష్,సచివాలయం సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడప్యూటీ తాహశీల్థార్ అనందరావు,ఇఓ పిఅఅర్‌డి రఘరాం,మండల సర్వేర్ చినబాబు,అర్‌ఐ నాగరాజు,హరి,విఅర్‌ఓలు దారబాబు,అప్పారావు,పద్మా,ఎంపిటీసి బల్లిప్రసాద్,సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకులంలో నాడు-నేడుపై విచారణ జరగాలి



గొలుగొండ అగస్టు 13, ప్రభాతవార్త

గొలుగొండ గురుకుల పాఠశాలలో నాడు-నేడు పథకంలో చేపట్టిన పనులుపై విచారణ చేపట్టాలని దలిత టిడిపి నాయకులు నేతల నాగేశ్వరరావు డిమాండ్ చేసారు. నాడు నేడులో చేపట్టిన పనులు అసంతృప్తిగా నిలిచిపోవడమే కాకుండా పలు అవకతవకలు చోటుచేసుకన్నాయని అరోపించారు. తక్షణం విచారణ చేపట్టి నిదులు ఖర్చు వాటి వినియెగం,ఏంతమేర పనులు జరిగాయె నిర్ధారించాలన్నారు. అలాగే అరాకోర పనులకు పూర్తి స్థాయితో విచారణ జరగాలన్నారు. జియంసి బాలయెగి గురుకులంలో విధ్యార్దులకు అందించే వసతులు కూడా అసంతృప్తిగా ఉన్నాయన్నారు. నాణ్యత లేని పనులు చేపట్టి నిదులు కాజేసారని విచారణ చేపట్టి నిగ్గు తేల్చాలన్నారు. మెదటి విడతగా 61లక్షల 42వేలు ఖర్చు అయ్యాయని తెలిపారు. ఆ నిదులు అగిన పనులు జరిగాయా లేదా అని అధికారులకు ప్రశ్నిస్తున్నారు. గ్రౌండ్ ఏక్కడ ఏర్పాటు చేసారు,డార్మెంటిరీ అశుభ్రత, సిమ్మెంటు ఇంటులు పేర్చిన గోడల నుండి ఇటుకలు ఉడుతున్నాయని అన్నారు. తక్షణం విచారణకు డిమాండ్ చేసారు.

## మహా కాలభైరవ స్వామి దర్శనం.. పవిత్రం

విశాఖపట్నం, ప్రభాతవార్త

సింహాచలంలో భైరవకోనలో కాలభైరవస్వామి దర్శనం సర్వ పాప నాశినిగా భక్తులు భావిస్తారు. కాలభైరవా నమోస్తుతే... కాశీ విశ్వేశ్వరా నమో స్తుతే... ఈ కాలభైరవ స్వామి పుట్టుకకు సంబంధించిన ఆసక్తికరమైన కథ శివపురాణం ద్వారా తెలియవచ్చినది.

**కాలభైరవ ఆవిర్భావం...**

ఒకసారి శివుడు బ్రహ్మలు మాట్లాడుకుంటున్నారు. ఆ మాటలు కాస్తా వాదోపవాదాలుగా మారాయి. బ్రహ్మ దేవుడు నేను సృష్టికర్తను... పరబ్రహ్మ స్వరూపుడను.. నేను చెప్పినట్లుగానే మీరంతా నడుచుకోవాలి... అన్నాడు. దానికి శివుడు సమ్మతించలేదు. దాంతో వారి మధ్య వాదం పెరిగింది. బ్రహ్మదేవుడు శివుని తూలనాడడం ప్రారంభించాడు. శివుడి కోపం పట్టలేక హూంకరించాడు. ఆ హూంకారం నుంచి ఒక భయంకరమైన రూపం ఆవిర్భవించింది. మహోన్నత కాయముతో మూడు నేత్రాలతో, త్రిశూలము, గద, ఢమరుకం వంటి ఆయుధాలను చేతులతో ధరించి కనిపించిన ఆ మహోన్నత రూపమే శ్రీ కాలభైరవుడు. హూంకారంతో జన్మించిన కాలభైరవుడు తన జననానికి కారణం చెప్పమిన శివుడ్ని కోరాడు. శివుని ఆజ్ఞ మేరకు కాలభైరవుడు బ్రహ్మదేవుని ఐదు శిరస్సులలో మధ్యన ఉన్న ఐదవ శిరస్సును ఖండించాడు. దీనితో బ్రహ్మదేవుని గర్వం అణిగిపోయింది. తిరిగి కాలభైరవుడు శివుని చెంత నిలిచాడు. నీవు బ్రహ్మదేవుని శిరస్సును ఖండించడం వల్ల నీకు బ్రహ్మహత్యాపాతకం సోకింది. కనుక నీవు బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి తీర్థయాత్రలు చేయు... అని శివుడు సలహా ఇచ్చాడు. నీవు బ్రహ్మదేవుని శిరస్సును ఖండించడం వల్ల నీకు బ్రహ్మ హత్యాపాతకం సోకింది. కనుక నీవు బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి తీర్థయాత్రలు చేయి అని శివుడి సలహా ఇచ్చాడు.

**కాలభైరవుడు కాశీ క్షేత్రపాలకుడు..**

కాలభైరవుడు బ్రహ్మ హత్యాపతకాన్ని తొలగించుకోవడం కోసం బ్రహ్మ కపాలాన్ని చేతిలో ధరించి క్షేత్ర పర్యటన ప్రారంభించాడు. ఎన్ని క్షేత్రాలు పర్యటించినా తనకు సోకిన పాతకం విడవనందున మహావిష్ణువు వద్దకు వెళ్లి ఆయన్ను ప్రార్థించుతాడు. అందుకు కాలభైరవా నీవు శివుని పుత్రుడివి. కనుక శివునితో సమానం. బ్రహ్మదేవుని గర్వం అణచడానికి జన్మించిన వాడవు. నీవు ఎన్ని యాత్రలు చేసినా ఉపయోగం ఉండదు. నీవు కాశీ క్షేత్రానికి వెళ్ళు, కాశీక్షేత్రంలో అడుగు పెట్టినంతనే నీ బ్రహ్మహత్యాపాతకం భస్మమైపోతుంది. అని సలహా మహావిష్ణువు ఇచ్చాడు. దీంతో కాలభైరవుడు కాశీ చేరుకున్నాడు. ఆయన బ్రహ్మహత్యాదోషం పోయింది. బ్రహ్మ కపాలాన్ని కాశీలో పూడ్చి పెట్టాడు. బ్రహ్మ కపాలం పూడ్చి పెట్టిన చోట ఏర్పడిన తీర్థమే నేటి కాశీలోని కపాల మోక్ష తీర్థం. తర్వాత కాలభైరవుని చూసి శివుడు కాలభైరవా... నీవు ఇక్కడే కొలువుదీరి క్షేత్రపాలకుడిగా బాధ్యతలు చేపట్టు. ముందుగా నీకే పూజలు జరుగుతాయి. నీ తరువాతనే నాకు పూజలు జరుగుతాయి అని శివుడు పలికాడుప. దీనితో కాలభైరవుడు కాశీ క్షేరంలో కొలువు దీరి క్షేత్రపాలకునిగా పూజలందుకొంటున్నాడు.

**కాలభైరవ ఆరాధన**

కాశీ క్షేత్రాన్ని దర్శించినవారు శ్రీ కాలభైరవ స్వామిని దర్శించడంతో పాటుగా కాశీ నుంచి వచ్చిన వారు కాశీ సమారాధన చేయడం ఆచారం అయింది. కాశీ క్షేత్రానికి వెళ్లి వచ్చిన వారు కాశీ విశ్వేశ్వరస్వామి వారిని పూజించడంతోపాటు మ ఇనప వడలతో మాలను తయారు చేసే పూజానంతరం ఒక శునకమును కాలభైరవస్వామిగా భావించి పసుపు కుంకుమలు పెట్టి ఆ మాలను దాని మెడలో వేసే నమస్కారం చేస్తారు. ఈ ఏడాది డిసెంబర్ 15వ తేదీన కాలభైరవాష్టమి నాడు శ్రీ కాలభైరవస్వామి విగ్రహం లేదా చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకొని గణపతిని పూజించిన తరువాత షోడశోపచారాలతోను, అష్టోత్తరాలతోను శ్రీ కాలభైరవ స్వామిని పూజిస్తారు. మినపవడలను నైవేద్యంగా సమర్పిస్తారు. ఒకపూట ఉపవాసం చేస్తారు.

కాలభైరవ, అసితాంగ భైరవ, సంహార భైరవ, రురు భైరవ, క్రోధ భైరవ, కపాల భైరవ, రుద్ర భైరవ, ఉన్మత్త భైరవ, ఇవే కాక భీష్మ భైరవ, స్వర్ణాకర్షణ భైరవ, శంబర భైరవ, మహా భైరవ, చండ భైరవ అనే రూపాలు కూడా ఉన్నాయి. స్వర్ణాకర్షణ భైరవునిపై సహస్రనామాలు కూడా ఉండడం విశేషం.. ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసీలో ఉన్న కాలభైరవ ఆలయం చాలా ప్రసిద్ధి చెందింది.

**కాలభైరవాష్టకం పఠించడం పుణ్యప్రదం**

జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యుల వారు రాసిన శ్రీ కాలభైరవాష్టకం కూడా ఎంతో ప్రసిద్ధి చెందింది. ఇలా కాలభైరవాష్టమి నాడు శ్రీ కాలభైరవ స్వామిని స్మరించడం, పూజించడం వల్ల సకల పుణ్యఫలాలు కలుగుతాయి. శ్రీ కాలభైరవ స్వామిని పూజించడం వల్ల స్వప్న భయాలు దూరవవుతాయి. గ్రహదోషాలు తొలగిపోతాయి. కాలభైరవుడు అనగానే చాలా మంది కుక్క అని తేలిగ్గా అనేస్తారు. కాని ఆయనకు చాలా విశిష్టత ఉంది. కాలాన్ని జయించడం సాధ్యం కాకున్నా దాన్ని అనుకూలంగా మార్చుకోవచ్చు. గ్రహ బలాలను అధిగమించి అదృష్టజీవితాన్ని సంకల్ప సిద్ధిని పొందడం భైరవ ఉపాసనతో సాధ్యమని శాస్త్రాలు చెబుతున్న ఈ కాల భైరవుడిని కాశీ క్షేత్రపాలకుడిగా కీర్తించారు. ఏది సాధించాలన్నా ముందుగా ఆయన అనుమతి తీసుకోవాలని కాశీ క్షేత్ర మహిమ చెబుతుంది. సాక్షాత్తు శివుడే కాల భైరవుడే సంచరించాడని శాస్త్రాలు చెబుతున్నాయి.

## చిన్న దొడ్డిగళ్ళు విద్యార్థుల వినూత్న ప్రదర్శన

**నక్కపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త**



ఆజాద్ కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా హైస్కూల్ విద్యార్థులు శనివారం వినూత్న ప్రదర్శన నిర్వహించారు. ప్రతి ఒక్కరు జాతీయ జెండా పట్టుకుని భారతమాతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఈఓఆర్డి వెంకట్ నారాయణ ఎంఈఓ డివిడి ప్రసాద్ మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు ఎంపిటీసీ తోటమని సర్పంచ్ చంద్రరావు తదితరులు ర్యాలీలో పాల్గొని 75 సంవత్సరాలు స్వాతంత్రం వచ్చి చేరుకోవడంతో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ సచివాలయ సిబ్బంది హైస్కూల్ హెచ్ఎం అప్పారావు పలు ఉపాధ్యాయులు ఉన్నారు.

## నక్కపల్లిలో భారీ ర్యాలీ

### తరలివచ్చిన రాజకీయ పక్షాలు - ప్రతి ఇంటికి జాతీయ జెండా



**నక్కపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త** ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం నక్కపల్లిలో ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవో ఆర్డీ వెంకటనారాయణ, తహశీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రి, పంచాయితీ కార్యదర్శి పీవిపి రాశేఖర్‌లు ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ పట్టణంలో పెద్దఎత్తున సాగింది. నక్కపల్లి కాంప్లెక్స్ వద్ద ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఎంపిటీసీ వీసం దేవి, ఉపసర్పంచ్ వీసం రాజులు ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. కాంప్లెక్స్ నుంచి మొదలైన ర్యాలీ జాతీయ రహదారి మీదుగా ఉపమాక జంక్షన్ కలుపుకుని అద్దాల వీధి, కొత్తపేట, టీచర్స్ కాలనీ, జిజె కళాశాల వరకు సాగింది. జాతీయ జెండా పట్టుకుని భారతీయతను ప్రతీ ఒక్కరూ చాటాలని నినాదాలు చేశారు. పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ముఖ్య భూమికగా ర్యాలీలో జాతీయ నాయకుల ఫొటోలు పెట్టుకుని పాల్గొన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సం.లు పండుగను ప్రతీ ఒక్కరం చేసుకునే భాగ్యం కలగడం ఎంతో ఆనందంగా ఉందని, భారతీయతను ప్రతీ ఒక్కరూ చాటాలని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి జాతీయ జెండాలను ఎగురవేశారు. టీడీపీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో కోసూరి శ్రీను, వ్యాపారవేత్త కక్కిరాల సురేష్ మాజీ జెడ్పీటీసీ కొప్పిశెట్టి కొండబాబు, మాజీ ఉపసర్పంచ్ దేశెట్టి గంగానాగేశ్వరరావు, కర్రి బాబ్జీ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీ, వరహాలు బాబు, అల్లాడ తాతారావు, ఎల్లేటి సత్యనారాయణ, పెదిరెడ్డి రమేష్, మేడేటి శంకర్, ముద్దా శ్రీను, ఎంఇవో డివిడి ప్రసాదు, హెచ్ఎంలు బి.పుష్పరాగం, రాణిలలిత, కేజీబీవీ ప్రిన్సిపాల్ త్రివేణి, పలువురు ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది కొల్లి అశోక్, వాసపల్లి హేమ మహిళా పోలీసులు సునీత, పద్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్‌లు, దేవర వెంకట సత్తయ్య, కొప్పిశెట్టి వెంకటరమణ పాల్గొన్నారు.

## గృహాలపై జాతీయ జెండాలు



**నక్కపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త** ఆజాద్‌కా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన నక్కపల్లిలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వాతంత్ర్యం వచ్చి 75 సంలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండా అనే నినాదంతో శనివారం ఇంటింటికి జాతీయ జెండాలను ఎగురవేశారు. ఎక్కడో జరిగితే చూసేవాళ్లను కాని మా జాతీయ జెండా మా ఇంటిపైకి రావడం సంతోషంగా ఉందంటూ పల్లెవాసులు ఆనందంతో అధికారులు ఆనందం వ్యక్తం చేశారు. ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవోఆర్డీ వెంకట నారాయణలు, కార్యదర్శి పివిపి రాజశేఖర్ ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు కొల్లి అశోక్, వాసపల్లి హేమ, వెంకటేష్, మహిళా పోలీసులు సునీత, సింగం శెట్టి పద్మలు ఉన్నారు.

## జాతీయ రహదారిపై ర్యాలీ

**నక్కపల్లి, ఆగస్టు 13 ప్రభాతవార్త**



ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జాతీయ రహదారిపై శనివారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా వైకాపా నాయకులు జాతీయ జెండాలను పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శీరం నర్సింహమూర్తి, గొర్ల బాబూరావు, లొడగల చంద్రరావు, జనపరెడ్డి శేషారత్నం, బొల్లంబల్లి, యలమంచిలి తాతబాబు, నల్లల రామకృష్ణ, గొర్ల నర్సింహమూర్తి, అల్లు రమణ, సూరకాసుల గోవింద, రెడ్డి వరహాలు, గొర్ల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



**పెదబయలు, ఆగస్టు 13 ప్రభాతవార్త** అల్లూరి సీతారామ రాజు జిల్లా, పెదబయలు మండలం హెడ్ క్వార్టర్లో భారతదేశ స్వాతంత్ర్య సిద్ధించి 75 సంవత్సరాలు కావస్తున్న నేపధ్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని శనివారం పెదబయలు పోలీస్ స్టేషన్ ఎస్సై ఇన్‌ఛార్జి అయినా మంచంగి పుట్టు ఎస్సై రవీంద్ర కుమార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ ఎఫ్ పార్టీ డీఎస్పీ పి.చర్చన్ రాజా, ఏపీ ఎస్పీ పార్టీ ఆర్ఎస్ఐ లోకేష్, వారి సిబ్బంది, పెదబయలు ఎస్టీ అన్వాస్ స్కూల్ స్టూడెంట్స్ సిబ్బంది, బాయ్స్-1, బాయ్స్-2 స్కూల్ స్టూడెంట్స్ ఉపాధ్యాయులు పాల్గొని హర్ గార్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతి భారతీయుని హృదయంలో స్వాతంత్రోద్యమ స్ఫూర్తి ఉప్పొంగేలా పెదబయలు పెట్రోల్ బంక్ నుండి సీతగుంట జంక్షన్ వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## మాడుగులలో స్వతంత్ర స్ఫూర్తినిచ్చే 75 అడుగుల త్రివర్ణ పతాకం ప్రదర్శన



**మాడుగుల ఆగస్టు 13, ప్రభాతవార్త** భారతదేశానికి స్వతంత్ర సిద్ధించి 75 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో దేశంలో నిరాడంబరంగా ఆజాద్‌కా అమృత మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఈనెల 13 నుంచి 15 వరకు జాతీయ పతాకం రెపరెపలాడాలని ఆదేశించారు. ఇందులో భాగంగానే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రారంభించారు. శనివారం మాడుగులలో దేశానికి స్వతంత్రం సిద్ధించి 75 వేలు పూర్తవుతున్న నేపథ్యంలో 75 మీటర్ల త్రివర్ణ పతాకాన్ని గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో యావత్ మాడుగుల ప్రజలు విద్యార్థులు ఉపాధ్యాయులు రాజకీయ నాయకులు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని దేశ నాయకులకు స్థానిక సమరయోధులకు జేజేలు కొడుతూ నినాదాలు అర్పించారు. అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులు స్వాతంత్ర్య స్ఫూర్తిని అందిస్తూ వివిధ రకాల గేయాలు ఆలపించారు. ఇదే స్ఫూర్తితో ఈ నెల 14వ తేదీ మధ్యాహ్నం కూడా మాడుగుల పురవీధులలో పెద్ద ఎత్తున జాతీయ పతాకాన్ని ఊరేగించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పి.రామధర్మజ, గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, బిజెపి సీనియర్ నాయకులు పుట్ట గంగయ్య ఆర్బీకే చైర్మన్ కే.శేఖర్ సొసైటీ మాజీ అధ్యక్షుడు పుట్ట మురళి, వాసవి క్లబ్ అధ్యక్షుడు పుట్ట బలరాం, మన్యం జ్యోతి సేవా సంఘం అధ్యక్షుడు మండల సతీష్, భారత నిర్మాణ సేవా సంఘం ప్రతినిధి జి.మహేష్‌తో పాటు వివిధ పాఠశాలలు కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయులు వివిధ సంఘాల ప్రతినిధులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.



## గిరిజనులకు కనీస సదుపాయాలు కరువు

### ఉమెన్ రైట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి

**పెదబయలు, ఆగస్టు 13 ప్రభాతవార్త**

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి అవుతున్నప్పటికీ విశాఖ ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులకు కనీస సదుపాయాలు కల్పించడంలో నాటి నేటి ప్రభుత్వాలు విఫలమైందని ఉమెన్ రైట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంబిడి కృష్ణవేణి తెలిపారు. గిరిజన ప్రాంతంలో కనీస సదుపాయాలు రహదారి మంచినీరు విద్య వైద్యం లేక అనేక మంది గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కొన్ని గ్రామాలకు మంచినీటి సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నేడు జగనన్న ప్రభుత్వంలో ప్రజల కష్టాలు తీరుతాయి అనుకుంటే అందని ద్రాక్ష పుల్లన అన్నట్టుగా ప్రభుత్వ హామీలు అమలులో విక్రమ్ అమలు చేయడంలో విఫలం అయింది. అనేక గ్రామాలలో విద్యుత్, వైద్యం విద్య అందు బాటులో లేక చదువుకునే స్థాయిలో ఉన్న చిన్నారులు బాలకార్మికులుగా మిగిలిపోతున్నారు. అలాగే గర్భిణీలు వైద్యం అందక అనేక కష్టాలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వాలు స్పందించి గిరిజన ప్రాంతంలో పూర్తిస్థాయి మంచినీరు రహదారి విద్యా వైద్యం సౌకర్యాలు కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు : ఎమ్మెల్యే

**ముంచంగిపుట్లు, ఆగస్టు 13 ప్రభాతవార్త**



అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని జగనన్న పాలనలో మన్యం ప్రాంతంలో సంక్షేమ స్వర్ణ యుగం నడుస్తుందని అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. మండలంలో గల బంగారుమెట్ట పంచాయితీ కేంద్రంతో పాటు తుర్భపల్లి, రంగన్నకాండ, కుజభంగి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 182 గడపలకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఫాల్గుణ, అధికారు లు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి అమ్మా మీ పిల్లలు చదువుకుంటున్నారా... అమ్మఒడి వస్తుందా... రైతు భరోసా వస్తుందా... అవ్వా మీకు ఒకటో తారీకుకు పింఛన్ వస్తుందా అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నదీ, లేనిదీ గిరిజనులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి సందేశంతో కూడిన బుక్‌లెట్‌ను లబ్ధిదారులకు పంపిణీ చేసి ప్రభుత్వం నుంచి పొందిన పథకాలను వివరించారు. గ్రామాల్లో గిరిజనులంతా ఎమ్మె ల్యేకు పూలమాలలు వేసి బ్రహ్మరథం పట్టారు. జై జగన్ అంటూ నినాదాలు చేశారు. పథకాలు సక్రమంగా అందుతున్నాయని, గతంలో పంచాయితీ కేంద్రాలకు వెళ్లి పథకాలు పొందేవారమని ఇప్పుడు నేరుగా ఇంటికే పథకాలు అందుతున్నాయని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. భారీగా కురు స్తున్న ఎమ్మెల్యే ఫాల్గుణ, అధికారులు, ప్రజాప్రతినిధులు గడప గడప కార్యక్రమం గొడుగులు పట్టు కునే కొండ ప్రాంతానికి కాలినడకన నడిచి వెళ్లి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఫాల్గుణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నా రని, గతంలో ఎన్నడూ లేని విధంగా అరకు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసు కుపోతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చి పాలకుడిలా కాకుం డా ఒక సేవకుడిలా ప్రజలకు జవాబుదారీ తనంతో పని చేస్తానని అన్నారు. ప్రతీ గ్రామానికి రోడ్లు, తాగునీరు, వైద్యం, విద్య, విద్యుత్ వంటివి ఈ మూడేళ్ల పాలనలోనే అందించామన్నారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ ఎస్.భాగ్యవతి, ఎంపీడీవో ఏవివికుమార్, తహశీల్దార్ నర్సమ్మ, ఎస్ఐ రవీంద్ర, ఏపీవో సూరిబాబు, ఏపిఎం దేవమంగ, ఎటిడబ్ల్యూవో స్వర్ణలత, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.సూర్యనారాయణ, వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, సర్పంచ్‌లు రమేష్, రత్న, ఎంపీటీసీలు కొండమ్మ, కమల, వైసీపీ మండల నేతలు జగబంధు, జెవిఎన్‌మూర్తి, కొండలరావు, పులిరాజు, జయదేవ్, దామోదరం, జగన్నాథంలతోపాటు సచివాలయ సిబ్బంది, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటా త్రివర్ణ పతాకంపై అవగాహన ర్యాలీ

**ముంచంగిపుట్టు, ఆగస్టు 13 ప్రభాతవార్త**



మండలంలో గల బంగారుమెట్ట పంచాయితీ కేంద్రంలో సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో భారత స్వతంత్ర్య అమృత మహోత్సవంలో భాగంగా ఇంటింటా త్రివర్ణ పతాకంపై అవగాహన ర్యాలీని శనివారం నిర్వహించారు. ఈ ర్యాలీలో అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ జాతీయ జెండాలను పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. ఈ పతంగ్ ర్యాలీని స్థానిక సచివాలయం నుంచి పురవీధుల గుండా సాగింది. భారత్ మాతాకి జై వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. మండలంలో 23 పంచాయితీల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువతీ యువకులు, విద్యార్థులు, చిన్నారులు విభిన్న రీతిల్లో జాతీయ జెండాలతో దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, ఎంపీడీవో ఎవివి కుమార్, తహశీల్దార్ నర్సమ్మ, వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, సర్పంచ్‌లు రమేష్, రత్న, ఎంపీటీసీలు, కొండమ్మ, కమల, వైసీపీ నేతలు అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## ఫ్రీడమ్ ఫైటర్స్ ఎక్సహిబిషన్

**విశాఖపట్నం, ఆగస్టు 13 ప్రభాతవార్త**



ఆజాద్‌కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా ఏపీఎస్సార్టీసీ మద్దిల్లపాలెం బస్సు స్టేషన్లో అసోసియేట్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ (ఎఎస్సార్టియు) ఢిల్లీ వారు తయారు చేసిన ఫ్రీడమ్ ఫైటర్స్ ఎక్సహిబిషన్‌ను శనివారం ఏపీఎస్సార్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయనగరం జోన్ సి.రవికుమార్ ప్రారంభించారు. విశాఖపట్నం జిల్లా ఐ/సీ రీజినల్ మేనేజర్ బి.అప్పలనాయుడు డిసీటీఎం సత్యనారాయణ, డిఎం వాటైర్ల గంగాధర్, అమరసింహ సూపెర్వైసోర్స్, డ్రైవర్స్, కండక్టర్స్ మెకానికల్ సిబ్బంది, ప్రయాణికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మం ఈ నెల 15 నుండి 20 వరకు ప్రదర్శించబడునని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## లోక్ అదాలత్‌లో 677 కేసులు పరిష్కారం

**యలమంచిలి, ఆగస్టు 13 ప్రభాతవార్త**




యలమంచిలి శనివారం స్థానిక కోర్టు పరిధిలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. స్థానిక సీనియర్ సివిల్ జడ్జ అయినా ఏ.సాయి కుమారి, జూనియర్ సివిల్ జడ్జ్ స్వాతి భవాని అదనపు జూనియర్ జడ్జ్ రాఘవేంద్రరావు వారి సమక్షంలో లోకదాలత్ నిర్వహించారు. ఇందులో 677 కేసులు పరిష్కరించబడ్డాయని తెలిపారు ఈ కార్యక్రమంలో లోకదాలకు సభ్యులు న్యాయవాదులు కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

## ఎం.కోడూరులో విజయవంతమైన వైద్య శిబిరం

**మాడుగుల ఆగస్టు 13 ప్రభాతవార్త**



మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. అనకాపల్లి ఉష ప్రేమ్ ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ మనీషా వారి సిబ్బంది సేవలు అందించారు. మొత్తం 156 మంది రోగులను తనిఖీ చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వారికి సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు గొల్లవిల్లి రాజేష్, స్థానిక ప్రతినిధులు చింత వెంకటనారాయణమూర్తి, పడాల అప్పలరాజు, పాల సంఘం అధ్యక్షుడు గొలవెల్లి సత్యారావు, నీటి సంఘం అధ్యక్షురాలు కలిమి గౌసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష గాజుల వ్రతము

**మాడుగుల ఆగస్టు 13 ప్రభాతవార్త**



మాడుగుల గ్రామంలో శనివారం జాగాని వెంకటరమణ గృహంలో వనిత క్లబ్ అధ్యక్షురాలు జగన్ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన లక్ష గాజుల వ్రతం ఘనంగా జరిగింది. తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకు ఏకధాటిగా నిర్వహించిన ఈ వ్రతంలో వనితలు పాల్గొని లక్ష గాజుల వ్రతాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా సౌభాగ్యం కోసం, సంపూర్ణ ఆరోగ్యం కోసం కోసం, లోక కళ్యాణార్థం నిర్వహించిన ఈ వ్రత కార్యక్రమానికి మహిళలతో పాటు ఎంపీపీవీ రామధర్మజ, సర్పంచ్ ఎడ్ల కళావతి, వాసవి క్లబ్ రీజనల్ చైర్మన్ ఎస్.శ్రీనివాసరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు పి.బలరాం జగన్ వెంకటరమణ (నానాజీ) కుటుంబ సభ్యులు, అపురూప సాయి కుమార్ వారి సోదరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**చోడవరం, ఆగస్టు 13 ప్రభాతవార్త**



చోడవరం పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ చోడవరం మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బత్తుల తాతయ్యబాబు రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు 75 సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో భారీగా ర్యాలీ నిర్వ హించారు. ముందుగా చోడవరం పార్టీ ఆఫీసులో జాతీయ పతాకాన్ని మాజీ ఎమ్మెల్యే రాజు ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, పట్టణ అధ్యక్షులు దేవర పల్లి వెంకట అప్పారావు, దేవర రవి కుమార్, ఎంపీటీసీ రూపా దేవి చిన్న, ఎల్ఐసి వెంకట్రావు, వార్డు మెంబర్ పట్నాల సంతోష్, గునూరు ముత్యాల నాయుడు, పప్పు శ్రీనివాస్, ముడుసు గోవిందా, వెంకట స్వామి నాయుడు, శేషు, అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా



**చోడవరం ఆగస్టు 13 ప్రభాతవార్త** అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలో ఉన్నటువంటి గణేష్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆజాదిగా అమృత్ మహోత్సవం పండుగలో భాగంగా భారతీయ ఆర్మీ అగ్ని వీర్ ఉద్యోగాలకి శిక్షణ పొందుతున్నటువంటి భవిష్యత్తు జవాన్ల ద్వారా జాతీయ జెండాపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వందేమాతరం, భారత్ మాతాకి జై, జై భారత్ అంటూ నినాదాలు చేస్తూ చోడవరంలో పలు వీధులలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. జాతీయ జండా పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ చేతుల మీదుగా ఉచితంగా జాతీయ జండాలు పంపిణీ చేయడం జరిగింది. చోడవరం మెయిన్ రోడ్‌లో ఈ ర్యాలీ చూసిన జనాలు ఉత్తేజంతో వారు కూడా భారత మాతాకీజై అంటూ నినాదాలు చేయడం గర్వించదగ్గ విషయం.

## ఉషోదయ ఆధ్వర్యంలో ఆజాద్‌కా అమృత్ మహోత్సవాలు

**చోడవరం, ఆగస్టు 13 ప్రభాతవార్త**



నేడు మనం అనుభవిస్తున్న ఫలాలు మనకు స్వాతంత్ర్యం సాధించి పెట్టిన అనేక మంది మహావీరుల త్యాగఫలితమే అని అనకాపల్లి జిల్లా డీఎస్పీ బి.సునీల్ తెలిపారు. ఉషోదయ విద్యా సంస్థల్లో ఘనంగా ఆజాదీకా అమృత్ మహోత్సవ్, ఉషోదయ విద్యా సంస్థలు స్థాపించి 20 వసంతాలు అయిన సందర్భగా ర్యాలీ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉషోదయ విద్యా సంస్థల చైర్మన్ జర్రిపోతుల రమణ, కరస్పాండెంట్ జె.కృష్ణకుమారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బ్రిటిష్ వారి చెరనుంచి మనల్ని రక్షించడానికి స్వాతంత్ర్య ఉద్యమంలో విద్యార్థులే కీలక పాత్ర పోషించారు. చోడవరం ప్రాంతం నుంచి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న రాజు వెంకటపతిరాజు, అనేకమంది అసువులు బాసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకర్షణగా ఉషోదయ కాన్సెప్ట్ స్కూలు విద్యార్థులు వేసిన స్వాతంత్ర్య సమరవీరుల వేషధారణలు, చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉషోదయ కాన్సెప్ట్‌స్కూల్, జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణ కన్నా డర్టీ ఎంపీ జగన్‌కు ఎక్కువయ్యారా : మాజీ ఎమ్మెల్యే

**చోడవరం, ఆగస్టు 13 ప్రభాతవార్త**



గోరంట్ల మాధవ్ న్యూడ్ వీడియో భాగోతంపై దేశమంతా కోడై కూస్తోందని అయినా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి డర్టీ ఎంపీనే ఎక్కువయ్యారా అని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి తన నేరాలను సమర్థించుకునేందుకు ఒక గ్యాంగ్‌ను ఏర్పాటు చేసుకోవడం కోసం మద పిచ్చిగాళ్లను అరగంట, గంట మంత్రులను, లిక్కర్ ల్యాండ్ శాండ్ డాన్‌ను రక్షించుకుంటూ వస్తున్నారని మాఫియాలను, కిరాతకులను సమర్థించే జగన్మోహన్ రెడ్డి వైఖరి వల్లే మహిళలపై అత్యాచారాలు, హత్యలు, భౌతిక దాడి ఘటనల్లో ఏపీ దేశంలోనే 2వ స్థానానికి చేరిందన్నారు. గోరంట్ల గలీజు వ్యవహారంపై నేషనల్ ఉమెన్ కమిషన్ స్పందించినా చర్యలు తీసుకోవాలని పంజాబ్ ఎంపీ లేఖ రాసినా జగన్ రెడ్డి మాత్రం ఎందుకు స్పందించడంలేదని దేశ వ్యాప్తంగా రాష్ట్ర పరువు తీసేశారని అన్నారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా గోరంట్లపై చర్యలు తీసుకోవాలని మహిళల భద్రతను గాలికి వదిలేసిన జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు వైఖరికి నిరసనగా మహిళలంతా వారికి తోచిన రీతిలో నిరసనలు తెలియజేయాలని కోరారు.

## లక్ష్మీపురంలో ఆకట్టుకున్న అజాద్ కా అమృత మహోత్సవాలు

**చోడవరం ఆగస్టు 13 ప్రభాతవార్త**



దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆజాద్ కా అమృత మహోత్సవాలలో భాగంగా శనివారం చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామంలో ఉత్సవాలు మిన్నంటాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వాసు మాస్టారు ఆధ్వర్యంలో గ్రామంలో పెద్ద ఎత్తున విద్యార్థులు పుర ప్రజలతో ప్రదర్శన నిర్వహించారు. మరో పక్క భరతమాత వేషధారణలు, దేశ నాయకుల వేషధారణలతో ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి జై భారత్ భారత్ మాతకు జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆనాటి అమరవీరుల త్యాగ ఫలితంగా సిద్ధించిన స్వతంత్ర భారతావని ఈ యాడాది వజ్రోత్సవాలు నిర్వహించుకుంటుందని కాబట్టి ప్రతి ఒక్కరు జాతీయ స్ఫూర్తిని నింపుకొని ప్రతి ఇంటిపై ప్రతి పథకాన్ని ప్రదర్శించాలని గ్రామ పెద్దలు కోరారు. ఈ సందర్భంగా గ్రామ ప్రధాని గోడలలో 75 వసంతాలు పేరుతో ఏర్పాటుచేసిన మానవహారం చూపర్లను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిరిసోల్ల ఆది గణపతి నాయుడు, మాజీ సర్పంచ్ ఎస్ సత్యారావు, ఎంపీటీసీ చంద్రన్న వీరన్న, షేక్ రెహమాన్, స్కూల్ కమిటీ చైర్మన్ బుతనాధుని రామారావు, వాట్సాప్ ఉపాధ్యాయులు సుమారు 600 మంది విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
ఆదివారం 14 ఆగస్టు 2022

## కొత్తూరులో కెరటంలా ఉప్పొంగిన దేశభక్తి



**కొత్తూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త :** జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని, దేశ ఔన్నత్యాన్ని ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ కాపాడాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఎంపిపి బి.చిన్నమ్ముడు, ఎస్.సూర్యచంద్రమౌళి, ఎస్.సావిత్రిలు సంయుక్తంగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది సంయుక్తంగా జాతీయ జెండాను ఎగురవేస్తూ నినాదాలు చేశారు. అనంతరం నివగాం రోడ్డులో భారీ ర్యాలీ చేపట్టి ప్రతిషాపుకు జాతీయ జెండా పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ప్రతినిధి గోగుల వరప్రసాద్‌నాయుడు, మండల వైస్ ఎంపిపి యల్.తులసీవరప్రసాదరావు, జెడ్పీటిసి ప్రతినిధి కామక త్రినాధరావు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడలా లక్ష్మణరావు, కొత్తూరు 2 ఎంపిటిసి ప్రతినిధి గండివలస ఆనందరావు, సర్పంచ్‌లు, వైకాపా నేతలు, తెదేపా నేత తొంపల తిరుపతిరావు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఆజాదికా అమృత్ మహోత్సవ్ పోటీలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త :** ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో స్వాతంత్ర్య సమర వీరుల నినాదాల పోటీ, దేశభక్తి గీతాలు మరియు నాట్యప్రదర్శన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జోహార్‌ఖాన్, హెచ్‌ఎం రషీదా సుల్తానా, ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, మేనేజర్ ప్రమోద్, ఎఒ ప్రేమ్‌ఖాన్, పిఇటి కైలాస్ పండా తదితరులు పాల్గొన్నారు. రత్తకన్న మున్సిపల్ పాఠశాల ఆవరణలో 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని లలితరాణి ఆధ్వర్యంలో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం వై.లత ఆధ్వర్యంలో పిఇటి సూర్యనారాయణ విద్యార్థులకు ఖోఖో పోటీలు నిర్వహించారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం నరేంద్రనాధ్ పట్నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులు వినూత్న ఆకృతిలో స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక సన్‌రైజ్ కళాశాల ఆవరణలో జెసిఐ ఆధ్వర్యంలో 6 నుంచి 9 తరగతుల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల కళాశాల, వెంకటేశ్వర స్కూల్, జ్ఞానభారతి హెబ్రాన్ స్కూల్, సత్యసాయి, నీలకంఠేశ్వర విద్యార్థులు పాల్గొన్నారు. మున్సిపల్ కమిటీషనర్ ఎన్.రమేష్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జి.ఢిల్లేసు, ఎం.స్వరూప్, పి.సంతోష్ తదితరులు పాల్గొన్నారు. 21వ వార్డు గొల్లవీధిలో వాలంటీర్లు ఇంటింటా జాతీయ జెండాలను పంపిణీ చేశారు. అలాగే మున్సిపల్ చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి, ఈ నెల 15 వరకు నిర్వహించాల్సిన వేడుకలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషనర్ ఎన్.రమేష్, మేనేజర్ హరిమోహన్‌తో సమీక్ష సమావేశం నిర్వహించి సచివాలయం సిబ్బంది, వార్డు వలంటీర్లు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ ఉద్యోగులు భాగస్వాములు కావాలని కోరారు.

## డీజీపురంలో హర్‌ఘర్ తిరంగా ర్యాలీ



**సంతబొమ్మాళి, ఆగస్టు 13 ప్రభాతవార్త :** సంతబొమ్మాళి మండలం దండు గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఆజాద్‌కి అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ పతాకాలను చేతబూని పాఠశాల ఆవరణలో ప్రదర్శన చేశారు. అనంతరం విద్యార్థులతో దండుగోపాలపురం వీధులలో హర్‌ఘర్ తిరంగా ర్యాలీ నినాదాలు చేస్తూ నిర్వహించారు. దీనిలో భాగంగా పాఠశాలలో రోజువారి కార్యక్రమాలు వక్తృత్వం, దేశభక్తి గీతాలు ఆలాపన, జాతీయ నాయకుల వేష ధారణ వంటివి చేపడుతున్నామని తెలుపుతూ, ఇటువంటి కార్యక్రమాలు వలన ప్రజలలో దేశభక్తి కలిగి నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మికాంతం, భవాని, లక్ష్మి, చంద్రశేఖర్, సూర్యకాంతం, సునీత, పార్వతి, అరుణశ్రీ, ఉమ, చిన్నారావు, రాము, మార్కండేయులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లోక్‌అదాలత్ విధానం చక్కటి పరిష్కారం



**కోటబొమ్మాళి, ఆగస్టు 13 ప్రభాతవార్త :** భార్యభర్తలు చిన్న చిన్న విషయాలకు తగాదాలకు వచ్చి పోలీస్‌స్టేషన్‌లకు, కోర్టులకు వస్తున్నారని ఈ పరిస్థితిలో రాజీ మార్గం అనగా లోక్‌అదాలత్ విధానం చక్కటి పరిష్కారమని జూనియర్ సివిల్ జడ్జి నరసన్నపేట మరియు ఇన్‌చార్జ్ అధ్యక్షులు, మండల న్యాయసేవా సంఘం జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు న్యాయమూర్తి సి.హరిప్రియా అన్నారు. కోటబొమ్మాళి కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించి మొత్తం 507 కేసులను పరిష్కరించారు. ఈ కార్యక్రమం జాతీయన్యాయసేవాధికార సంస్థ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ జాతీయ లోక్‌అదాలత్‌ను నిర్వహించారు. ఈ అదాలత్‌లో బెంచ్ సభ్యులుగా అడ్వకేట్‌లు కింజరాపు అచ్చెన్నాయుడు, యు.తిరుమలరావులు వ్యవహరించారు. సీపాన భాస్కరరావు 2వ తరగతి మెజిస్ట్రేట్, డి.హరిప్రియ ఎపిపి, వి.అప్పలనాయుడు కార్యదర్శి న్యాయవాదుల సంఘం, ఇతర న్యాయవాదులు పల్లి వాసుదేవరావు, కృష్ణమూర్తి, పి.అర్జునరావు, పి.మోహనరావు, అలాగే కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, జలుమూరు, నౌపడ పోలీస్ అధికారులు పాల్గొన్నారు. క్రిమినల్‌కేసులు, మనోవర్తికేసులు పరిష్కరించారు.

## స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలి


### – ఆర్టీసీ డిపో మేనేజర్ దుర్గ



**వీరఘట్టం, ఆగస్టు 13 ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ ముందుకు సాగాలని ఆర్‌టిసి డిపో మేనేజర్ దుర్గ పిలుపు నిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా పింగళి వెంకయ్య జాతీయ జెండాను రూపొందించి 100 ఏళ్లు పూర్తి చేసుకున్నందున పార్వతీపురం ఆర్టీసీ డిపో ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన త్రివర్ణపతాకాన్ని ఆమె ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు చేసిన త్యాగఫలా లనే నేడు ప్రజలంతా అనుభవిస్తున్నారన్నారు. దేశభక్తి, జాతీయ భావన స్ఫూర్తితో ముందుకు వెళ్లే వారంతా గొప్ప వారేనని అన్నారు. ఆర్టీసీలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి, కార్మికులు ఇళ్లపై జాతీయ జెండా రెపరెపలాడాలని, పండగ వాతావరణంలా ఉండాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా జాతీయ జెండా గురించి వివరిస్తూ వాటి ప్రాముఖ్యతను తెలియ జెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

### భారత స్వాతంత్ర్య సమరయోధుడు

## దుక్క రాజన్నరెడ్డి




**ప్రభాతవార్త – మెళియాపుట్టి**

మెళియాపుట్టి గ్రామంలో 1898 ఫిబ్రవరి 4న దుక్క పాపన్నాయుడు, ముత్యాలమ్మ దంపతులకు మొదటి సంతానంగా జన్మించాడు. పాపన్నాయుడు గ్రామ మునసబుగా పని చేసేవారు. రాజన్నరెడ్డి పర్లాకిమిడి రాజా వారి ఉన్నత పాఠశాలలో మెట్రిక్యులేషన్ వరకు చదివారు. అప్పట్లో శ్రీకాకుళం జిల్లా చుట్టుప్రక్కల కళాశాలలు లేకపోవడంతో కాకినాడ పిఠాపురం మహరాజు వారి కళాశాలలో ఇంటర్మీడియెట్‌లో చేరారు. తన కుమారుడు ఉన్నత విద్యలు అభ్యసించాలని కలలు కన్న తల్లిదండ్రుల ఆశలకు రాజన్నరెడ్డి ప్రాణం ఇక్కడే పోసాడు. 1919వ సంవత్సరంలో కాకినాడలో మహాత్మాగాంధీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య ఉద్య మహాసభ జరిగింది. ఆ సభలో గాంధీగారితో పాటుగా ఇతర దేశ నాయకులు యువతను ఉద్దేశించి ఉపన్యాసాలు చేశారు. ఈ ఉపన్యాసాలు రాజన్నరెడ్డి మనసును ఉద్యమంవైపు మరల్చాయి. ఈ పరిస్థితిలో తల్లిదండ్రులు కూడా రాజన్నరెడ్డికి అడ్డు చెప్పలేదు. విదేశీ వస్త్రాలు వీడి, స్వదేశీ వస్త్రాలనే ధరించి దేశభక్తి చాటుకోవాలని ఈ సందర్భంగా మహాత్ముడు పిలుపునిచ్చాడు. గాంధీ పిలుపు మేరకు రాజన్నరెడ్డి మెళియాపుట్టిలో ఒక ఖాధీసంస్థను ఏర్పాటు చేశాడు. ఖాదీ ఉద్యం వ్యాప్తిలో అహర్నిశలు కృషి చేశాడు. అఖిల భారత చరక సంఘం స్థాపించి జాడుపల్లి గ్రామంలో ముదక ఖద్దరు ఉత్పత్తి, బుడితి గ్రామంలో సన్న నూలు ఉత్పత్తి కేంద్రాలను ప్రారంభించాడు. బొంబాయి, ఢిల్లీ, కలకత్తా వంటి నగరాలకు సన్ననూలు ఉత్పత్తులను ఎగుమతి చేశాడు. ఈ క్రమంలో రాజన్నరెడ్డి ఖాదీ సంస్థకు దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టాడు. మెళియాపుట్టి నుంచి పూండీ వరకు కాలినడకన బయలుదేరి వెళ్లి ఉప్పు సత్యగ్రహాన్ని చేపట్టాడు. పర్లాకిమిడి మహాజారా కృష్ణచంద్ర గజపతి నారాయణ దేవ్ రైతులకు గౌరవం ఇవ్వడం లేదని, రైతులను పట్టించుకోవడం లేదని, రాజరికం ముసుగులో ఉన్నత వర్గాలకు కొమ్ము కాస్తున్నాడని రాజావారికి వ్యతిరేకంగా రైతు ఉద్యమం నడిపాడు. వేలాది మంది రైతులను ముందుండి నడిపించాడు. రైతులకు ఎరువులు, వ్యవసాయ పరికరాలు చౌకగా అందించేందుకు మెళియాపుట్టి కోపరేటివ్ స్టోర్స్ స్థాపించాడు. రైతుల ఇక్కట్లను దృష్టిలో పెట్టుకుని శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా సహకార సంఘాలు స్థాపించడంలో కీలక పాత్ర పోషించాడు. మెళియాపుట్టిగ్రామంలో పేద పిల్లలను చేరదీసి వారికి ఆర్థిక సాయం చేసి వారి ఉన్నత చదువులకు చేయూతనిచ్చాడు. గాంధీ గారి వార్ధా ఆశ్రమంలో రాజన్నరెడ్డి మూడు నెలలు శిక్షణ పొంది చరఖా వడకడం నేర్చుకున్నాడు. ప్రతిరోజు ఒక గంట సమయం చరఖాపై నూలు వడికి ఆ నూలుతో తయారైన వస్త్రములనే ధరించిన నిజమైన గాంధేయవాది రాజన్నరెడ్డి. ప్రత్యేక ఆంధ్ర ఉద్యమంలో పాల్గొని ప్రత్యేక ఆంధ్ర గురించి పాటుపడ్డాడు. పర్లాఖిమిడి పట్టణం దాని చుట్టుప్రక్కల తెలుగు భాష మాట్లాడే ప్రాంతాలను ఆంధ్రరాష్ట్రంలోనే ఉంచాలనే సంకల్పంతో జరిగిన ఆంధ్ర ఒరిస్సా ఉద్యమంలో కూడా వీరి పాత్ర కీలకమైంది. 1936లో మెళియాపుట్టి గ్రామపంచాయతీ ఏర్పడింది. అప్పటినుంచి 1956 వరకు 20 సంవత్సరాల పాటు గ్రామ సర్పంచ్‌గా ఎదురు లేకుండా కొనసాగాడు. ప్రజలకు సేవలందించారు. 1956 జనవరి 16న రాజన్నరెడ్డి మెళియాపుట్టిలోని తన స్వగృహంలో మరణించారు.

## పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**కొత్తూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త :** రక్తదానంతో మరో ప్రాణాన్ని కాపాడవచ్చని కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సూర్యచంద్రమౌళి పిలుపు నిచ్చారు. శనివారం కొత్తూరు పోలీసుల ఆధ్వర్యంలో రాగోలుకు చెందిన జెమ్స్ ఆసుపత్రి వారి సౌజన్యంతో స్టేషన్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సూర్యచంద్రమౌళి మాట్లాడుతూ ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో 20మంది యువత పాల్గొని 20యూనిట్ల రక్తం అందించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా కొత్తూరు పోలీసుల పిలుపు మేరకు స్పందించి రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని దానం చేసిన ప్రతి ఒక్కరికీ సిఐ సూర్యచంద్రమౌళి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సిఐతో పాటు కొత్తూరు, హిరమండలం ఎస్సైలు మురపాక గోవింద, నారాయణస్వామి, మెట్టూరు బిట్2 సర్పంచ్ గూనభద్ర ఆర్‌అండ్ ఆర్ కాలనీ సర్పంచ్ యర్లంకి ధర్మారావు, పెద్దకోట సాధుబాబు, స్టేషన్ సిబ్బందితో పాటు రాగోలు జెమ్స్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా ఆజాదికా అమృత్ మహోత్సవం



**ఆమదాలవలస, ఆగస్టు 13 ప్రభాతవార్త** దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేసిన అమర వీరుల త్యాగాలు మరువలేనివని ఎపి శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశ్శాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఆజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా బాధ్యతగా నిర్వహిస్తుందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది త్యాగాలు చేశారని అటువంటి వ్యక్తులను స్మరించుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా లభించిందన్నారు. భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియపర్చడంలో మనం దరం కూడా క్రీయాశీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. కళశాల విద్యార్థులు జాతీయ జెండాలతో ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల నుంచి పట్టణంలో జాతీయ జెండా చేతబూని వందేమాతరం, జైజవాన్, జైకిసాన్ అనే నినాదంతో ముందుకు సాగారు.

## మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలి



**జలుమూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త :** మండలంలోని చల్లవానిపేట జంక్షన్ వద్ద ఉన్న వంశధార డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శాసనపురి మధుబాబు ఉత్సహంగా అజాదికా అమృత్ మహోత్సవ్, హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో మహనీయుల త్యాగాలను అనుక్షణం స్మరించుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. వంశధార డిగ్రీ కళాశాల వారు దేశభక్తి ర్యాలీలో పాల్గొన్న తీరును బట్టి చూపరులకు ఆకట్టుకుని వారిలోని దేశభక్తి ప్రస్ఫుటించి భారత్‌మాతాకి జై అనే నినాదాలతో మారుమ్రోగింది. ఈ ర్యాలీలో చెప్పుకోదగ్గ విషయం 300అడుగుల త్రివర్ణ పతాకం పట్టుకున్న విద్యార్థులు నినాదాలు చేయడం ప్రత్యేక ఆకర్షణ కలిగింది. మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు లాంటి జాతీయ నాయకులు జాతీయ స్థాయిలో పాల్గొంటే మన జిల్లాలో కూడా సర్దార్ గౌతు లచ్చన్న, గరిమెళ్ల సత్యన్నారాయణ, అందవరపు తవిటయ్య, కిల్లంశెట్టి తవిటయ్య ఇవి మచ్చుకు మాత్రమే, ఇలా ఎంతో మంది ఉద్యమంలో పాల్గొని ధన సహాయం కూడా అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాసబాబు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని మన కోసం అశువులు బాసిన మన పూర్వీకుల త్యాగాలను స్మరించుకున్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

### – గ్రామదేవత ఆలయ ప్రారంభోత్సవంలో సూర శ్రీనివాసరావు



**ఎచ్చెర్ల (ప్రభాత వార్త) :** ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎస్‌ఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సూర శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని ఎచ్చెర్ల గ్రామంలో శనివారం అసిరితల్లి, మహాలక్ష్మి ఆలయాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు కంప్యూటర్ యుగంలో మనుషులు అన్ని మరచిపోతున్నారని, కనీసం దైవ చింతన కోసం సమయం కేటాయించలేకపోతున్నారని, ఆ ధోరణి మారాలని కోరారు. ఎన్ని ఒత్తిళ్లు ఉనఆన ఆధ్యాత్మిక చింతనతోనే ఉపశమనం లభిస్తుందనే విషయాన్ని గుర్తెరిగి మసలుకోవాలన్నారు. మానవసేవే మాధవ సేవ అనే నానుడి మరవరాదని పేర్కొన్నారు. భక్తి భావంతో సన్మార్గంలో నడవాలని సూచించారు. ఈ ఆలయాల నిర్మాణానికి సూర శ్రీనివాసరావు విరాళాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు సూర శ్రీనివాసరావును దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భాస్కరరావు, రాజారావు, సూర్యనారాయణ, పెద్దఎత్తున గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాలు పంపిణీ



**సారవకోట, ఆగస్టు 13 ప్రభాతవార్త :** స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఉండాలన్న ఉద్దేశ్యంతో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శనివారం జాతీయ పతాకాలను పంపిణీ చేసినట్టు అవలంగి జెబిటి స్కూల్ కరస్పాండెంట్ మోహన్‌గాంధీ తెలిపారు.

## మెళియాపుట్టిలో ఆజాదికా అమృత్ మహోత్సవ్



**మెళియాపుట్టి, ఆగస్టు 13 ప్రభాతవార్త :** ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మెళియాపుట్టి నలంద పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు, స్వతంత్ర్య సమరయోధులు డి.రాజన్నరెడ్డి చిత్రపటానికి నలంద ప్రిన్సిపాల్ జెజెఎస్ ప్రతాప్ పూలమాలతో నివాళులర్పించారు. వారి మనవడు అయిన డి.మధుసూదన్‌రెడ్డిని ప్రిన్సిపాల్ మరియు ఆ వంశానికి ఆడపడుచు అయిన లక్ష్మిదేవిలను శాలువ, మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరపటి యోగేశ్వర్‌రెడ్డి, స్థానిక పోస్టుమాస్టర్ ఆర్.తులసికృష్ణ, ఉలాస రామారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంను నలంద ఉపాధ్యాయులు మురళీమోహన్ పాత్రో, భాస్కరరావు, ధర్మారావు, హరి, ఉపాధ్యాయిని శారద, అనిత నిర్వహించారు.

## ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరాలి : జెడ్పీటీసీ



**సంతబొమ్మాళి, ఆగస్టు 13 ప్రభాతవార్త :** స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగురవేయాలని జెడ్పీటిసి పాల వసంత రెడ్డి పిలుపునిచ్చారు. తన క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడులో దేశభక్తి, జాతీయ భావం పెంపొందే విధంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు మూడు రోజులు పాటు నిర్వహించాలని ప్రభుత్వం పిలుపునిచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.62లక్షల జాతీయ జెండాలను ప్రభుత్వం పంపిణీ జరిగిందని, దీని ద్వారా సమైక్య భారత కీర్తిని దశదిశలా చాటడానికి సర్వమానవతా సమైఖ్యతకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. అలాగే ఈ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు పతాక ఆవిష్కరణ కార్యక్రమాలు హెచ్‌ఎన్‌పేటలోని తమ వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో వేడుకగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## రాము కుటుంబాన్ని ఆదుకున్న మండల టీడీపీ బృందం




**సారవకోట, ఆగస్టు 13 ప్రభాతవార్త :** సారవకోట గ్రామం టీడీపీపార్టీ కి చెందిన అడపా రాము (49) ఇటీవల అలుదు రహదారిపైన జరిగిన వాహన ప్రమాదంలో మరణించెను. ఈ సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి ఆ కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయాన్ని టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, మరియు అధికార ప్రతినిధి సురవరపు తిరుపతిరావు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు డి.జయరాం, టీడీపీ నాయకులు కళింగపట్నం అప్పన్న, కోన వెంకటేష్, కళింగపట్నం గణేష్, జానకి, లక్ష్మణరావు, నక్క షన్ముఖరావు, పిల్లా నందకిషోర్, కోట ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## అబ్బుర పరుస్తున్న శతావధాని క్యాలెండర్



**కంచిలి, ఆగస్టు 13 ప్రభాతవార్త :** బూరగాం గ్రామానికి చెందిన గణిత అష్టావధాని మడ్డు తిరుపతిరావు తయారు చేసిన 75 సంవత్సరాల క్యాలెండర్ అబ్బురపరుస్తుంది. గణితావధాని తిరుపతిరావు 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఒకే పేజీలో 75 సంవత్సరాల కేలండర్‌ను తయారు చేశారు. ఈ క్యాలెండర్ ప్రతి ఒక్కరికి సులభంగా అర్థమయ్యే రీతిలో తయారు చేశారు. 2001 నుంచి 2075 సంవత్సరం వరకు గల ఈ క్యాలెండర్‌కున్న మరో ప్రత్యేకత పరిశీలిస్తే టేబుల్ 1లో 75 సంవత్సరాలు, టేబుల్ 2లో 12 నెలల పేర్లు, అలాగే టేబుల్ 3లో వారంల పేర్లు ఉన్నాయి. టేబుల్ 1లో కోడ్స్‌గా 75 ఇండిపెండెన్స్ డేలోని అక్షరాలను 14 కోడ్స్‌గా, టేబుల్ 2లో కోడ్స్‌గా తన గురువు అయిన డాక్టర్ డిఎస్ఎన్ శాస్త్రిగారు రీడర్ పేరులోని అక్షరాలను కోడ్స్‌గా తీసుకోవడం జరిగిందని చెప్పారు. గణితావదాని మడ్డు తిరుపతిరావు కృషిని, సృజనాత్మకతను అందరూ కొనియాడారు.

# విలన్‌గా సంగీత దర్శకుడు కోటి



సుందర క్రియేషన్స్ సమర్పణలో అభిలాష సుందర, దీపిక ఆరాధ్య హీరోహీరోయిన్లు గా రాబోతున్న చిత్రం 'పగ పగ పగ'.. వినోదా త్మకంగా సాగే క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కించారు.. డైరెక్టర్ రవి శ్రీ దుర్గా ప్రసాద్ ఈచిత్రాన్ని వినూత్నంగా రూపొందించారు.. నిర్మాతగా సత్యనారాయణ సుందర, సహనిర్మాతగా సత్యవతి ఈచిత్రాన్ని భారీఎత్తున నిర్మించారు. తాజాగా విడుదల చేసిన సినిమా పోస్టర్‌కు విపరీతమైన స్పంద న వచ్చింది. తాజాగా ఫైట్‌మాస్టర్ రామ్ లక్ష్మణ్ చేతులమీదుగా ఈమూవీ మోషన్ పోస్టర్ ను విడుదల చేయించారు.. మోషన్ పోస్టర్ చూపించిన తీరు, అందులోని డైలాగులు అందరినీ ఆకట్టుకున్నాయి.. ఇక ఈ చిత్రంతో ప్రముఖ సంగీత దర్శకుడు కోటి ప్రతినాయకుడిగా కన్పించబోతు న్నారు.. కోటి నటించిన పాత్రకు సంబం ధించిన ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ దర్శకుడు మెహర్ రమేష్ విడుదల చేశారు. ఈ ఫస్ట్ గ్లింప్స్‌లో కోటి తన డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్, లుక్‌తో అందరినీ మెప్పించారు. ఈచిత్రంలో బెనర్జీ, జీవిత నాయుడు, కరాటే కళ్యాణి , భరణి శంకర్, రాయల్ హరిశ్చంద్ర, సంతోష్, జబర్దస్త్ వాసు, ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. సంగీతం కోటి అందించారు.. త్వరలో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. విడుదల తేదీని మేకర్స్ త్వరలో ప్రకటించనున్నారు.

# ఓటిటిలో 'తమిళ్ రాకర్స్'

సినిమా విడుదలైన గంటల్లోనే వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తూ దక్షిణాది చిత్రాలకు కీడు చేస్తున్న 'తమిళ్ రాకర్స్' గురించి ప్రేక్షకులకు పరిచయం ఉంది.. వీళ్ల నెట్‌వర్క్ ఎలా పనిచేస్తుంది అనే నేపథ్యంలో ప్రముఖ నిర్మాణ సంస్థ రూపొందిన వెబ్‌సిరీస్ తమిళ రాకర్స్..ఈసినిమాలో అరుణ్ విజయ్, వాణి భోజన్ ప్రధాన పాత్రల్లో నటించారు.. అరుణ నిర్మాణ సారథ్యంలో దర్శకుడు అరివళగన్ రూపొందించారు.. సోని లివ్ ఓటిటిలో ఈనెల 19న ఈ సిరీస్ స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది.. ఈసందర్భంగా చిత్ర బృందం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు



మాట్లాడుతూ, తమిళ రాకర్స్ దక్షిణాది చిత్రాలతోపాటు బాలీవుడ్‌కు కూడ ప్రమాదకరంగా తయారయ్యారన్నారు. వీళ్లు ఎలా పనిచేస్తున్నారు.. అనే అంశాన్ని కథగా చేసుకుని ఈ వెబ్‌సిరీస్‌ను రూపొందించినట్టు తెలిపారు వాళ్లు సినిమాలను ఎలా ఫిల్మింగ్ చేస్తున్నారు. ఎలా అప్‌లోడ్ చేస్తున్నారు. వీళ్లు ఇలా కొత్త సినిమాలను వెబ్‌సైట్‌లో పెట్టటం వల్ల ఏ ప్రయోజనం ఆశిస్తున్నారు వీళ్ల నెట్‌వర్క్ ఎలా పనిచేస్తోంది.. అనే ప్రశ్నలకు ఈచిత్రంలో సమాధానం చెప్పబోతున్నామని అన్నారు.. కార్యక్రమంలో హీరో అరుణ్ విజయ్, నిర్మాత అరుణ గుహా, హీరోయిన్ వాణీ భోజన్ తదితరులు మాట్లాడారు.

# నాగ్ అశ్విన్‌చే 'లవ్' టైటిల్ లోగో

ఓ విభిన్నమైన కథ,కథనాలతో సమాజాన్నానికి దగ్గరగా రాబోతున్న సరికొత్త చిత్రం 'లవ్'.. రామరాజు, సోనాక్షి వర్మ, అభి, ప్రీతిసింగ్, శ్రీ కృష్ణ , డాక్టర్ మారుతి సకారం తదితరులు ముఖ్యపాత్రల్లో నటించారు. ఈసినిమా టైటిల్ లోగోను ప్రముఖ దర్శకుడు నాగ్‌అశ్విన్ విడుదల



చేశారు.. గిరిజన నేపథ్యంలో స్వచ్ఛమైన ప్రేమకథతో రాబోతున్న ఈసినిమా ప్రతి ఒక్కరికీ రీచ్ అవ్వాలని, అందులో భాగంగానే నేడు తాను ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేస్తున్నానని అన్నారు.. వాస్తవానికి చాలా దగ్గరగా ఈ కథ, ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇస్తుందని చిత్ర దర్శక, నిర్మాతలు చెబుతున్నారు.. టిఎంఎస్ బ్యానర్‌లో ప్రీతమ్ ఆర్ట్స్ , ఎస్ఎస్ క్రియేషన్స్ కలయికతో మహేందర్‌సింగ్, శైలజ తాటిచెర్ల, శ్రీనారాయణ నిర్మాతలుగా రూపొందించిన ఈచిత్రంలో అందరూ నూతన నటీనటులు నటించారు. శ్రీనారాయణ దర్శకత్వంలో మనస్సును హత్తుకునే ఎమోషన్స్‌తోపాటు ఆడజాతికి సంబంధించిన ఓ గొప్ప సందేశం కూడ అంతర్లీనంగా ఉంటుందని తెలిపారు.. ఈసినిమా మొత్తం అటవీ నేపథ్యంలో సాగుతుండటం విశేషం..

# మణిసాయితేజ 'మెకానిక్' ప్రారంభం



టీనా శ్రీ క్రియేషన్స్ పతాకంపై మున్నా , కొండ్రాసి ఉపేందర్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'మెకానిక్'.. ఈ చిత్రం ద్వారా ముని సహేకర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రం కంప్లీట్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో గ్రామీణ నేపథ్యంలో ఒక బర్నింగ్ ప్రాబ్లమ్ నేపథ్యంలో దీనికి దానికి పెద్ద పీట వేస్తూ సందేశాత్మకంగా రూపొందనుంది.. మణిసాయితేజ టైటిల్ రోల్ ప్లే చేస్తున్న ఈచిత్రంలో రేఖ నిరోషా హీరోయిన్‌గా నటిస్తోంది.. తనికెళ్ల భరణి, నాగ మహేష్, సూర్య, షకలక శంకర్, సంధ్యాజనక్, సునీత మనోహర్,దొరబాబు, కిరీటి దామరాజు, చిందాప్ భాస్కర్, ఘర్షణ శ్రీనివాస్, తదితరులు నటిస్తున్నారు.

# పవర్‌స్టార్‌చే 'కళాపురం' ట్రైలర్

'పలాస 1978', శ్రీదేవి సోడా సెంటర్ వంటి రా అండ్ రస్టిక్ చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించిన కరుణకుమార్ ఈసారి అందుకు భిన్నంగా కామెడీ డ్రామా కాన్సెప్ట్‌తో తెరకెక్కిస్తున్న చిత్రం కళాపురం.. ఈ ఊరిలో అందరూ కళాకారులే సినిమా క్యాప్షన్... ఆగస్టు 26న ఈచిత్రం విడుదల



కానుంది.. సాధారణ సినీ ప్రేక్షకులే కాదు.. సినీ విమర్శకులు సైతం కరుణకుమార్ డిఫరెంట్ సినిమాను ఎంపిక చేసుకుని వాటిని తెరపైకి తెస్తున్న తీరుని ఆసక్తిగా గమనిస్తున్నారు.. ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్, ఆర్ 4 ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రజనీ తాళ్లూరి, కళాపురం సినిమాను నిర్మిస్తున్నారు.. సత్యం రాజేష్, చిత్రం శ్రీను, రక్షిత్ అట్లూరి తదితరులు నటించారు.. ఇప్పటికే విడుదలైన కళాపురం సినిమా ఫస్ట్‌లుక్, టీజర్, పోస్టర్లు, సాంగ్స్ అన్నీ సినిమాపై ఆసక్తిని పెంచాయి.. ఇప్పుడీ అంచనాలను మరింతగా పెంచేలా మేకర్స్ సినిమా ట్రైలర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు.. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ఈసినిమా ట్రైలర్‌ను విడుదల చేసి యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు. ఈసినిమా మంచి విజయం సాధించాలని యూనిట్‌ను ఆశీర్వదించారు. ఓ దర్శకుడు, ఓ నిర్మాత కలిసి సినిమా చేయాలను కుంటారు.. అయితే తాను ఉంటున్న కళాపురం గ్రామంలో కొంత సినిమా షూటింగ్ చేయాలనే కండీషన్ మీద నిర్మాత సినిమాను స్టార్ట్‌చేస్తారు. అయితే డబ్బు కోసం మధ్యలో పోలీసులు, విలన్ ఎంట్రీ ఇస్తారు. అలాంటి పరిస్థితుల్లో దర్శకుడు, నిర్మాత కలిసి సినిమాను ఎలా పూర్తి చేశారనేదే సినిమా. సత్యం రాజేష్ ఇందులో డైరెక్టర్ పాత్రలో నటించారు.

# 'ఖుదీరామ్ బోస్' బయోపిక్

జాగర్లమూడి పార్వతి సమర్పణలో గోల్డెన్ రెయిన్ ప్రొడక్షన్స్ పతాకంపై రాకేష్ జాగర్లమూడి, వివేక్ ఒబెరాయ్, అతుల్ కులకర్ణి, నాజర్, రవిబాబు, కాశీవిశ్వనాథ్ నటీనటులుగా ప్రతిభావంతుడైన విద్యాసాగర్ రాజు దర్శకత్వంలో నూతన నిర్మాత విజయ్ జాగర్లమూడి నిర్మిస్తున్న స్వాతంత్ర్య సమరయోధుడు బయోపిక్ చిత్రం 'ఖుదీరామ్ బోస్'.. తెలుగు,తమిళ, మలయాళ, కన్నడ, బెంగాలీ, హిందీ భాషల్లో పాన్‌ఇండియా మూవీగా రూపొందుతున్న ఈచిత్రం శరవేగంగా షూటింగ్ పూర్తిచేసుకుంది... అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని త్వరలో విడుదల చేయటానికి మేకర్స్



సన్నాహాలు చేస్తున్నారు.. ఈసందర్భంగా ఈసినిమా టైటిల్ ఫస్ట్‌లుక్‌ను భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు..ఈసందర్భంగా ఆయన యూనిట్‌ను అభినందించారు.. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న అతి పిన్న వయస్కుడైన మొదటి స్వాతంత్ర్య సమరయోధుడు ఖుదీరామ్ బోస్. ఆయన 1889లో జన్మించారు.. అయితే ప్రసిద్ధ ముజఫర్‌పూర్ కుట్ర కేసులో బ్రిటీష్‌రాజ్ చేత దోషిగా నిర్ధారింపబడి 1908లో మరణశిక్ష విధించబడ్డారు. ఈకేసు విషయంలో జరిగిన కుట్ర విషయం చరిత్రను అనుసరించే విద్యార్థులకు బాగా తెలుసు.. ఇందులో రాకేష్ జాగర్లమూడి తొలిసారిగా నటుడిగా పరిచయం అవుతున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో అత్యుత్తమ నటన కనబరిచారు.. సంగీత దర్శకుడు మణిశర్మ చక్కటి సంగీతం అందించారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రాన్ని త్వరలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలుచేస్తున్నామని మేకర్స్ తెలిపారు.






ఈవెంట్ పిక్: నందమూరి కళ్యాణ్‌రామ్ నటించిన తాజా చిత్రం బింబిసార చిత్రాన్ని వీక్షించి వస్తున్న నటసింహ నందమూరి బాలకృష్ణ. చిత్రంలో హీరో కళ్యాణ్‌రామ్

# మంచి సినిమాలు తీస్తే ఆడియెన్స్ థియేటర్స్‌కు వస్తారు: హీరో నిఖిల్

ఎనర్జిటిక్ యంగ్ హీరో నిఖిల్, చందు మొండేటి దర్శకత్వంలో కార్తికేయ మూవీకి సీక్వెల్‌గా వచ్చిన సినిమా కార్తికేయ2.. ఈచిత్రం శుక్రవారం విడుదలైన హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది.. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు అనూహ్య స్పందన వచ్చిన సంగతి తెలిసిందే.. క్రేజీ నిర్మాణ సంస్థలు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్లపై టిజి విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ నిర్మించారు.. చిత్రంలో ముఖ్య పాత్రలో అనుపమ పరమేశ్వరన్ నటించింది.. నిఖిల్‌కు జోడీగా ఆమె నటన ఆకట్టుకుంది.. ప్రముఖ బాలీవుడ్ నటుడు అనుపమ్‌ఖేర్ ముఖ్యపాత్రలో కన్పించారు. ఈ



చిత్రం యూనిట్ నిర్వహించిన వేడుకలో తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ప్రముఖ సీనియర్ దర్శకుడు సింగీత శ్రీనివాసరావు, ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్, యంగ్ హీరోస్ సిద్ధూ జొన్నలగడ్డ, అడివి శేష్ వేడుకకు హాజరయ్యారు. సింగీతం శ్రీనివాసరావు మాట్లాడుతూ, కార్తికేయ మూవీ నిర్మాత వివేక్‌గారు వేడుకకు రావాలని పిలిచినప్పుడు నాకెవరూ తెలియదు.. ఎలా రావాలి అనుకున్నానని అన్నారు. కానీసినిమా తీసిన స్పిరిట్ నన్ను ఇక్కడకు నడిపించిందన్నారు. ఈసినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. సినిమా ఇండస్ట్రీకి క్లిష్ట పరిస్థితి వచ్చినప్పుడు సినిమాలే దాన్ని ఓవర్ కేం చేస్తుందన్నారు.. ఎటువంటి పరిస్థితులకు సినిమా ఇండస్ట్రీలొంగలేదు అని అన్నారు. మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ఆదరించాలని పిలుపునిచ్చారు.. మూడు పువ్వులు ఆరుకాయలుగా సినీ పరిశ్రమ ముందుకు వెళ్లాలని కోరారు. ఈచిత్రం మంచి హిట్ సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. హీరో నిఖిల్ మాట్లాడుతూ మంచి కంటెంట్‌తో సినిమాలు వస్తే ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లకు వస్తారని అన్నారు.. బింబిసార, సీతారామం చిత్రాలు నిరూపించాయని అన్నారు.. ఈసినిమాకు నిర్మాతలు చాలా సపోర్ట్‌చేశారని అన్నారు. అనుపమ తనకంటే అన్నింటిలో ముందు ఉందన్నారు.. స్టైనస్ డిగ్రీల చలిలో కూడ నటించిందన్నారు. ఐనాక్స్ ఆర్గనైజేషన్‌కు థాంక్స్ అని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు చందు మొండేటి, అనుపమ పరమేశ్వరన్ మాట్లాడారు.

# 'ఏయ్ బుజ్జి నీకు నేనే' ఆడియో

సంజన వరుణ్ సమర్పణలో ఎస్ఎస్ మూవీ కార్పొరేషన్ బ్యానర్‌పై నవీన్ వేరుగ, హృతికా సింగ్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం ఏయ్ బుజ్జి నీకు నేను... హీరోగానే కాకుండా ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగులు, నిర్మాత, దర్శకత్వ బాధ్యతలను నవీన్ వేరుగ నిర్వహిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం ప్రస్తుతం విడుదలకు సిద్ధంగా ఉంది.. తాజాగా ఈచిత్రం ఆడియో విడుదల వేడుకను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ ఆడియో



సిడిని ఆవిష్కరించారు.. యూనిట్‌కు అభినందనలు తెలిపారు. ఎస్‌జి కృష్ణమూర్తి, సిజి రామిరెడ్డి, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ప్రెసిడెంట్ ప్రేమ్‌కుమార్, మీలో ఒకడు దర్శకుడు కుప్పిలి శ్రీనివాస్, నటుడు దేవా తదితరులు హాజరయ్యారు.. ఈచిత్రం విజయవంతం కావాలని కోరుకున్నారు.. బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ, చిన్న సినిమాలకు మద్దతు ఇస్తే ఇండస్ట్రీ బాగుంటుందన్నారు. మరిన్ని మంచి సినిమాలు వస్తే అవకాశం ఉంటుందన్నారు. మంచి కంటెంట్‌తో ఈచిత్రాన్ని తెరకెక్కించినట్టు తెలుస్తోందన్నారు. అందరికీ ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. నవీన్‌వేరుగ మాట్లాడుతూ ఒక సినిమాకు పనిచేయటం అంటే చాలా గొప్ప విషయం అన్నారు. సినిమా అవుట్‌పుట్ చూసిన తర్వాత ఈసినిమాకు తానుపడిన కష్టమంతా మర్చిపోయానన్నారు.. అంత బాగా అవుట్‌పుట్ వచ్చిందన్నారు.. నిర్మాణ సమయంలో చాలా ఇబ్బందులు తలెత్తాయని వాటిని అధిగమించి ఇవాళ విడుదలకు తీసుకొచ్చానని అన్నారు.. వేణుగోపాల్‌గారి సహకారం మరువలేనిదన్నారు.. త్వరలో విడుదల తేదీ సంబంధిత వివరాలను తెలియజేస్తానని తెలిపారు.

# 'పోయే పోయే ఏనుగు పోయే'

పికెఎస్ క్రియేషన్స్ బ్యానర్‌పై కెఎస్ నాయక్ దర్శకత్వంలో మాస్టర్ శతాంత్, మరో ఇద్దరు చిన్నారులు ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'పోయే పోయే ఏనుగు పోయే'.. పవనమ్మాళ్ కేశవన్ నిర్మించిన ఈచిత్రంలో ఏనుగు కీలకపాత్ర పోషిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. కాగా ఈచిత్రం ఆడియో రిలీజ్ వేడుకను సెప్టెంబర్ 1న నిర్వహిస్తున్నట్టు నిర్మాత తెలిపారు. ఒక ఏనుగును చిన్న పిల్లలు ఎలా కాపాడారు? అనే కథాంశంతో ఈ చిత్రాన్ని దర్శకుడు రూపొం



దించారు.. విలన్‌కు ఒక నిధి మ్యాప్ దొరుకుతుంది.. ఆ నిధి దక్కాలంటే ఒక ఏనుగు పిల్లను బలివ్వాలని ఒక మంత్రగాడు చెబుతాడు.. ఒక ఏనుగుల వేటగాడిని కలిసి ఏనుగును సొంతం చేసుకున్న విలన్ నుంచి ఆ ఏనుగుల వేటగాడి కుమారుడు ఏనుగును ఎలా తప్పించాడు? అనేదే చిత్రంలో ప్రధాన కథాం



శంగా ఉంటుందన్నారు. బాహుబలి ప్రభాకర్,రఘుబాబు, చిత్రం శీను, తమిళ ఫేమ్ మనోబాల తదితరులు నటిస్తున్నా రు.. ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.. సెప్టెంబర్ 1న ఈచిత్రం ఆడియోను విడుదల చేసి, వెనువెంటనే చిత్రాన్ని విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# మెరిసిన మువ్వన్నెల పతాకం



**గరివిడి, ఆగస్టు 13 ప్రభాతవార్త :** ఆజాద్‌కా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ కా తిరంగా కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం గరివిడిలో జరిగిన త్రివర్ణ పతాక ర్యాలీలో పట్టణం జెండా మయమైంది. జాతీయ పతాకం మురిసిపోయింది. ప్రజలు మువ్వెన్నల పతాకాన్ని చూసి మురిసి పోయారు. జెండా పండగ ఒక సంబరంలా సాగింది. వజ్రోత్సవంతో ప్రజానీకం పులకించిపోయారు. స్థానిక అవంతీస్ సెయింట్‌థెరిసా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు వందమీటర్ల జాతీయ జెండాతో గరివిడిలో సాగిన జాతీయ పతాక ప్రదర్శన ప్రజల్ని విశేషంగా ఆకట్టుకుంది. దేశభక్తిని ప్రబోదించే నినాదాలు, దేశాభిమానాన్ని చాటుకునే వందేమాతర గీతాలతో పట్టణం మార్మోగింది. కళాశాల నుంచి గరివిడి ప్రదాన రహదారి మీదుగా పురవీధుల్లో సాగిన ర్యాలీ ప్రజల్ని ప్రభావితం చేసింది. ఈ ర్యాలీలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్, పరిపాలనాధికారి అనిల్‌కుమార్, ఎన్.సి.ఎస్ సమన్వయకర్త సత్యం, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ పాల్గొన్నారు.

**త్రివర్ణ శోభితం విద్యార్థుల్లో నిండిన దేశభక్తి :**

అమృతోత్సవాల్లో భాగంగా గరివిడి ఎంపిపి మీసాల విజయలక్ష్మి, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు నేతృత్వంలో శనివారం గరివిడిలో జరిగిన ర్యాలీ నభూతో నభవిష్యత్ అన్న విధంగా సాగింది. వేలాది మంది విద్యార్థులు, ప్రజానీకంతో 500 అడుగుల పతాకం గరివిడి ప్రదాన రహదారిలో జరిగిన పతాక ప్రదర్శన ప్రజల్ని విశేషంగా ఆకర్షించింది. వందేమాతర గీతాలతో పట్టణం మార్మోగింది. ఎం.పి బెల్లాన చంద్రశేఖర్, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో పాటు నేతలు అనేక మంది పాల్గొన్నారు. వివిద పాఠశాలలు, కళాశాలలు విద్యార్థులు పాల్గొన్నారు. కుమరాం, తాటిగూడ, రామేశ్వరీ కాలనీ పాఠశాలల్లో ఉపాధ్యాయులు గొర్లె పద్మావతి, ఎ.సత్యశ్రీనివాస్, రామారావు, సంతోషి, లక్ష్మి, వెంకటేష్‌ల ఆధ్వర్యంలో బహ్మాండమైన ర్యాలీలు జరిగాయి.

# కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులు



**పాచిపెంట, ఆగస్టు 13 ప్రభాతవార్త :** జిల్లాలో నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో మండలానికి చెందిన వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు విద్యార్థులు ప్రథమ స్థానంలో గెలుపొందారు. ఈ పోటీలు జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ ఆద్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఆగస్టు 15 పురస్కరించుకుని ఈ పోటీ న్విహించినట్లు పి.డి చిన్నారావు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు షీల్డ్‌తో పాటు మెడల్స్ మెరిట్ సర్టిఫికేట్లు జిల్లా కేంద్రంలో ఆగస్టు 15వ తేదీన గౌరవ డిప్యుటీ సిఎం రాజన్నదొర చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థులకు మెమెంటో అందజేస్తారు. అదేవిధంగా జిల్లాస్థాయిలో నిర్వహించిన పరుగుపందెంలో పాచిపెంట జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు వంద మీటర్లు రన్నింగ్ ఎం.వినయ, డి.నవ్యలు జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించారు. అలాగే అదే హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని కె.మాదవి వంద మీటర్లు రన్నింగ్‌లో తృతీయ స్థానం సాదించారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో మండలంలో గల వివిధ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానం సాదించడం పట్ల ఆయా పాఠశాల ఉపాధ్యాయులు గెలుపొందిన విద్యార్థులకు అబినందనలు తెలియజేశారు.

# ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి



**శృంగవరపుకోట, ఆగస్టు 13 ప్రభాతవార్త :** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్న సందర్భంగా ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా శని వారం ఎస్.కోట పట్టణంలో మువ్వెన్నల జెండాలతో భారీ ఎత్తున పలు ర్యాలీ కార్యక్రమాలు జరిగాయి. వైసిపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజులు సారథ్యంలో భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. దేశభక్తిని చాటి చెబుతూ జై భారత్‌మాతకీ జై అంటూ నినాదాలు చేస్తూ బైకు ర్యాలీ నిర్వహించారు. ఎస్.కోట పట్టణం నుంచి కొత్తూరు, వెంకటరమణపేట, తిమిడి, సీతంపేట, తదితర గ్రామాలు మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఇంటిపై 15వ తేదీ వరకు మువ్వెన్నల జెండా ఎగుర వేసి మరోసారి భారతీయుల ఐక్యతను చాటి చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ వరలక్ష్మి సిబిఎస్ఇ స్కూల్, నారాయణస్కూల్, వివేకానంద కళాశాల విద్యార్థులు మువ్వెన్నల జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే పలువురు చిన్నారులు గాంధీ, నెహ్రూ, భగత్‌సింగ్, తదితర వేషాధారణలతో ఆకర్షణగా నిలిచారు. మొత్తం మీద దేశభక్తిని చాటి చెబుతున్న పలు ర్యాలీలు జాతీయ సమైక్యతను చాటి చెబుతున్నాయి. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను రెపరెపలాడించి దేశభక్తిని చాటుకోవాలి



**వేపాడ, ఆగస్టు 13 ప్రభాతవార్త :** ప్రతి ఇంటిపై జాతీయజెండా రెపరెపలాడించి దేశభక్తిని చాటుకోవాలని ఎంపిడిఒ సాయి కూర్మనాద్ పట్నాయక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రం వేపాడలో వైఎస్సార్ క్రాంతి పథం ఎపిఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా ర్యాలీ మానవహారాలను నిర్వహించారు. వెలుగు కార్యాలయం నుంచి జిల్లా పరిషత్ హైస్కూల్ వరకు ర్యాలీగా వెళ్ళి అక్కడ మానవహారం నిర్వహించి అక్కడ నుంచి ఎంపిడిఒ కార్యాలయం వరకు ర్యాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, వెలుగు, ఉపాధిహామీ పథకం ఎఫ్ఎ, టిఎలు తదితరులు జాతీయ జెంఆను చేతపట్టుకుని జాతీయ భావాన్ని పెంపొందించారు. ఎంపిడిఒ కార్యాలయం వద్ద జన సమూహాన్ని ఉద్దేశించి ఎంపిడిఒ పట్నాయక్ మాట్లాడుతూ మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంఆ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో జరుగుతున్న ఆజాద్ కా అమృత్ మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మరోసారి దేశ భక్తిని చాటిచెప్పాలన్నారు. ఎందరో మహానుబావుల ఉద్యమ స్పూర్తితో సాదించిన స్వాతంత్ర్య భారతదేశాన్ని ఈనాడు మనమంతా కలిసిమెలిసి రక్షించుకోవాలని ఎంపిడిఒ కోరారు. ఈ కార్యక్రమంలో నీలకంఠరాజపురం గ్రామ ఉపసర్పంచ్ కండిపల్లి పెదనాయుడు, వేపాడ సర్పంచ్ మెలిపాక అర్జునమ్మ, ఎంపిటిసి గాడి గంగమ్మ, పిహెచ్‌సి ఉద్యోగులు ఆంజనేయులు, రమణ, ఉపాధి హామీ ఉద్యోగులు చప్ప లోృణ తదితరులు పాల్గొన్నారు.

# 81 కేసులు జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కారం



**కురుపాం, ఆగస్టు 13 ప్రభాతవార్త :** కురుపాం ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కురుపాం మేజిస్ట్రేట్ ఇ.ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం జరిగింది. పలు కీలకమైన కేసులను పరిష్కరించారు. ప్రతి కేసు వివరాలు కక్షిదారులకు తెలియజేస్తూ, వారికి అవగాహన చేస్తూ పరిష్కరించారు. మొత్తం 81 కేసులు పరిష్కరించగా అందులో 13 క్రిమినల్ కేసులు, 68 ఎస్.టి.సి కేసులు పరిష్కారం చేశారు. అద్వకేట్ కిశోర్‌కుమార్, లోక్‌అదాలత్ సభ్యులు జి.వెంకటరావు, పోలీసులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి



**– మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు**

**విజయనగరం (ప్రభాత వార్త) :** స్వతంత్ర దినోత్సవ ఫలాలు ప్రతీ ఒక్కరికి అందాలని మాజీ కేంద్ర మంత్రి పి.అశోక్ గజపతిరాజు ఆకాంక్షించారు. స్వతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశమంతటా ఆజాదీకా అమృత మహోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం జాతీయ జెండాలను చేతబూని నగరంలోని మహాకవి గురజాడ అప్పారావు విగ్రహం కూడలి నుండి కోట, మూడులాంతర్లు, గంటస్తంభం మీదుగా కన్యకాపరమేశ్వరి కూడలిలోని జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కర్రోతు నర్సింగరావు, ప్రసాదుల ప్రసాద్, టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమృత్ ఉత్సవంలో అందరూ భాగస్వాములు కావాలి



**నెల్లిమర్ల, ఆగస్టు 13 ప్రభాతవార్త :** ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపీపీ అంబళ్ల సుధారాణి పిలుపునిచ్చారు. అమృత్ మహోత్సవ్‌లో భాగంగా శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీకి ఆమె జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో మంది ప్రాణార్పణ ద్వారా మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. ప్రతి ఒక్కరు దేశ భక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి కుటుంబం తమ ఇళ్లపై జాతీయ జెండా ఎగురవేయాలని ఆమె సూచించారు. ఈ ర్యాలీ స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి ఫ్లైఓవర్ వంతెన మీదుగా స్థానిక రామతీర్థం జంక్షన్ వరకు సాగింది.

# చెట్టుకు ఉరివేసుకుని యువతి మృతి



**పాచిపెంట, ఆగస్టు 13 ప్రభాతవార్త :** మండలం గొట్టూరు పంచాయతీలో గల మెట్టవలస గ్రామంలో స్నేహలత పొంగి అను ఆమె గ్రామ శివారున చింతచెట్టుకి ఉరివేసుకుని చనిపోయినట్లు ఎస్.ఐ ఎం.వెంకటరమణ విలేకర్లకు తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారం ఆమె స్వస్థలం కొరంజిగుడ గ్రామం పొట్టంగి బ్లాక్ ఒడిసా రాష్ట్రం ఆమె నాలుగు నెలలు క్రితం మెట్టవలసకి చెందిన కొర్ర సోనియా అను యువకుడిని ప్రేమించి ఇంటి నుంచి విచ్చేసి అప్పటి నుంచి కొర్ర సోనియాతో మెట్టవలస గ్రామంలోనే సహజీవనం చేస్తూ ఆమె తల్లిదండ్రులు మెట్టవలస గ్రామంలో కొంతమంది విచారణలో వారివురు అన్యోన్యంగానే ఉండేవారని తెలిపినట్లు ఎస్.ఐ తెలిపారు. అయితే ప్రాథమిక విచారణలో బార్య, భర్తల మద్య మనస్పర్థలు కారణంగా ఆమె ఉరి వేసుకోవచ్చని పాచిపెంట మండల తహశీల్దార్ చేత శవపంచనామ చేయించి పోస్టుమార్టం నిమిత్తం సాలూరు సిహెచ్‌సికి తరలించారు.

# మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ర్యాలీ



**బాడంగి, ఆగస్టు 13 ప్రభాతవార్త :** మండలంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం, ఫ్లాగ్ విత్ సెల్ఫీ హర్ ఘర్ తిరంగా పోర్టల్ల అప్లోడ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎస్.వి. రమణమూర్తి, ఎంపిపి ప్రతినిధి మధు, జడ్పీటీసీ పెద్దింటి రామారావు, వైఎస్సార్‌సిపి నాయకులు శంకరరావు, ఎంపిడిఒ అక్కారావు, ఎపిఎం బాగ్యలక్ష్మి, ఉపాధిహామీ ఎపిఒ రాజు, సిసిలు, విఒఎలు మండల సమాఖ్య ఇ.సి సభ్యులు పాల్గొన్నారు.

# ఎందరో మహానుబావుల త్యాగఫలమే స్వాతంత్ర్యం



**సాలూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త :** ఎందరో మహానుభావుల త్యాగఫలమే మనికి స్వతంత్ర్యం తచ్చిన కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో మూడు రోజుల జెండా పండగ జరుపుతున్నామని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి పొలిట్‌బ్యూరో సభ్యురాలు జి.సంధ్యారాణి స్థానిక విలేకర్లకు తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తి చేసుకుంటున్న శుభతరుణంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా శనివారం ఉదయం పార్టీ శ్రేణులతో కలిసి ఆమె ఇంటి ఆవరణలో నియమ, నిబంధనలను అనుసరించి మువ్వెన్నల జాతీయజెండా ఎగురువేసి దేశంపై బాద్యతను, దేశభక్తిని చాటుకున్నామన్నారు. అనంతరం పొలంలో పనిచేస్తున్న మహిళలకు జాతీయ జెండాలను పంపిణీ చేసి, వారితో పాటు సరదాగా వరినాట్లు వేశానని తెలియజేశారు. టిడిపి పట్టణ అద్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు, సతీష్, నాగరాజు, చంద్ర, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# పనికిరాని విషయాలపై రాద్దాంతం వద్దు : ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, ఆగస్టు 13 ప్రభాతవార్త :** ప్రతిపక్షాల అనవసర విషయాలపై రాద్దాంతం చేయడమే తప్ప క్రియాశీలక విషయాలపై చర్చించడం లేదని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పల నాయుడు అన్నారు. ఇటీవల ఎంపీ గోరెంట్ల మాదవ్‌పై ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ఆరోపణలపై ఎమ్మెల్యే ప్రతిపక్షాలను తప్పుబట్టారు. ఒకప్పుడు జూనియర్ ఎన్టీఆర్ అంటే ఇష్టపడని వారు ఇప్పుడు తెగబడి ప్రేమ చూపిస్తున్నారన్నారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన అందిస్తున్నారన్నారు. 175 సీట్లు గెలిచే అవకాశం ఉందన్నారు. మళ్ళీ వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని జోష్యం చెప్పారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమం



**మెంటాడ, ఆగస్టు 13 ప్రభాతవార్త :** 76వ స్వతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రమైన మెంటాడలో హర్‌ఘర్ తిరంగ్ కార్యక్రమం ఎంపిడిఒ త్రివిక్రమరావు ఆధ్వర్యంలో మండల కాంప్లెక్స్ నుంచి గద్దె చెట్టు వరకు ర్యాలీ జాతీయ జెండాలు పట్టుకుని నిర్వహించారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతూ ఎందరో మహానీయుల త్యాగ ఫలం అని ఆ మహానీయులను మన ఎప్పుడు స్మరించుకోవాలని అప్పుడే మన జీవితానికి సార్థకత చేకూరినట్లుగా కాగలవని ప్రతి ఇంటి ముందు మువ్వెన్నల పతాకం రెపరెపలాడేలా ప్రతి ఒక్కరూ తన వంతు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సారికి ఈశ్వర, వెలుగు ఎపిఎం దేవుడుబాబు మండల సమాఖ్య అద్యక్షురాలు గుమ్మడి లక్ష్మి, వి.బికె.లు వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.



# 'జన'జాడ లేని 'సేన'

- మెగా మేడిపండు!
- ప్రకటనలకే పరిమితమైన కార్యకర్తలు!
- గ్రూపులతో నాయకత్వం సరి!

**విజయనగరం (ప్రభాత వార్త) :** నేతిబీరకాయ సామెత అందరికీ తెలిసిందే. ఉమ్మడి జిల్లాలో జనసేన పరిస్థితి అదిగో అలాగే ఉంది. నేతిబీరకాయలో నేయి ఎంత ఉంటుందో తెలిసిందే. అదే చందంగా జనసేనలో జనం ఒక్కరైనా కనిపిస్తే ఒట్టు. కానీ ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలుగా పిలువబడే మెగా అభిమానులు చేసే హడావిడి ఇంతా అంతా కాదు. జనసేన ప్రధాన కార్యాలయం ఆవరణలో వర్షం పడితే.. ఉమ్మడి జిల్లాల్లో ఆ పార్టీకి చెందిన మెగా అభిమానులు గొడుగులేసుకుని ఇక్కడ తిరుగుతుంటారు. ఇక్కడ ఎండ ఉంది కదా అంటే అక్కడ వర్షం పడుతుంది కదా అంటూ బదులిస్తారు. ప్రస్తుతం జిల్లాలో జనసేన పరిస్థితి ఇంతే. కానీ వారు చేసే హంగూ అర్భాటం మాత్రం వారేవా అనిపించకపోదు. అది కూడా అప్పుడప్పుడు. వారి అధినేత ఓ ప్రకటన విడుదల చేసినప్పుడు. బస్తీమే సవాల్ అంటూ ఇక్కడి నాయకులుగా ఎవరికి వారు చెప్పుకునే మెగా అభిమానులందరూ ఆ ప్రకటన చూపించి జబ్బలు జరుచుకుంటూ ఉంటారు.

**జనం.. ఏరీ ఎక్కడా?**

జనసేన పార్టీ పేరులోనే జనం కనిపిస్తారు తప్ప.. ఆ పార్టీకి ఉమ్మడి జిల్లాలో జనం కనిపించరు. జనంలేకుండానే సేన ఉందని జనం అనుకోవాలి. జనసేనాని మాత్రం అప్పుడప్పుడు రాష్ట్రస్థాయిలో ప్రకటనలు జారీ చేస్తూ ఉంటారు. నేను కూడా ఉన్నాను సుమా అన్న ధోరణిలో ఆ ప్రకటనలు ఉంటాయి. ఆ ప్రకటనలను ఉన్నది ఉన్నట్లుగా వాట్సాప్ గ్రూపుల్లో పెట్టి జనసేన నాయకులుగా చెప్పుకునే మెగా అభిమానులు ఎవరికి వారు మురుసిపోతూ ఉంటారు. ఉమ్మడి జిల్లాలో జనసేన పార్టీకి స్పష్టమైన క్యాడర్ లేదు. కార్యకర్తలు కనిపించరు. క్రియాశీలక కార్యకర్తల ఉనికి భూతద్దం పెట్టి వెతికినా కనిపించదు.

**మెగా 'అభిమానమే'..!**

రాజకీయపక్షమైన జనసేన మెగా మేడిపండులా తయారైంది. జనసేన మేడిపండు విప్పిచూస్తే మెగా అభిమానులే తప్ప కార్యకర్తలు కనిపించరు. సాధారణంగా రాజకీయ పక్షం ప్రజల తరపున స్పందిస్తుంది. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుంది. స్థానిక సమస్యలను ఆధారం చేసుకుంటుంది. కానీ అదేమి విచిత్రమో జనసేన నాయకులు మాత్రం కేవలం మెగా కుటుంబానికి సంబంధించిన సమస్యలపైనే స్పందిస్తారన్న అపప్రధ ఉంది. ఎందుకంటే సినీ పరిశ్రమలో ఎవరైనా కాదంటే సినీ పరిశ్రమకు సంబంధం లేనివారు ఎవరైనా మెగా కుటుంబంలో ఎవరిపైన అయినా ఒక విమర్శ చేస్తే దానికి వెంటనే జనసేన నాయకులు పార్టీ జెండాలతో ప్రత్యక్షమవుతారు. అనువైన కూడలిలో ఓ పదిమంది కలుస్తారు. ఓ రెండు నిమిషాలు ఎలుగెత్తి అరుస్తారు. ఆ తరువాత వాట్సాప్‌లో ఒక ప్రెస్‌నోట్ విడుదల చేస్తారు. ఫొటో కూడా ఉంటుందనుకోండి... అంతే కార్యక్రమం అయిపోయినట్లే. ఉమ్మడి జిల్లాలో ఇంతవరకు జిల్లా ప్రజలకు సంబంధించిన ఒక్క సమస్యపై కూడా జనసేన నాయకులు స్పందించిన పాపాన పోలేదు. జిల్లాలో ఉన్న సమస్యలను గుర్తించిన దాఖలాలు లేవు. ప్రజలు పలు సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రభుత్వ విధానాలతో కునారిల్లుతున్నారు. అయినప్పటికీ కూడా జనసేన నాయకత్వానికి అవేమీ పట్టింపు లేదు. కేవలం మెగా కుటుంబానికి సంబంధించిన సమస్యలపైనే స్పందించడం గమనార్హం.

**అభిమానులే కార్యకర్తలా..!**

నిజమే.. మెగా కుటుంబంలోని సినీ హీరోలకు చెందిన అభిమానులే జనసేన పార్టీ కార్యకర్తలుగా భావించాల్సిన పరిస్థితి ఏర్పడింది. విశేషం ఏమిటంటే ఈ అభిమానులెవరికీ ఇంకా ఓటుహక్కు రానివారే అధికంగా ఉన్నారు. ఎందుకంటే మెగా హీరోల సినిమా విడుదలైనప్పుడు మాత్రం ఈ అభిమానుల కోలాహలం ఇంతా అంతా కాదు. అప్పుడు కూడా జనసేన పార్టీ జెండాను పట్టుకుని హడావిడి చేస్తారు. థియేటర్ల వద్ద టిక్కెట్ల ఆర్భాటం ఉంటుంది. ఇది గమనించిన జనం మెగా అభిమానులే జనసేన కార్యకర్తలా అని ఆశ్చర్యపోతుంటారు. సినిమా వేరు, అభిమానం వేరు. రాజకీయ పార్టీ వేరు, కార్యకర్త పనితీరు వేరు. జనసేనకు ఈ వ్యత్యాసం ఇంకా వర్తించలేదు. సినీ అభిమానమే పార్టీ అభిమానంగా భావిస్తున్నారు. ఈ కారణంగానే ప్రజా సమస్యలపై దృష్టి లేదు. కేవలం జనసేన అధినేత పంపే ప్రెస్‌నోట్ ఆధారంగానే జనసేన జిల్లా నాయకులు పోటీలుపడి ప్రకటనలు ఇస్తుంటారు. మరో విశేషం ఏమిటంటే ఆ పార్టీకి సంబంధించి జిల్లా స్థాయి నాయకత్వం కూడా కనిపించదు. ఒక పార్టీ పార్టీమెంటరీ నియోజకవర్గాన్ని జిల్లాగా మార్పు చేసిన దరిమిల ఇంతవరకు ఆ పార్టీమెంటరీ నియోజకవర్గంలోని అసెంబ్లీ నియోకవర్గాలకు అధిష్టానం నాయకత్వాన్ని ఏర్పాటుచేయలేకపోయింది. పార్లమెంటరీ నియోజకవర్గంలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జిగా ఒకరే వ్యవహరించడం ఆ పార్టీ పరిస్థితికి అద్దంపడుతోంది. జిల్లాకి ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధ్యక్షురాలిగా ఉంటున్నారు. సాక్షాత్తు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యత వహిస్తున్న జిల్లాలోనే పరస్థితి ఇలా ఉందంటే రాష్ట్రంలో ఆ పార్టీ దుస్థితి ఏమిటో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు.

**ఎవరికి వారే...!**

ఉమ్మడి జిల్లాలో జనసేన పార్టీకి అందరూ నాయకులే. మెగా అభిమానులందరూ ఒక్కొగ్రూప్‌కి నాయకులుగా వ్యవహరిస్తుంటారు. మెగా కుటుంబంలోని హీరోలు ఎంతమంది ఉన్నారో వారందరికీ అభిమాన సంఘాలు ఉన్నాయి. ఆ అభిమాన సంఘాల నాయకులు అందరూ కూడా జనసేన పార్టీ నాయకులే. అందుకనే నిన్న మొన్న పురుడుపోసుకున్న జనసేన పార్టీకి ఉమ్మడి జిల్లాలో లెక్కకు మిక్కిలి గ్రూపులు ఉన్నాయి. ఒక్కొక్క గ్రూపునకు ఒక్కొక్క నాయకుడు ఉన్నారు. ఏ నాయకుడు ఎప్పుడు ఎలా దేనిపై స్పందిస్తారో తెలియదు. ఏ నాయకుడు స్పందించినా వెనకుండేది మాత్రం మెగా అభిమానులు. ఈ మెగా అభిమానులు అన్ని గ్రూపుల్లో కనిపిస్తారు. ఓ పుంజెడు అభిమానులు స్పందిస్తారు. ప్రకటన విడుదల చేసి చేతులు దులుపుకుంటారు. ఈ విషయం ఇటీవల ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా జిల్లాకు వచ్చిన ఆ పార్టీ నేత నాగబాబు సమక్షంలోనే స్పష్టమైంది. ఇదే విషయాన్ని నాగబాబు చెప్పకనే చెప్పేశారు. ఆయన కూడా మెగా అభిమానులతో సమావేశమై జనసేన సమావేశంగా ఫీలైపోయారు.

**ఎండమావేనా..!**

జిల్లాలో జనసేన పరిస్థితి ఎండమావిగానే కనిపిస్తోంది. దూరం నుంచి చూస్తే క్యాడర్ ఉన్నట్లే అనిపిస్తుంది. దగ్గరకు వెళితే మెగా అభిమానులే దర్శనమిస్తారు. ఇదే తరహాలో రానున్న ఎన్నికల్లోకి వెళితే ఫలితం ఎలా ఉంటుందో ఊహించక్కరలేదు. జనసేన ఒక రాజకీయ పక్షం. ప్రజల పక్షం. ప్రజాభిమానం చూరగొనాలంటే ప్రజా సమస్యలపై పోరాడాలి. ఇందుకు సమర్ధవంతమైన నాయకత్వం కావాలి. జిల్లాలో అది కొరవడింది. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్లు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పేరు చెప్పి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నంతవరకు జిల్లాలో జనసేన మెగా కార్యక్రమాలకే పరిమితమవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# మహిళా సంఘాల ఆధ్వర్యంలో అజాద్ కా అమృత్ మహోత్సవ ర్యాలీ



**రామభద్రపురం, ఆగస్టు 13 ప్రభాతవార్త :** ఆజాద్‌కి అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం వైఎస్సార్ క్రాంతి పథకంలో రామభద్రపురం ఆధ్వర్యంలో హెరిటేజ్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఎం.ఎస్ కార్యాలయం నుంచి బయలుదేరి గాంధీ బొమ్మ సెంటర్ వరకు వందలాది మంది మహిళా సంఘ సభ్యులు ర్యాలీ నిర్వహించారు. భారతమాత వేషదారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఆట

# ఆసియాకప్‌లో పాక్‌పై టీమిండియాదే విజయం

## ఆసీస్ మాజీ కెప్టెన్ రికీపాంటింగ్






**సిడ్నీ:** ఆసియాకప్‌లో భాగంగా దాయాదిదేశాలు భారత్, పాకిస్థాన్‌లు తమతొలిమ్యాచ్‌లోనే తలపడుతున్నాయి. ఇరుదేశాలమధ్య నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరుదేశాలమధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు కూడా కొన్నేళ్లుగా లేవు. ఐసిసి టోర్నీల్లో మాత్రమే తలపడుతున్నాయి. ఇరుదేశాల అభిమానులే కాకుండా యావత్‌క్రికెట్‌ప్రపంచం ఈ హై ఓల్టేజి మ్యాచ్‌కోసం ఎదురుచూస్తోంది. ఈ క్రేజ్‌ను ఐసిసితోపాటు బ్రాడ్‌కాస్టింగ్ ఛానెల్స్ సొమ్ముచేసుకుంటున్నాయి ఈక్రమంలోనే ప్రతి టోర్నీలో ఇరుజట్లు తలపడేలా షెడ్యూలు రూపొందిస్తున్నాయి. ఆసియా క్రికెట్‌కౌన్సిల్‌కూడా ఫార్ములానే ఫాలో అయింది. ఆగస్టు 28న ఇరుజట్లమధ్య మ్యాచ్‌జరిగేటట్లు షెడ్యూల్‌చేసింది.

ఈక్రమంలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీపాంటింగ్ తన జోస్యంచెపుతూ పాక్‌పై భారత్‌గెలిచి తీరుతుందన్నాడు. మరో 15 నుంచి 20 ఏళ్ల గడచినాసరే భారత్ పాకిస్థాన్ మ్యాచ్‌కు ఉన్న క్రేజ్ ఏమాత్రం తగ్గదు. క్రికెట్‌చరిత్రలో ఈ ఇరుజట్లు ఎప్పటికీ చిరకాల ప్రత్యర్థులుగానే ఉంటారని ఒక క్రికెట్ లవర్‌గా నేను చెప్పేది ఏంటంటే ఆస్ట్రేలియా ఇంగ్లండ్‌లను చిరకాలప్రత్యర్థులుగానే చూసినప్పటికీఅది యాషెస్ లాంటి టెస్టుసిరీస్‌కు మాత్రమే పరిమితం అయింది. కానీ భారత్ పాక్‌లమధ్య ఉన్న ఆధిపత్య ధోరణి అలా ఉండదని, వన్డే, టెస్టు, టి20 ఇలా ఏదైనా చిరకాలప్రత్యర్థులు గానే ఉంటారని ఇరుదేశాల అభిమానులు ఎంతో ఉత్కంఠతతో వీక్షిస్తారన్నారు. ఆసియాకప్‌లో విజేత ఎవరన్నది చెప్పడం కష్టమే. అయితే ప్రపంచకప్‌వంటి మేజర్ టోర్నీలో పాకిస్థాన్‌పై భారత్ ఆధిపత్యం ఎక్కువ ఉంటే ఆసియాకప్‌లో మాత్రం ఇరుజట్లు పోటాపోటీగా ఉన్నాయి.

ఇప్పటివరకూ ఆసియాకప్‌లో 13సార్లు తలపడితే భారత్ ఏడుగెలిస్తే పాక్ ఐదు గెలిచింది. ఒకమ్యాచ్ ఫలితం రాలేదు. కానీ నా అంచనాప్రకారం టీమిండియాయే గెలుస్తుందని చెప్పాడు. 28వ తేదీమ్యాచ్‌కు టీమిండియా ఫేవరేట్‌గా ఉందని, మధ్యకాలంలో పాకిస్థాన్ మంచి ఆటను కనబరిచినప్పటికీ ఒత్తిడిలో చిత్తవుతుందేమోననిపిస్తోంది. ఆసియాకప్‌కు ఎంపికచేసిన భారత్‌జట్టు సమతుల్యంగా ఉందని, ఈ క్యాలెండర్ ఇయర్‌లో హెవీ రొటేషన్‌లోనూ భారత్ 21మ్యాచ్‌ల్లో 17 మ్యాచ్‌లు గెలిచింది. కెప్టెన్లు మారినా, టీమిండియా సక్సెస్ ఎక్కడా ఆగలేదని, బుమ్రాలాంటి ప్రపంచక్లాస్ బౌలర్ దూరంఅయినా బౌలింగ్‌టీమ్‌పటిష్టంగా ఉందని, రానున్న టి20 ప్రపంచకప్‌దృష్టిలో పెట్టుకునిచూస్తే ఆసియాకప్ టీమిండియాకు మంచి ప్రాక్టీస్‌గా ఉపకరిస్తుందని పాంటింగ్ వెల్లడించాడు.




## ఒకరోజు ముందే ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్

**జెనీవా:** ప్రతిష్టాత్మకమైన ఫిఫా ఫుట్‌బాల్‌ప్రపంచకప్ ఒకరోజు ముందుగానే అభిమానులను అలరిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా సాకర్ అభిమానులు ఎదురుచూసే ఈ టోర్నీని ఈ ఏడాది నవంబరు 21కి బదులు 20వ తేదీనే ప్రారంభిస్తున్నట్లు ఫిఫా ప్రకటించింది. తొలిరోజు ఆదివారం సాయంత్రం ఆతిథ్య ఖతార్ తొలిమ్యాచ్ ఆడేటట్లు నిర్ణయించారు. ఆరోజే ఈక్వెడార్ జట్టుతో తలపడుతుంది. దీనితో టోర్నీ సాగే రోజులు 28 నుంచి 29కి పెరిగింది. ఫిఫాఅధ్యక్షుడు జియాని ఇన్‌ఫాంటినోతోపాటు ఆరు ఖండాంతర సాకర్ సమాఖ్యల అధ్యక్షులతో కూడిన కమిటీ ఈ అనూహ్యనిర్ణయాన్ని తీసుకుంది. ఈ మార్పువల్ల తలెత్తే సమస్యలను ఓ క్రమపద్ధతిలో పరిష్కరిస్తామని ఫిఫా తెలిపింది. తొలిరోజు ఆరంభ వేడుకల తర్వాత ఖతార్‌మ్యాచ్‌ప్రారంభం అవుతుందని, ముందుగా ప్రకటించిన డ్రాప్రకారం ఈమ్యాచ్ 21న ప్రారంభం కావాలి అయితే 20వ తేదీనే ప్రారంభిస్తారు. తొలిమ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో సెనెగల్, రెండో మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో ఇరాన్ తలపడాల్సింది. ఖతార్ ఈక్వెడార్‌మధ్య మూడోమ్యాచ్‌కు ముందే ఆరంభ వేడుకలు నిర్వహించాలనిభావించారు. ఇపుడు ఒకరోజుముందే ఖతార్‌మ్యాచ్‌జరుగుతుంది. సోమవారం నెదర్లాండ్స్, సెనెగల్, ఇంగ్లాండ్ ఇరాన్ మ్యాచ్‌లుంటాయి. ఈమార్పుతో స్పాన్సర్లకు ఇబ్బందులుంటాయని మాజీ ఎగ్జిక్యూటివ్ టికార్డో ఫోర్ట్ తెలిపాడు. టికెట్లు, హోటళ్లు బుక్‌చేసారని అన్ని ఏర్పాట్లుచేసుకున్న తర్వాత మార్చడం అంటే ఎంతో ఇబ్బందులు ఎదురవుతాయని అన్నాడు. అయితేమొదటిమ్యాచ్ ఆతిథ్య జట్టుతోనే ఉండాలన్న సాంప్రదాయం కొనసాగించేందుకే ఫిఫా ఈ ఏర్పాట్లుచేసిందని ఆయన తెలిపాడు.

## ద్రవిడ్‌కు రెస్ట్, కోచ్‌గా లక్ష్మణ్



**ముంబై:** మూడు వన్డేలకోసం జింబాబ్వే పర్యటనకువెళుతున్న భారత జట్టు కెప్టెన్‌ను మార్చిన 24 గంటల్లోనే కోచ్‌ను కూడామార్చారు. రెగ్యులర్ హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌కు విశ్రాంతినిస్తూ ఎన్‌సిఎ చీఫ్ వివిఎస్ లక్ష్మణ్‌కు మరోసారి తాత్కాలిక కోచ్ బాధ్యతలు ఇచ్చారు. జింబాబ్వేతో ఈనెల 18,20,22 తేదీల్లో మూడు వన్డేసిరీస్ ఆడుతున్న భారత జట్టుకు కోచ్‌గా వ్యవహరిస్తాడని బిసిసిఐ కార్యదర్శి జైషా వెల్లడించాడు. ప్రధానకోచ్ ద్రవిడ్‌కు విశ్రాంతి ఏమీ తీసుకోట్లేదు. నెలాఖరులో మొదలయ్యే ఆసియాకప్‌కోసం ఆతడు జట్టుతోకలిసి 23నే యుఎఇకి చేరుకోవాలి. దీనితో జింబాబ్వే పర్యటనకువెళ్లనున్న మరో జట్టుకు లక్ష్మణ్ కోచ్‌గా ఉంటాడని ఆసియా కప్‌జట్టులో ఉన్న ఆటగాళ్లలో కెఎల్‌రాహుల్, దీపక్‌హుడామాత్రమే జింబాబ్వేకు వెళతారని అన్నాడు. వారిద్దరిపర్యటనముగిసాక నేరుగా అక్కడినుంచి యుఎఇకి చేరుకుంటారని షా చెప్పాడు. లక్ష్మణ్ ఇంతకుముందు ఐర్లాండ్ టి20 సిరీస్ ఆడిన జట్టుకు కోచ్‌గా వ్యవహరించాడు. గాయం కరోనా కారణంగా అంతర్జాతీయ సిరీస్‌లకు దూరంగా ఉన్న టీమిండియా వైస్‌కెప్టెన్ కెఎల్‌రాహుల్‌పూర్తిగాకోలుకొని ఫిట్‌నెస్‌టెస్ట్‌పాస్ అయ్యాడు. ఆతడిని జింబాబ్వేపర్యటనకు ఎంపికచేసి సారథ్యబాధ్యతలు అప్పగించారు. ముందుగా శిఖర్‌ధావన్‌ను కెప్టెన్‌గాప్రకటించినప్పటికీ రాహుల్ అందుబాటులోకి రావడంతో కెప్టెన్‌గా వెల్లడించారు. రాహుల్ డిప్యూటీగా ధావన్‌పేరు చెప్పారు. ఐపిఎల్ 2022 తర్వాత గాయాలు, ఆపరేషన్; ఫిట్‌నెస్; కరోనా తదితరకారణాలతో వరుసగా టీమిండియా ఆడిన పలుసిరీస్‌లకు రాహుల్‌దూరం అయ్యాడు. ఆసియాకప్ ఆడటం వల్ల ఇబ్బందులు తలెత్తుతాయనే ఉద్దేశ్యంతో ఆతడిని జింబాబ్వే పర్యటనకు ఎంపికచేసారు. కావాల్సిన రిథమ్ అందుకోవాలని, మ్యాచ్ ప్రాక్టీస్ లభిస్తుందనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు జైషా చెప్పాడు.

## ప్రపంచ ఛాంపియన్ టోర్నీకి సింధు దూరం



**న్యూఢిల్లీ:** బర్మింగ్‌హామ్ కామన్వెల్త్‌బ్యాడ్మింటన్ వ్యక్తిగత విభాగంలో స్వర్ణం సాధించిన తెలుగుతేజం పివి సింధు ప్రపంచ ఛాంపియన్ షిప్‌నకు దూరం అయింది. గాయం కారణంగా ఆమె వైదొలిగినట్లు పలు నివేదికలు వచ్చాయి. చీలమండ గాయంతో బాధపడుతున్నట్లు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వర్గాలు తెలిపాయి. కామన్వెల్త్‌గేమ్స్ సింగిల్స్ ఫైనల్‌లోనూ సింధు గాయంతోనే ఆడినట్లు పేర్కొన్నాయి. ఆగస్టు 21నుంచి వరల్డ్‌ఛాంపియన్‌షిప్ ప్రారంభం అవుతోంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పివిసింధుకు మంచి రికార్డు ఉంది. 2019 సీజన్‌లో స్వర్ణంతోపాటు అంతకుముందు రెండు కాంస్యపతకాలను సాధించింది. వరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఈసారి జపాన్‌రాజధాని టోక్యో ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే.

## భారతజట్టు బ్యాటింగ్‌కోచ్‌గా హృషికేష్



**న్యూఢిల్లీ:** మూడు వన్డేల సిరీస్‌కోసం జింబాబ్వేలో పర్యటించే భారత జట్టుకు బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోర్ దూరం అయ్యాడు. దీంతో ఆతడిస్థానంలో భారత్ అండర్19 కోచ్ హృషికేష్ కనిత్కర్‌ను తాత్కాలిక కోచ్‌గా పంపిస్తున్నారు. గత ఏడాది కనిత్కర్ నేతృత్వంలోని అండర్19 ప్రపంచకప్‌ను భారత్ గెలిచిన సంగతి తెలిసిందే. హృషీకేష్‌కు భారత సీనియర్‌జట్టుతో ఇదే తొలి ప్రయాణం టీమిండియా మాజీ ఆటగాడు వివిఎస్ లక్ష్మణ్ కోచ్‌గా వెళుతున్నాడు. బౌలింగ్‌కోచ్ పరాస్ మాంబ్రే కూడా దూరం అవుతున్నాడు. ఈ ముగ్గురూ తిరిగి ఆసియాకప్‌కు భారత జట్టుతో చేరనున్నారు. బిసిసిఐ సీనియర్ అధికారి మాట్లాడుతూ కనిత్కర్ భారత్ అండర్19జట్టును శక్తివంతంగా నడిపించాడని, ఆతడిని జింబాబ్వే పర్యటనలో బ్యాటింగ్‌కోచ్‌గా ఎంపికచేసామని, ఎన్‌సిఎ అకాడమీలో కనిత్కర్‌తోకలిసి చాలామంది పనిచేసారన్నాడు. ఆగస్టు 18న మొదలవుతున్న ఈసిరీస్‌కు కెఎల్‌రాహుల్ సారథిగా వ్యవహరిస్తాడు.

## లోన్ రికవరీ ఏజెంట్లకు ఆర్‌బిఐ హెచ్చరిక

**ముంబై, ఆగస్టు 14:** కేసులైనా, అరెస్టులైనా డోంట్ కేర్..వారి ఆగడాలు లేదు. పోలీసులు ఎంతకఠినంగా వ్యవహరించినా తీరుమార్చుకోవడం లేదు. వేధింపులు, దాడులకు పాల్పడుతూ బాధితులను భయాందోళనలకు గురిచేస్తున్నారు. చచ్చిపోయినా సరే డబ్బు మాత్రం కట్టాల్సిందేనంటూ యమకింకరుల కంటే దారుణంగా ప్రవర్తిస్తుంటారు. సామాన్యులే కాదు, అమాత్యులను కూడా లోన్ రికవరీ ఏజెంట్లు ప్రవర్తిస్తుంటారు. వారెంత కరుడుగట్టిన రాక్షసులో అర్థమవుతోంది. మినిస్టర్లకే ధమ్కీ ఇస్తుంటే, ఇక సామాన్యులో లెక్కనా. మధ్య తరగతి జీవి పరువు మీద కొట్టి, వేలల్లో ఇచ్చి లక్షల్లో గుంజుడు వీరి పద్ధతి. అయితే ఇలాంటి వారికి కొంతలో కొంత చెక్ పెట్టేందుకు ప్రయత్నిస్తోంది దేశంలోని అతి పెద్ద ప్రభుత్వ బ్యాంకు అయిన రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా. అన్ని బ్యాంకులను లోన్ రికవరీ ఏజెంట్లతో తమ ప్రవర్తనను మెరుగుపరచుకోవాలనికోరింది. బ్యాంకు రుణాలు తీసుకునే ఖాతాదారుల వ్యక్తిగత డేటాతో బెదిరించడం, వేధించడం, దుర్వినియోగం చేయడం వంటి సమఘటనలను నిరోధించేందు కు ప్రయత్నం చేసింది ఆర్‌బిఐ. ఈ మేరకు బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు ఆర్‌బిఐ కొత్త సర్క్యులర్‌ను కూడా జారీచేసింది. ప్రజలను వేధించకండి, రుణం తీసుకున్న వారి బంధువులు, పరిచయస్తులను వేధించే సంఘటనలను కూడా ఆపండని ఏజెంట్లకు ఆర్‌బిఐ ఆదేశించింది. ఈ సర్క్యులర్ అన్ని వాణిజ్య బ్యాంకులు,అన్ని బ్యాంకేతర ఆర్థిక కంపెనీలు, ఆస్తుల పునర్నిర్మాణ కంపెనీలు, ఆల్ ఇండియా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్‌లు, అన్ని ప్రాథమిక పట్టణ సహకార సంస్థల కోసం అని ఆర్‌బిఐ ప్రత్యేకంగా గుర్తు చేసింది. అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులకు కూడా ఇది వర్తిస్తుంది. బ్యాంకులు, ఇతర సంస్థలు సోషల్ మీడియాలో పరువు తీయడం, అభ్యంతరకరమైన సందేశాలు పంపే సంఘటనలను కూడా ఆపాలని ఆర్‌బిఐ ఆదేశించింది. గత కొద్ది నెలలుగా లోన్ యాప్‌ల కేసుల్లో రికవరీ ఏజెంట్లు ఏకపక్షంగా వ్యవహరించిన తీరుపై ఆర్‌బిఐ స్పందించింది. నిబంధనల ప్రకారం ఉదయం 8 గంటలకు ముందు, సాయంత్రం 7 గంటల తర్వాత రికవరీ కోసం కస్టమర్లకు ఎట్టి పరిస్థితుల్లో కూడా కాల్ చేయవద్దని, ఎంటిటిలు రికవరీ ఏజెంట్లు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించింది ఆర్‌బిఐ. ఆర్‌బిఐ సర్క్యులర్ ప్రకారం, బ్యాంకులు లేదా సంస్థలు, వారి ఏజెంట్లు సాధారణ ప్రజల నుంచి ఎలాంటి బెదిరింపులు లేదా వేధింపులకు దిగవద్దని ఆదేశించింది. వారి రుణాలను రికవరీ చేసే ప్రయత్నాలలో ఏ వ్యక్తికి వ్యతిరేకంగా మాట్లాడడం కానీ లేదా శారీరక, మానసిక దాడులకు ప్రయత్నించవద్దని సూచించింది.

## వాణిజ్యం

## ఇంటి అద్దెకు జిఎస్‌టిపై కేంద్రం క్లారిటీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ఇల్లు అద్దెకి తీసుకునేవారు ఇకపై రూమ్ రెంట్‌తో పాటు 18 శాతం గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ జిఎస్‌టి చెల్లించాలనే ప్రచారం వాస్తవం కాదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. నివాస గృహాల అద్దెపై ఎలాంటి టాక్స్ లేదని పేర్కొంది. దీనిపై మీడియాలో వస్తున్న వ్యాఖ్యలు నిజం కావని వెల్లడించింది. కేంద్రం తాజాగా విడుదల చేసిన ప్రకటన ప్రకారం రూమ్‌ను రెంటుకు తీసుకొని నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరూ జిఎస్‌టి చెల్లించాల్సిన అవసరం లేదు. జిఎస్‌టి నమోదిత వ్యక్తులు కూడా పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని కేంద్రం వివరణ ఇచ్చింది. వ్యక్తిగత అవసరాల నిమిత్తం అద్దెకు ఉండే వారెవరూ జిఎస్‌టి పరిధిలోకి రారని తెలిపింది. వ్యాపారులు, ఏదైనా సంస్థలో భాగస్వాములుగా ఉన్న వారు కుటుంబ అవసరాల కోసం ఇళ్లు అద్దెకు తీసుకుంటే, వారు ఎలాంటి పన్ను కట్టాల్సిన అవసరం లేదు. జిఎస్‌టిలో రిజిస్టర్ అయిన వ్యక్తులు వాణిజ్య అవసరాల కోసం ఏదైనా ప్రాపర్టీని అద్దెకు తీసుకున్న సందర్భంలో మాత్రమే పన్ను చెల్లించాల్సి ఉంటుందని, ఆస్తి యజమానిపై జిఎస్‌టి చెల్లించాల్సిన బాధ్యత లేదని కేంద్రం స్పష్టం చేసింది. రూమ్ రెంట్‌పై 18శాతం జిఎస్‌టి విధించారంటూ మీడియాలో వస్తున్న ప్రచారానికి తాజా నోటిఫికేషన్ చెక్ పెట్టింది.

## భారత్‌లోనే మహిళా పైలట్లు ఎక్కువ !

**న్యూఢిల్లీ, ఆగస్టు 13:** ప్రపంచంలోని అగ్రదేశాలతో పోలిస్తే మన దేశంలో మహిళా పైలట్‌లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. సంఖ్యాపరంగానే కాదు, పనితీరు, ప్రతిభ విషయంలోనూ ఇతర దేశాలకు స్ఫూర్తి ఇస్తున్నారు. వైమానికరంగంలోకి నివేదిక భాసిన్ పైలట్‌గా అడుగు పెట్టినప్పుడు ఆమె ప్రయాణం అంత సజావుగా సాగలేదు. అడుగడుగునా అహంకార పూరిత అనుమానాలు ఎదురయ్యాయి. అయితే అవేమీ తన ప్రయాణానికి అడ్డుకాలేకపోయాయి. మహిళలు విమానం నడపడం ఏమిటి అనే అకారణ భయం, ఆందోళన ప్రయాణికులలో కనిపించేది. అయితే ఇప్పుడు ఆ దృశ్యం పూర్తిగా మారిపోయింది. 'వైమానిక రంగంలో మహిళలు' అనే అంశం ముందుకు వచ్చినప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలు మన దేశంవైపే చూస్తున్నాయి. మన దేశంలోని స్ఫూర్తిదాయకమైన మహిళా పైలట్‌ల గురించి ప్రస్తావిస్తున్నాయి. 'ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ ఉమెన్ ఎయిర్‌లైన్స్ పైలట్' గణాంకాల ప్రకారం ప్రపంచంలోని ఎన్నో దేశాలతో పోలిస్తే మన దేశంలో మహిళా పైలట్‌లు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. యుఎస్‌లో 5.5శాతం, యూకేలో 4.7శాతం, ఇండియాలో 12.4శాతంగా మహిళా పైలట్లు ఉన్నారు. 1948లో ఏర్పాటైన యూత్ ప్రొగ్రామ్ నేషనల్ క్యాడెట్స్ కాప్స్ ఎయిర్ వింగ్ మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను నడపడంలో శిక్షణ ఇచ్చేది. మహిళలు ఎక్కువగా ఆసక్తి చూపించేవారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, హోం మోటార్ లాంటి సంస్థలు శిక్షణ తీసుకునే వారికి ఆర్థిక సహాయం చేసేవి. ఇండిగో లాంటి విమాన సంస్థలు మహిళా పైలట్‌లకు సంబంధించిన సదుపాయాలు, సౌకర్యాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాయి. ప్రత్యేక సందర్భాలలో వెసులుబాటు ఇస్తున్నాయి. పికప్, డ్రాప్ కోసం గార్డ్‌తో కూడిన వాహన సౌకర్యం కలిగిస్తున్నాయి.



## బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, ఆగస్టు 13:** దేశంలో మహిళలు పసిడికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. పెళ్లిళ్లు, పండుగ సీజన్‌లో అయితే ఇక ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బంగారం షాపులు కస్టమర్లతో కిటకిటలాడుతుంటాయి. ఇక తాజాగా ఆగస్టు 13 శనివారం దేశంలో బంగారం ధరలు పెరిగిపోయాయి. 10 గ్రాముల బంగారం ధరపై రూ.440 వరకు పెరిగింది. ఇక వెండి ధరలు మాత్రం స్వల్పంగా దిగివచ్చాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.47,750గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,090గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.47,750, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,090గా కొనసాగుతోంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.47,750గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.52,090గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.48,900గా ఉండగా, అదే 24 క్యారెట్ల ధర రూ.53,340గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.47,750గా ఉంది. 24 క్యారెట్ల ధర రూ.52,090గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.47,900గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52,240గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.47,750గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52,090గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.47,800గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర 51,150 వద్ద కొనసాగుతోంది. ఒకవైపు బంగారం పెరిగితే, మరోవైపు వెండి ధర తగ్గుముఖం పట్టింది. కిలో వెండిపై స్వల్పంగా అంటే రూ.400 వరకు తగ్గింది. ఇక హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.64,400 ఉండగా, విజయవాడ, విశాఖపట్నంలో ఇదే ధర కొనసాగుతోంది. ఇక చెన్నైలో కిలో వెండి ధర రూ.64,400గా ఉండగా, ముంబైలో రూ.58,500 ఉంది. ఢిల్లీ, కోల్‌కతాలో ఇదే ధర కొనసాగుతోంది. బెంగళూరులో కిలో వెండి రూ.64,400గా ఉండగా, కేరళలో కూడా ఇదే ధర ఉంది.



### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 117 |
| డ్రెస్డ్ | (Dressed) | 139 |
| విత్ స్కిన్ | (with skin) | 202 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 229 |


## చిన్న కార్లకు తగ్గుతున్న డిమాండ్

**ముంబై, ఆగస్టు 13:** సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ (సియామ్) విడుదల చేసిన జులై వాహన విక్రయాల డేటా ప్రకారం భారతదేశంలో ఎస్‌యువిలు లేదా యుటిలిటీ వాహనాలకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. భారతదేశంలోని అన్ని ప్రధాన ఆటోమేకర్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏజెన్సీ, గత నెలలో భారతదేశంలో విక్రయించిన ప్రతి రెండు కార్లలో దాదాపు ఒకటి ఎస్‌యువి అని, దాదాపు 47శాతం మార్కెట్ వాటాను కలిగి ఉందని తెలిపింది. జులైలో భారతదేశంలో దాదాపు 2.94 లక్షల ప్యాసింజర్ ఫోర్ వీలర్లు విక్రయించబడ్డాయి. వాటిలో 1.37 లక్షల ఎస్‌యువిలు మాత్ర మే ఉన్నాయి. మారుతీసుజుకి, హుండాయ్, టాటా మోటార్స్, మహీంద్రా వంటి ప్రధాన కార్ల తయారీదారులు యుటిలిటీ వెహికల్ సెగ్మెంట్ వైపు తమ దృష్టిని వేగంగా పెంచు తున్నారు. ఇటీవల కాలంలో అన్ని కార్ల తయారీదారులు ఎస్‌యువి సెగ్మెంట్‌లో అనేక ఒత్త మోడల్‌లను విడుదల చేయడం లేదా భారతీయ మార్కెట్ కోసం ఉత్పత్తి చేయడంతో ఎదగాలనేదే తమ కోరికని వ్యక్తం చేశారు. సియామ్ భాగస్వామ్యం చేసిన జులై విక్రయాల డేటా కూడా చిన్న భారతదేశంలో హ్యాచ్‌బ్యాక్ మార్కెట్ వాటా ను తగ్గించడాన్ని సూచిస్తుంది. ఒకప్పుడు నాలుగు చక్రాల వాహనాల పరిశ్రమకు వెన్నెముకగా ఉన్న ఈ విభాగం ఇప్పుడు 40 శాతానికి దిగజారింది. హ్యాచ్‌బ్యాక్‌లు భారతదేశపు అతిపెద్ద కార్ల తయారీ సంస్థ యొక్క ప్రధాన విభాగాన్ని ఏర్పరచాయి. గత ఆర్థిక సంవత్సరంలో చిన్న కార్ల విక్రయాలు ఐదు శాతం పడిపోయాయి. 2018-19తో పోలిస్తే మారుతిసుజుకీ హ్యాచ్‌బ్యాక్ అమ్మకాలు 29శాతం క్షీణతను నమోదు చేశాయి. హ్యాచ్‌బ్యాక్‌ల అమ్మకాల తగ్గుదల మారుతి సుజుకీ యొక్క పెద్ద ఎస్‌యువి పోర్ట్‌ఫోలియోకు పుష్‌ఇచ్చింది. మరోవైపు ఎస్‌యువి రంగం వృద్ధిని కొనసాగిస్తోందని మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ ఛైర్మన్ ఆర్‌సి భార్గవ తెలిపారు. ఈ సెగ్మెంట్‌లో ప్రభావవంతంగా పోటీపడేందుకు మా వద్ద తగినంత మోడల్‌లు లేవు. అయితే ఇప్పుడు పునర్నించిన బ్రెజ్జా, గ్రాండ్ విటారా గ్లోబల్ లాంచ్‌తో పరిస్థితి మెరుగ్గా మారింది. భారతదేశంలో హ్యాచ్‌బ్యాక్‌లకు ఇప్పటికీ డిమాండ్ ఉంది.



## సెమీకండక్టర్ రాకతో మార్కెట్లోకి మరిన్ని మొబైల్ చిప్స్

**ముంబై, ఆగస్టు 13:** ఆటో మొబైల్ పరిశ్రమలను వేధిస్తున్న సెమీకండక్టర్ కొరత తగ్గడంతో ఆటో మొబైల్ కంపెనీలు రానున్న నెలల్లో రికార్డు స్థాయిలో కొత్త ఉత్పత్తుల లాంచ్‌లకు సిద్ధమవుతున్నాయి. చిప్‌ల సరఫరా గొలుసు సమస్యల కారణంగా కొంతకాలంగా ఆటోమేకర్ కంపెనీలు తమ ఉత్పత్తులను చాలా వరకు తగ్గించాయి.కరోనా మహమ్మారికాలంలో ఈ సమస్య ఎక్కువగా ఉంది. స్మార్ట్‌ఫోన్‌లు, కంప్యూటర్‌లు, కార్లు మొదలగు రంగాలకు సెమీకండక్టర్ అతి ముఖ్యమైన అంశం. ఆటో పరిశ్రమలో కొత్త మోడళ్లను సాధారణంగా 38 నుంచి 46 నెలల ముందుగానే ప్లాన్ చేస్తారు. కొవిడ్ లాక్‌డౌన్ వలన కొత్త మోడళ్ల అభివృద్ధిపై కొంత మేరకు ప్రభావం చూపింది. కానీ ఆటో తయారీ కంపెనీలు వేగవంతమైన ప్రాతిపదికన అభివృద్ధి పనులను పునఃప్రారంభించాయి. ఇది బహుశా ప్రస్తుత సంవత్సరంలో లాంచ్‌ల సంఖ్యను వివరిస్తుంది అని మారుతి సుజుకి సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శశాంక్ శ్రీవాస్తవ అన్నారు. రానున్నది పండుగల సీజన్ కావడంతో అమ్మకాలలో వృద్ధి కనబడుతుందని, చాలా మంది తయారీదారులు కొత్త లాంచ్‌లతో ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెస్ బెంచ్ పండుగ సీజన్‌లో విద్యుత్ వాహనాల లాంచ్‌లపై పెద్ద ఎత్తున దృష్టిపెట్టింది. అదేవిధంగా క్యావన్, ఎఫ్‌వై23లో 1.3 లక్షలకుపైగా వాహనాల రికార్డు విక్రయాలను చూసిన టాటా మోటార్స్, పండుగ సీజన్‌లో కూడా మరిన్ని విక్రయాలను నమోదు చేయాలని చూస్తోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.